रीडर-३
వాచకం-3

तेलुगु
वेलुगु

लेखक
पी. रामनरसिंह्म

తెలుగు
వెలుగు

भारतीय भाषा संस्थान
मैसूर

తెలుగు వెలుగు

వాచకం 3

పరిమి రామనరసింహం

सत्यमेव जयते

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లేంగ్వేజస్
మైసూరు

TELUGU-VELUGU 3—Telugu Text Book for Hindi Speaking Students

First Published : *December 1974* / *Agrahayana 1896*

Price Rs. 4-00

Published at the Central Institute of Indian Languages, Manasagangotri, Mysore, by D. P. Pattanayak Director, and Printed at M/s. Alli Printers, 18, Jayamahal Cross, Bangalore-560006 by C. N. A. Gouthaman.

Foreword

Haryana is the first State to respond to our call for systematic language planning. The State opted for Telugu with a view to implementing the three-language-formula in more serious manner. So far we have trained 55 teacher trainees from Haryana State who are working as Telegu Teachers. We have also offered a Refresher Course at the end of the second year. It was soon realised by the teachers as well as the State authorities that the books whether prepared by the Andhra Pradesh Government for the mother-tongue Telugu children or prepared elsewhere, were not suitable for the Secondary School children at Haryana. It was necessary to produce text-books specially suited to those children who learn Telugu as second language and whose mother-tongue is Hindi. At the request of the State Government, the Central Institute of Indian Languages undertook to produce a text-book to be used in the State. I am glad that Shri P. Ramanarasimham, a member of the faculty of the Southern Regional Language Centre of the Central Institute of Indian Languages, undertook to write this book.

This book contains 24 lessons. First four lessons are review lessons of the structures introduced in the second level book. The last lesson reviews the structures introduced in this book. The book contains conversations and prose passages specially written keeping in mind the level of the students. There are some selected prose passages on scientific topics also included to introduce the conceptional prose. Each lesson introduces one or two new structures and is followed by exercises designed to test the comprehension of the lesson and to give practice on the new structures. There are also a few poems. The lessons are intended not only to teach the language but also to give a glimpse of the aspects of Telugu literature, society and history.

The consultants have spent considerable time in discussing the format and in evaluating the book as a whole. All those who have helped in making this book a success deserve appreciation. If Hindi speaking students find it useful for learning Telugu then I would consider this project a success.

(D. P. Pattanayak)

కృతజ్ఞతలు

త్రిభాషా సూత్రాన్ని అనుసరించి మూడవ భాషను నేర్చుకుంటున్న వివిధ రాష్ట్రాల విద్యార్థులకు తృతీయ భాషా వాచకాలు నిర్మించే కార్యక్రమాన్ని కేంద్ర భారతీయ భాషాసంస్థ చేపట్టి తెలుగు వాచకాలతో శ్రీకారం చుట్టి ఇప్పటికి రెండు వాచకాలు వెలువరించింది. మూడవవాచకం రాసే బాధ్యతను సంస్థ నిర్దేశకులు డాక్టర్ దేవీ ప్రసన్న పట్టనాయక్ గారు నాకు ఒప్పగించారు. మార్గ నిర్దేశనం చేశారు. అందుకు నా తొలి నెనరు ననదోసిలి వారికి సమర్పిస్తున్నాను.

ఈ పుస్తకానికి ఒక రూపాన్ని మలచే దశలో చక్కని సలహాలిచ్చి తోడ్పడిన డాక్టర్ బాలగోవింద మిశ్రాగారికీ, ప్రత్యేక శ్రద్ధవహించి పాఠ్యాంశాల ఎన్నికలోనూ అభ్యాసాల పొందికలోనూ తెన్ను చూపి వెన్ను తట్టిన డాక్టర్ తిరుమలైగారికీ, పుస్తకాన్ని తుదముట్టా విని తగిన సలహాలిచ్చి సంస్కరించిన డాక్టర్ అణ్ణామలై గారికీ, తుదిమెరుగులు దిద్దటంలో ఎంతో సహాయం చేసిన డాక్టర్ కనుమూరి వీరవెంకట లక్ష్మీనరసింహారావు గారికీ, డాక్టర్ గాలి సాంబశివరావుగారికీ కృతజ్ఞతలతో నా ఋణం తీరదు.

ఈ రచనాకార్యక్రమంలో నా మార్గం సుగమం కావటానికి మరో ఇద్దరు సహకారులున్నారు. తెలుగు వెలుగుల జిలుగులను వివిధరాష్ట్రాలకు విరజిమ్మే ఈ కార్యక్రమంలో మొదటి రెండు వాచకాల రచయితలు శ్రీ జొన్నలగడ్డ వెంకటేశ్వరశాస్త్రి గారు, డాక్టర్ యద్దనపూడి వెంకటరమణారావు గారు. ఈ మూడో మెట్టుకు వారి రెండు మెట్లూ అధారాలు. అందుచేత వారిద్దరికీ నా సౌహార్ద కృతజ్ఞతాపురస్కారాలు అందజేస్తున్నాను. అందులోనూ డాక్టర్ రమణారావు గారూ, నేనూ ఈ వాచకాల నిర్మాణదశలో పరస్పరం నిర్వహించిన చర్చలు నా కెంతగానో ఉపయోగించినై. అంతేగాకుండా నేను కోరిన వెంటనే ఆయన ఈ వాచకంలోకి హిందీ అనువాదాభ్యాసాలను రాసి ఇచ్చి నా కెంతో సహకరించారు. కాబట్టి వారికి ప్రత్యేకంగా నెనరు తెల్పుకుంటున్నాను.

మిత్రులు శ్రీ కస్తూరి విశ్వనాథంగారూ, నేనూ అడపాదడపా, అక్కడా ఇక్కడా, ఆ విషయం ఈ విషయం మాట్లాడుకునేటప్పుడు వారు పాఠ్యగ్రంథ రచనలో తమ అనుభవాలను, కష్టసుఖాలను అభివర్ణిస్తూ వచ్చారు, వారి చెప్పుచేతలు వారికి తెలియకుండానే నా ముందడుగులకు దోహదకారులైనై. అందుచేత వారికి కృతజ్ఞతలు తెల్పకుండా ఉండలేను!

ఈ పుస్తకంలో 'గ్రహణం' అనే పాఠం 'విజ్ఞాన ప్రగతి' నుంచీ, 'మూగజీవాలు' 'ఆంధ్రప్రభ' నుంచీ గ్రహించి చేర్చబడ్డాయి. అందుకు దయతో సమ్మతించిన ఆ పత్రికల సంపాదకులకు ధన్యవాదాలు.

"చీమలు", "రోదసీ పరిశోధన" అనే పాఠాలు దక్షిణ భాషా పుస్తక సంస్థ, మద్రాసు వారి 'చీమలలోకం' (దీన్ని దక్షిణ భాషా పుస్తక సంస్థ వారి దరఫున చేతన సాహితి, విజయవాడవారు ప్రచురించారు) నుంచీ, "అంతరిక్షవిజయం" నుంచీ గ్రహించబడ్డాయి. ఇందుకు దయతో అనుమతించిన ఆ సంస్థవారికి గూడా ధన్యవాదాలు తెల్పుకుంటున్నాను.

కట్టకడ చెప్తున్నా మొట్టమొదటే పేర్కొనబడవలసినవారు ప్రచురణ వ్యవహారాలు నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహ భారతి గారు, బొమ్మలు గీసిపెట్టిన శ్రీ జయంత్ లక్ష్మణ్‌గారు, శ్రీ N. H. ఇటగిగారు, పుస్తక ముద్రణాన్ని నిర్వహించిన అల్లీ ప్రింటర్స్ కాంజీవరం వారు. వీరికందరికీ గూడా నా కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు సమర్పించుకుంటున్నాను.

—పరిమి రామనరసింహం

విషయ సూచిక

1. రైలు స్టేషనులో

[గోపాలరావు గారి ఇల్లు]

గోపాలరావు: (వార్తా పత్రిక చదువుతూ) మోహన్! స్నానం చేశావా ?

మోహన్ : ఇంకా చెయ్యలేదు నాన్నగారూ !

గోపాలరావు : ఇంకా ఎంతసేపు ? మనం ఇవ్వాళ రైలు స్టేషనుకు వెళ్ళాలి గదా!

గీత : అవును చిన్నన్నయ్యా! పెద్దన్నయ్యా, వదినా ఢిల్లీనించి వస్తున్నారు. కాబట్టి మనం రైలు స్టేషనుకు వెళ్ళాలి. ఈ విషయం నాన్నగారు నిన్ననే చెప్పారు గదా !

మోహన్ : అవునవును. ఇప్పుడే నేనూ తయారు అవుతాను. (వెళ్తాడు)

కమల: గీతా ! చిన్నన్నయ్యా, నువ్వూ రండి టిఫిన్ తిందురు గాని.

గీత: వస్తున్నానమ్మా ! చిన్నన్నయ్య స్నానానికి వెళ్ళాడు.

★ ★ ★

[రైలు స్టేషను దగ్గర]

గోపాల॥ మోహన్, అటు వెళ్ళకు!

మోహన్ : ఎందుకు నాన్నగారూ ?

గోపాల॥ ప్లాట్‌ఫారం మీదికి వెళ్ళాలంటే ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనాలి.

గీత : ప్లాట్‌ఫారం టిక్కెట్టు ఎందుకు నాన్నగారూ ?

గోపా॥ టిక్కెట్టు లేకుండా ప్రయాణం చెయ్యటం తప్పుగదా! అట్లాగే ప్లాట్‌ఫారం టిక్కెట్టు లేకుండా ప్లాట్‌ఫారం మీదకు వెళ్లటం గూడా తప్పే. అదుగో, అక్కడ గేట్ దగ్గర టిక్కెట్టు కలెక్టరు ఉన్నాడు చూడండి. ఆయనకు టికెట్టు చూపించి లోపలికి వెళ్ళాలి.

మోహన్ : రైలు ఎప్పుడు వస్తుంది నాన్నగారూ ?

గోపాల ॥ ఇంకొక అరగంటలో వస్తుంది. మీరు ఇక్కడే ఉండండి. అదుగో, అక్కడ ప్లాట్‌ఫారం టిక్కెట్లు ఇస్తారు. వెళ్లి తెస్తాను.

[గోపాలరావు వెళ్లి టిక్కెట్లు తెచ్చాడు. అందరూ ప్లాట్‌ఫారం మీదకు వెళ్లారు.]

గోపాల॥ అదుగో, సిగ్నలు ఇచ్చారు. బండి వస్తున్నది. మనం ఇక్కడ నిలబడదాం. రండి.

[రైలు వచ్చింది. సురేష్, లతా రైల్లోనించి దిగుతున్నారు.]

గీత : అదుగో పెద్దన య్యా, వదినా.
అన్నయ్యా ! (పిలిచింది.)

సురేష్ : కులాసాగా ఉన్నారా నాన్నగారూ! ఏరా మోహన్, బాగా చదువుతున్నావా ? గీతా బడికి వెళ్తున్నావా ?

గీత :
మోహన్ : } ఓ.

లత : నమస్కారం మామయ్యగారూ !



గోపాల॥ ఏమమ్మా, ఢిల్లీ ఎట్లా ఉంది? ప్రయాణం బాగా జరిగిందా ?

లత : బాగానే జరిగిందండి. మోహన్ ! ఇదుగో నీకు హాకీ బాటు. గీతా నీకు బొమ్మలు.

గీత : చాలా బాగున్నాయి వదినా !

గోపాల॥ సురేష్, ఇంక ఇంటికి వెళ్దాం పదండి. గీతా! మోహన్! జాగ్రత్తగా నడవండి.

[అందరూ వెళ్లారు]

కొత్త మాటలు :

ప్రవేశించటం, దిగటం, పద

I జవాబులు రాయండి :

1. ప్లాట్‌ఫారం మీదకు వెళ్ళాలంటే ఏం చెయ్యాలి?
2. టిక్కెట్టు ఎవరికి చూపించాలి ?
3. లత మోహనుకు, గీతకు ఏమిచ్చింది ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. ఈ విషయం నాన్నగారు ———— చెప్పారు గదా!
2. టిక్కెట్టు ———— రైల్లో ప్రయాణం చెయ్యటం ———— గదా !

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

ఎంతసేపు, ప్రయాణం, జాగ్రత్తగా

IV కింది పదాలలో ఉన్న సంధిని గమనించి అభ్యాసం చెయ్యండి :

నిన్న + ఏ = నిన్ననే, బాగా + ఏ = బాగానే

నిన్న + ఆ = నిన్ననా?, అదిగూడా + ఆ = అదిగూడానా?

V మాదిరి వాక్యంలో చూపినట్లు "గదా" ఉపయోగించి రాయండి:

మాదిరి : టిక్కెట్టు లేకుండా రైలులో ప్రయాణం చెయ్యటం తప్పు.

జవాబు : టిక్కెట్టు లేకుండా రైలులో ప్రయాణం చెయ్యటం తప్పు గదా !

1. బడికి రేపు సెలవు
2. నీ పేరు రాంలాల్.
3. ఇది కొత్త పుస్తకం.
4. మనం నిన్న సినిమా చూశాం.
5. ఈ పుస్తకం నీ దగ్గర ఉన్నది.

VI మాదిరిలో ఇచ్చినట్లు కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి :

మాదిరి : మోహన్ స్నానం చేశావా ?

జవాబు : ఇంకా చెయ్యలేదు.

1. రామూ! పుస్తకం చదివావా ?
2. కృష్ణా! అన్నం తిన్నావా ?
3 గోపీ! కొత్త సినిమా చూశావా ?
4. జాన్! పాలు తాగావా ?
5. అన్నయ్య వచ్చాడా ?
6. పాఠం రాశావా ?
7. లీల పాలు తాగిందా ?
8. ఇవ్వాళ రైలు వచ్చిందా ?

VII కింద కొన్ని క్రియా పదాలు ఇవ్వబడ్డాయి. వాటిని మాదిరి వాక్యంలో ఉపయోగించినట్లు ఉపయోగించి వాక్యాలను రాయండి :

మాదిరి : నువ్వు చదివితే నాకు సంతోషం.

ఆడు : నువ్వు ఆడితే నాకు సంతోషం.

విను

ఉండు

తిను

మాట్లాడు

పాడు

రాయు

రా

VIII మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి: వెళ్లు !
వెళ్లకు !

తిను!	కొను!
ఆడు!	మాట్లాడు !
పాడు!	రాయి !
చెయ్యి!	రా!
తాగు!	పో!

IX మాదిరిలో చూపినట్లు రాయండి :

మాదిరి : అయనకు టిక్కెట్టు చూపించి లోపలికి వెళ్లు!

జవాబు : అయనకు టిక్కెట్టు చూపించి లోపలికి వెళ్లాలి.

1. సాయంత్రం నువ్వు తెలుగు పాఠం చదువు!
2. ప్రతిరోజూ మంచి ఆహారం తిను.
3. క్లాసులో చక్కగా పాఠాలు విను.
4. పరీక్షలు బాగా రాయి.
5. ఒక మంచి పాట పాడు.

X మీ మాతృభాషలోకి అనువాదం చెయ్యండి.

రామారావు : గోపీ నువ్వు ఇప్పుడు పోస్టాఫీసుకు వెళ్లాలి.

గోపి : ఎందుకు నాన్నగారూ!

రామారావు : నాలుగు కవర్లూ, మూడు పోస్టు కార్డులూ తేవాలి.

గోపి : తెస్తాను. డబ్బు లివ్వండి.

రామారావు : ఇదుగో, నీకు పోస్టాఫీసు ఎక్కడుందో తెలుసుగదా!

గోపి : తెలుసండీ.

రామారావు : వెళ్లు. జాగ్రత్తగా వెళ్లు, పరిగెత్తకు.

2. మనదేశం

మనదేశ పటాన్ని చూశారా? ఉత్తరాన హిమాలయ పర్వతాలు, దక్షిణాన హిందూమహాసముద్రం, తూర్పున బంగాళాఖాతం, పడమర అరేబియా సముద్రం— వీటి మధ్య ఉన్న విశాలమైన భూభాగమే మనదేశం. భారత దేశం. కాశ్మీరు నుంచి కన్యాకుమారి దాకా వ్యాపించి ఉన్న భారత దేశం పవిత్రమైన గంగ, యమున, గోదావరి, కృష్ణ, కావేరి మొదలైన నదులు ప్రవహిస్తున్న భారతదేశం.

ఈ దేశంలో ఎన్నో భాషలు ఉన్నాయి. ఎన్నో జాతులు ఉన్నాయి. ఎన్నో మతాలు ఉన్నాయి. ఎన్నో రకాల ప్రజలు నివసిస్తున్నారు. ఎవరి భాష వారిదే. ఎవరి ఆచార వ్యవహారాలు వారివే. ఎవరి తిండి అలవాట్లు వారివే.

ఒక్కసారి ఢిల్లీ వెళ్ళండి. లేదా కలకత్తా, బొంబాయి, హైదరాబాదు, మద్రాసు లాంటి ఏ నగరానికైనా వెళ్లండి. మన దేశంలో ఉన్న ఈ వైవిధ్యం కనిపిస్తుంది. ఎన్నో భాషలు వినిపిస్తాయి. ఎన్నో రకాల దుస్తులు కనిపిస్తాయి. కాశ్మీరు నుంచి కన్యాకుమారి దాకా ప్రయాణం చేస్తే ఈ వేషభాషల వైవిధ్యం ఇంకా సులభంగా బోధపడుతుంది.

ఈ దేశంలో నాగాలు, కోయలు, గోండులు మొదలైన గిరిజనులు గూడా నివసిస్తున్నారు. వారికి మన ప్రభుత్వం విద్య మొదలైన సదుపాయాలన్నీ సమకూరుస్తున్నది.

ఇన్ని జాతులు, ఇన్ని భాషలు, ఇంత వైవిధ్యం ఉన్నా భారతీయులంతా ఒకటే. ఈ దేశంలో అందరూ ఒకటిగా బ్రతుకుతారు. దీన్నే భిన్నత్వంలో ఏకత్వం అంటారు. ఈ ఐకమత్యం వల్లనే మనదేశం అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నది.

ప్రభుత్వం మనదేశంలో ప్రవహిస్తున్న నదులకు ఎన్నోచోట్ల ఆనకట్టలు నిర్మిస్తున్నది. ఎన్నో లక్షల ఎకరాల భూమికి నీటిని సరఫరాచేసి వ్యవసాయరంగంలో అభి



మనదేశపు నిమ్నోన్నత్వపటం

వృద్ధికి తోడ్పడుతున్నది. కృష్ణానదికి నాగార్జునసాగర్ ఆనకట్ట, సట్లేజ్ నదికి బాక్రానంగల్ ఆనకట్ట ఇందుకు చక్కని నిదర్శనాలు. ఈ ఆనకట్టల నుంచి తయారైన జలవిద్యుచ్ఛక్తి పరిశ్రమలకు ఉపయోగపడుతున్నది. దుర్గాపూరు, భిలాయి మొదలైనచోట్ల ఉన్న ఉక్కు కర్మాగారాలు; తుంబా, శ్రీహరికోటలలో ఉన్న రాకెట్టు కేంద్రాలు; ట్రాంబే, తారాపూరులలో ఉన్న అణుశక్తి కేంద్రాలు; విశాఖపట్టణంలో ఉన్న నౌకానిర్మాణ కేంద్రం మనదేశం ప్రగతిపథంలో ముందంజ వేస్తున్నది అనటానికి నిదర్శనాలు.

లలిత కళలకు గూడా మనదేశం పుట్టినిల్లు. మన భరతనాట్యం, మన సంగీతం, అజంతా, ఎల్లోరా గుహలు, అమరావతి, నాగార్జున కొండల శిల్ప సౌందర్యం, తాజమహలు, కుతుబ్ మీనార్ కట్టడాలు ప్రపంచం అంతటా పేరుపొందాయి.

ఇటువంటి భారతదేశంలో జన్మించినందుకు మనం ఎంతో గర్వపడతాం.

<u>కొత్త మాటలు :</u>

ఆచారవ్యవహారాలు	భిన్నత్వం
వైవిధ్యం	ఏకత్వం
దుస్తులు	ఐకమత్యం
బోధపడటం	ముందంజ
సమకూర్చటం	తోడ్పడటం
సభ్యత్వం	నిదర్శనం
క్రమక్రమంగా	కట్టడం

I జవాబులు రాయండి :

1. మనదేశానికి చుట్టూ ఏమి ఉన్నాయి ?

2. మనదేశంలో నివసిస్తున్న గిరిజనుల పేర్లు రాయండి?

3. మనదేశంలో ఉన్న రెండు ఆనకట్టల పేర్లు రాయండి?

4. ఆ ఆనకట్టలు ఏ ఏ నదులమీద ఉన్నాయి.

II ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. ఈ దేశంలో ———— భాషలు ఉన్నాయి.

2. ఈ————వల్లనే మనదేశం అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నది.

3. లలిత కళలకు గూడా మనదేశం ————

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

ఆచారవ్యవహారాలు ఐకమత్యం

క్రమక్రమంగా నిదర్శనం

IV కింది పదాలను కలిపి రాయండి :

మాదిరి : ఐకమత్యంవల్ల + ఏ = ఐకమత్యంవల్లనే

1. పుస్తకంలో + ఏ =

2. అమెరికా+ఏ

3. అదే+ఆ

4. పుస్తకంలో+ఆ

5. ఐకమత్యంవల్ల+ఆ

6. అమెరికా+ఆ

V అభ్యాసం చెయ్యండి :

అ. ఇంత వైవిధ్యంతో ఉన్నా భారతీయులంతా ఒకటే.

అందరూ వచ్చినా సభ ఇంకా మొదలుపెట్ట లేదు.

ఆరు గంటలు అయినా సినిమా అయిపోలేదు.

ఎన్నిసార్లు అడిగినా మాష్టరుగారు పాఠం మళ్లీ చెప్తారు.

నాలుగు ఉత్తరాలు రాసినా మా స్నేహితుడు సమాధానం రాయలేదు.

ఎంతమంది వచ్చినా అక్కడ భోజనం ఉంటుంది.

సిగ్నలు ఇచ్చినా రైలు రాలేదు.

ఆ. ఈ ఐకమత్యం వల్లనే మనదేశం ప్రగతిపథంలో ముందంజ వేస్తున్నది.

బాగా చదవటం వల్లనే రవికి మంచి మార్కులు వచ్చాయి.

మనం చేసిన కృషి వల్లనే మనకు మంచి ఫలితాలు వస్తాయి.

నువ్వు నన్ను అడగటం వల్లనే నేను ఈ పని చేశాను.

మంచి ఆహారం తినటం వల్లనే శరీరానికి బలం వస్తుంది.

VI కింద ఇచ్చిన మాటలను మాదిరిలో ఉపయోగించినట్లు ఉపయోగించి వాక్యాలను నిర్మించండి :

మాదిరి : ఎవరి భాష వారిదే.

తిండి అలవాట్లు : ఎవరి తిండి అలవాట్లు వారివే.

పుస్తకం

కుర్చీ

అభిప్రాయము

ఇళ్లు

అలవాట్లు

భోజనం

VII 1. మన దేశంలో ఎన్నో భాషలున్నాయి.

2. మన దేశంలో ఎన్ని భాషలున్నాయి?

3. మనదేశంలో అన్ని భాషలున్నాయి.

4. మనదేశంలో ఉన్న భాషలు అన్నీ నాకు తెలుసు.

5. మనదేశంలో ఉన్న భాషలు కొన్ని నీకు తెలుసు.

6. మనదేశంలో ఇన్ని భాషలున్నాయా?

కింద ఇచ్చిన వాక్యాలకు పై వాక్యాలలో ఏయే వాక్యానికి పోలిక ఉన్నదో చూడండి. ఆ వాక్యం సంఖ్యను బ్రాకెట్లలో రాయండి.

నేను పాఠాలు అన్నీ చదివాను. ( )

నా దగ్గర కొన్ని కలాలున్నాయి. ( )

సుబ్బారావు ఎన్నో ప్రశ్నలు అడిగాడు. ( )

గోపాల్ నాకు విషయాలు అన్నీ చెప్పాడు. ( )

ఇన్ని పుస్తకాలు ఎవరు చదవగలరు? ( )

నీకు నేను కొన్ని విషయాలు చెప్తాను. ( )

నీకు ఎన్ని మార్కులు వచ్చాయి? ( )

అన్ని రకాల మొక్కలు మా తోటలో లేవు. ( )

నీకు ఇన్ని పుస్తకాలు కావాలా? ( )

మనదేశంలో ఎన్నో రకాల మనుషులున్నారు. ( )

VIII మాదిరిలో చూపినట్లు కింది వాక్యాలను కలిపి రాయండి:

అ. మాదిరి: ఆనకట్టలనుంచి జలవిద్యుచ్ఛక్తి తయారైంది.

అది పరిశ్రమలకు ఉపయోగపడుతున్నది.

జవాబు : ఆనకట్టలనుంచి తయారైన జలవిద్యుచ్ఛక్తి పరిశ్రమలకు ఉపయోగపడుతున్నది.

1. విద్యార్థులు బాగా చదివారు.

వాళ్ళు మంచి మార్కులు సంపాయించారు

2. మాష్టరుగారు కొత్తగా వచ్చారు.
ఆయన తెలుగు పాఠాలు చెప్తారు.

3. మనదేశంలో నదులు ఉన్నాయి.
అవి వ్యవసాయానికి ఉపయోగపడుతున్నాయి.

ఆ. మాదిరి : మనం రోజూ ఆహారం తింటాం.
అది మన శరీరానికి బలం ఇస్తుంది.

1. హైదరాబాదుకు ప్రజలు వస్తారు.
వాళ్ళు సాలార్జంగు మ్యూజియం చూస్తారు.

2. సాయంత్రం రైలు వస్తుంది.
అది ఇక్కడ ఆగదు.

3. నాకు మా తాతయ్య కథలు చెప్తాడు.
అవి నీకు గూడా చెప్తాను.

ఇ. మాదిరి : ఇప్పుడు క్రికెట్ మాచి జరుగుతున్నది.
దాన్ని నేను చూస్తాను.

జవాబు: ఇప్పుడు జరుగుతున్న క్రికెట్ మాచిని నేను చూస్తాను.

1. ఇప్పుడు రైలు వస్తుంది.
అది ఇక్కడ ఆగదు.

2. ఇప్పుడు క్లాసు జరుగుతున్నది.
అది తెలుగు క్లాసు.

3. ఇప్పుడు నేను పుస్తకం చదువుతున్నాను.
దీన్ని నిన్న కొన్నాను.

IX మాదిరిలో చూపినట్లు కింది వాక్యాలను వేరుచేసి రాయండి :

అ. మాదిరి : ఇటువంటి భారతదేశంలో జన్మించినందుకు మనం గర్వపడతాం.
ఇటువంటి భారతదేశంలో జన్మించాం.
అందుకు మనం గర్వపడతాం.

1. పరీక్షలో నాకు మంచి మార్కులు వచ్చినందుకు మా నాన్నగారు సంతోషించారు.

2. దొంగతనం చేసినందుకు వాడికి శిక్షపడింది.

3. నేను బడికి ఆలస్యంగా వచ్చినందుకు మాష్టరుగారు తిట్టారు.

ఆ. మాదిరి : నేను సమయానికి రానందుకు మాష్టరుగారు తిట్టారు.
జవాబు : నేను సమయానికి రాలేదు.

1. రవి పరీక్ష బాగా రాయనందుకు మాష్టరుగారు తిట్టారు.

2. మా తమ్ముడికి బొమ్మ ఇవ్వనందుకు కోపం వచ్చింది.

3. నేను పరీక్ష తప్పనందుకు మానాన్నగారు సంతోషించారు.

X మీ మాతృ భాషలోకి అనువాదం చెయ్యండి :


పోతన తెలుగులో ఒక గొప్ప కవి. సంస్కృతంలో వ్యాసుడు రాసిన మహా భాగవతాన్ని ఆయన తెలుగులో రాశాడు. తెలుగులో ఇది చాలా గొప్ప గ్రంథం. పోతన కవిత్వం ఎంతో మధురంగా ఉంటుంది. ఆయన తన గ్రంథాన్ని శ్రీరాముడికి అంకితం చేశాడు.

3. దసరా

పండగ అంటే పిల్లలకు ఎంతో సరదా. పండగరోజున మనం అందరం కష్టాలు మరచిపోయి ఆనందంగా గడుపుతాం. ఆటలు ఆడతాం. పాటలు పాడతాం. ఊరేగింపులూ, ఉత్సవాలూ చేస్తాం.

సంక్రాంతి, ఉగాది మొదలైన పండగలలాగా దసరా కూడా తెలుగువారికి చాలా పెద్ద పండగ. ఇది భారతీయులందరికీ ముఖ్యమైన పండగే.

దసరా పదిరోజుల పండగ. ఇది ఆశ్వయుజ మాసంలో మొదటి పది రోజులలో వస్తుంది. ఈ పది రోజులలోనూ చివరి మూడు రోజులు చాలా ముఖ్యమైనవి. ఈ మూడు రోజులలో మొదటి రోజు దుర్గాష్టమి. రెండవ రోజు మహర్నవమి. మూడవ రోజు విజయదశమి.



దుర్గ పూజ

దుర్గాష్టమినాడు దుర్గాదేవి అవతరించి మహర్నవమినాడు మహిషాసురుడు అనే రాక్షసుణ్ణి చంపింది అంటారు. ఆ విజయాన్ని తెలిపే పండగే విజయదశమి.

ఈ పండగను తెలుగువారు దసరా, నవరాత్రి అనే పేర్లతో జరుపుతారు. మొదటి తొమ్మిది రోజులలో సరస్వతిని, లక్ష్మిని, దుర్గను పూజిస్తారు. మహర్నవమినాడు ఆయుధపూజ చేస్తారు.

విజయదశమి విజయానికి చిహ్నం. కొత్త పనులను విజయదశమినాడు మొదలు పెట్టే విజయం లభిస్తుంది అంటారు. ఈ రోజే పిల్లలకు అక్షరాభ్యాసం చేసి బడిలో వేస్తారు.

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో గూడా ఈ పండగను చాలా వైభవంగా జరుపుతారు. బెంగాలు, ఒరిస్సా రాష్ట్రాలలో దుర్గాపూజ అనే పేరుతో జరుపుతారు.

<u>కొత్త మాటలు :</u>

ఊరేగింపు

అవతరించటం

తెలపటం

మొదలుపెట్టటం

I జవాబులు రాయండి :

1. పండగ రోజున మనం ఏంచేస్తాం ?
2. దసరా ఎన్ని రోజుల పండగ ?

3. దసరాను తెలుగువారు ఏ ఏ పేర్లతో జరుపుతారు ?

4. బెంగాలు, ఒరిస్సా రాష్ట్రాలలో ఈ పండుగను ఏ పేరుతో జరుపుతారు?

II ఖాళీలను పూర్తి చేయండి :

1. ఈ పది రోజులలోనూ ——— మూడురోజులు చాలా ముఖ్యమైనవి.

2. ——— నాడు దుర్గాదేవి అవతరించింది అంటారు.

3. విజయదశమి విజయానికి ———

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

ఊరేగింపు

మొదలుపెట్టటం

కొత్తకొత్త

వైభవంగా

IV కింది వాక్యాలలో పదాలు సరైన క్రమంలో లేవు. మాదిరి వాక్యాలను చూసి వాటిని సరైన క్రమంలో పెట్టండి :

మాదిరి : 1. మహిషాసురుడు అనే రాక్షసుడు ఉన్నాడు.

2. రమేష్ అనే విద్యార్థి వస్తున్నాడు.

1. అమరావతి ఊరు అనే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది.

2. విద్యార్థి అనే రాముడు క్లాసులో ఉన్నాడు.

3. కవి పోతన అనే తెలుగులో భాగవతం రాశాడు.

4. "సుబ్బారావు వచ్చాడు" విషయం అనే నాకు తెలుసు.

5. అనే "నా పేరు రమేష్" విషయం నీకు తెలుసా?

V అ. కింద ఇచ్చిన మాటలను మాదిరిలో ఉపయోగించినట్లు ఉపయోగించి వాక్యాలను నిర్మించండి:

మాదిరి : పండగ అంటే పిల్లలకు ఎంతో సరదా.

ఆటలు: ఆటలు అంటే పిల్లలకు ఎంతో సరదా.

సినిమా

ప్రయాణం

నాటకం

కథలు

బొమ్మలపుస్తకాలు

ఆ. పైన మాదిరిలో ఇచ్చిన రెండు వాక్యాలు, మీరు రాసిన అయిదు వాక్యాలు – మొత్తం ఏడు వాక్యాలలో ఉన్న 'సరదా' అనే మాటకు బదులు 'ఇష్టం' అనే మాటను ఉపయోగించి రాయండి.

మాదిరి : రైలు ఎక్కటం అంటే పిల్లలకు ఎంతో సరదా.

రైలు ఎక్కటం అంటే పిల్లలకు ఎంతో ఇష్టం.

VI మాదిరిలో చూపినట్లు 'అట్లాగే' ఉపయోగించి కింది వాక్యాలను వేరుచేసి రాయండి :

మాదిరి : సంక్రాంతి పండగలాగా దసరా కూడా తెలుగువారికి చాలా పెద్ద పండగ.

జవాబు : సంక్రాంతి తెలుగువారికి చాలా పెద్ద పండగ. అట్లాగే దసరా కూడా తెలుగువారికి చాలా పెద్ద పండగ.

1. సుబ్బారావులాగా రామారావు గూడా వేగంగా పరిగెత్తగలడు.
2. బాక్రానంగల్ ప్రాజెక్టులాగా నాగార్జునసాగరు కూడా ముఖ్యమైన ఆనకట్ట.
3. అశోక చక్రవర్తిలాగా కృష్ణదేవరాయలు కూడా గొప్ప చక్రవర్తి.
4. బొంబాయి, కలకత్తాల లాగా హైదరాబాదు గూడా మనదేశంలో ముఖ్యమైన నగరం.

VII మాదిరిలో చూపినట్లు కింది వాక్యాలను కలిపి రాయండి.

మాదిరి : విజయదశమినాడు పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తారు. బడిలో వేస్తారు.

జవాబు : విజయదశమినాడు పిల్లలకు అక్షరాభ్యాసం చేసి బడిలో వేస్తారు.

1. సుబ్బారావు ఇంటికి వెళ్తాడు.
   తెలుగు పాఠం చదువుతాడు.
2. రేపు మా అన్నయ్య ఢిల్లీనించి వస్తున్నాడు.
   నాకు మంచి కలం ఇస్తాడు.
3. రామారావు తెలుగు పుస్తకం తెరిచాడు.
   ఏదో పాఠం చదివాడు.

4. మీరు గుంటూరు వెళ్లారా ?
   రాఘవరావును చూశారా ?

5. సాయంత్రం మేం బజారుకు పోతాం.
   బట్టలు కొంటాం.

VIII మీ రాష్ట్రంలో జరిపే పండగను గురించి ఏడు వాక్యాలు రాయండి.

XI మీ మాతృభాషలోకి అనువాదం చెయ్యండి:

రమేష్ : సురేష్ ! నిన్న మాష్టరుగారు చెప్పిన పాఠం నీకు బాగా అర్థమైందా ?

సురేష్ : ఆ! బాగానే అర్థమైంది.

రమేష్ : నాకు సరీగ్గా అర్థం కాలేదురా.

సురేష్ : బాగా చదివావా ?

రమేష్ : ఆ ! ఎన్ని సార్లు చదివినా అర్థంకాలేదు.

సురేష్ : అయితే రేపు మాష్టరుగారినే అడుగు. మళ్లీ చెప్తారు.

రమేష్ : అట్లాగే.

4. లేఖ

హైదరాబాదు,
15–10–72

ప్రియమైన నాన్నగారికి

మీ కుమారుడు రామ్‌లాల్ నమస్కరించి రాయునది: ఇక్కడికి మా విద్యార్థులు, మా ఉపాధ్యాయులు, నేను క్షేమంగా చేరాము. మొత్తం పది రోజులు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తాము. నేను ఇక్కడ తెలుగువారితో తెలుగులోనే మాట్లాడుతున్నాను. ఈ అనుభవంవల్ల తెలుగులో నా జ్ఞానం అభివృద్ధి చెందుతున్నది. హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో మా మకాం రెండురోజులు. ఇప్పటికి ఇక్కడ చూడవలసిన స్థలాలు అన్నీ చూశాము. సాలార్‌జంగు మ్యూజియం ఎంతో బాగుంది. ఇంత గొప్ప మ్యూజియం నేనెక్కడా చూడలేదు. అపురూపమైన శిల్పాలతో, అందమైన వస్తువులతో మా కళ్ళకు విందు చేసింది. ఇక్కడ చూడదగిన ప్రదేశాలలో గోలకొండ ఒకటి. గోలకొండ కోట ఎంతో పెద్దది. హైదరాబాదు చాలా అందమైన నగరం. మనదేశంలో ఉన్న పెద్ద నగరాలలో ఇది ఒకటి. రేపు రాత్రి ఇక్కడినుంచి బైల్దేరి విజయవాడ వెళ్తాము. రెండు రోజులు తర్వాత మళ్లీ ఉత్తరం రాస్తాను. అమ్మకు నమస్కారాలు. తమ్ముడు, చెల్లెలు కులాసాగా ఉన్నారా? నా ఆరోగ్యం బాగానే ఉన్నది.

ఇంతే సంగతులు.

నమస్కారాలతో
మీ ప్రియమైన కుమారుడు
రామ్‌లాల్.

అడ్రసు :
శ్రీ మోహన్ లాల్
28, జవహర్లాల్ నెహ్రూ రోడ్,
రోహతక్,
హర్యానా.

కొత్త మాటలు :

ప్రియమైన

క్షేమం

పర్యటించటం

మకాం

అపురూపమైన

విందు

ఉత్తరం

I ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. ఈ అనుభవం వల్ల తెలుగులో నా జ్ఞానం ——— చెందుతున్నది.
2. హైదరాబాదు – సికిందరాబాదు ——— మా మకాం రెండు రోజులు.
3. హైదరాబాదు చాలా ——— నగరం.
4. రెండురోజుల తర్వాత మళ్లీ ——— రాస్తాను.

II సొంత వాక్యాలలో ఉపయోగించండి :

క్షేమంగా, శిల్పాలు, మొదలైన

III కింది వాక్యాల నిర్మాణాన్ని అభ్యాసం చెయ్యండి :

1. రేపు ఉత్తరం రాస్తాను.
మళ్లీ ఉత్తరం రాస్తాను.
రెండు రోజుల తర్వాత ఉత్తరం రాస్తాను.
పది రోజుల తర్వాత మళ్లీ ఉత్తరం రాస్తాను.

2. సుబ్బారావు రేపు వస్తాడు.
సుబ్బారావు మళ్లీ వస్తాడు.
సుబ్బారావు పది రోజుల తర్వాత వస్తాడు.
సుబ్బారావు నెల తర్వాత మళ్లీ వస్తాడు.

3. నిన్న పుస్తకం చదివాను.
మళ్లీ పుస్తకం చదివాను.
రెండు రోజుల క్రితం పుస్తకం చదివాను.
పది రోజుల క్రితం మళ్లీ పుస్తకం చదివాను.

4. సుబ్బారావు నిన్న వచ్చాడు.
సుబ్బారావు మళ్లీ వచ్చాడు.
సుబ్బారావు పది రోజుల క్రితం వచ్చాడు.
సుబ్బారావు నెల రోజుల క్రితం మళ్లీ వచ్చాడు.

IV అభ్యాసం చెయ్యండి :

ప్రియమైన నాన్నగారికి మీ కుమారుడు రామ్‌లాల్ నమస్కరించి రాయునది.

పూజ్యులైన మాష్టరుగారికి ప్రసాద్ నమస్కరించి రాయునది.

ప్రియమైన అన్నయ్యకు మీ తమ్ముడు మోహన్ నమస్కరించి రాయునది.

ప్రియమైన నాన్నగారికి మీ కుమార్తె కమల నమస్కరించి రాయునది.

ప్రియమైన అక్కయ్యకు మీ చెల్లెలు విమల నమస్కరించి రాయునది.

చిరంజీవి రామ్‌లాలుకు మీ తండ్రి ఆశీర్వదించి రాయునది.

చిరంజీవి మోహనుకు మీ అన్నయ్య ఆశీర్వదించి రాయునది.

ప్రియమైన స్నేహితునకు రమేష్ రాయునది.

ప్రియమైన రవికి రమేష్ రాయునది.

V (అ) ఇక్కడున్న కోట ఎంత పెద్దది ?

(ఆ) ఇక్కడున్న కోట ఎంతో పెద్దది.

(ఇ) ఇక్కడున్న కోట అంత పెద్దదా ?

(ఈ) ఇక్కడున్న కోట గురించి అంతా చెప్పండి.

(ఎ) ఇవ్వాళ కొంత చెప్తాను. రేపు కొంత చెప్తాను.

(ఏ) ఈ కోట ఇంత పెద్దదా ?

కింద ఇచ్చిన వాక్యాలకు పైె వాక్యాలలో ఏ ఏ వాక్యానికి పోలిక ఉన్నదో చూడండి. ఆ వాక్యం సంఖ్యను బ్రాకెట్లలో రాయండి.

రాముడు అంత మంచివాడా ? ( )

రాముడు ఎంతో మంచివాడు ( )

ఆ పుస్తకం వెల ఎంత ? ( )

రవి దగ్గర ఇంత డబ్బున్నదా ? ( )

నేను మనదేశం అంతా చూశాను. ( )

అంత చిన్న పుస్తకం నాదగ్గర లేదు. ( )

నాకు కొంత డబ్బు కావాలి. ( )

రాముడి గురించి నాకు అంతా తెలుసు. ( )

మన రాష్ట్రం గురించి నాకు కొంత తెలుసు. ( )

మీ ఇంట్లో ఎంత పంచదార ఉన్నది ? ( )

VI మాదిరిలో ఇచ్చినట్లు కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

మాదిరి : ఇంత గొప్ప మ్యూజియం నువ్వు ఎక్కడైనా చూశావా ?

జవాబు : ఇంత గొప్ప మ్యూజియం నేను ఎక్కడా చూడలేదు.

1. ఇంత పెద్ద పుస్తకం నువ్వు ఎక్కడైనా చదివావా?
2. ఇంత ఎత్తైన పర్వతంనువ్వు ఎక్కడైనా చూశావా ?
3. ఇంత మంచి కథ నువ్వు ఎప్పుడైనా విన్నావా ?
4. అంత చిన్న ఊరు మీరు ఎప్పుడైనా చూశారా ?
5. అంత వేగంగా పోయే రైలులో నువ్వు ఎప్పుడైనా ఎక్కావా ?
6. నువ్వు సముద్రం ఎప్పుడైనా చూశావా ?
7. మీరు ఆంధ్రప్రదేశ్‌కు ఎప్పుడైనా వచ్చారా ?

VII మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : నేను చాలా స్థలాలు చూడాలి.

జవాబు : నేను చూడవలసిన స్థలాలు చాలా ఉన్నాయి.

1. నేను చాలా పనులు చెయ్యాలి.
2. నువ్వు చాలా పుస్తకాలు చదవాలి.
3. ఆమె ఎన్నో ప్రశ్నలు అడగాలి.
4. సీత ఎంతో దూరం నడవాలి.
5. మనం ఎన్నో మాటలు చెప్పాలి.
6. మేం ఎన్నో పండ్లు తినాలి.
7. అతను ఎన్నో ఊళ్లు వెళ్లాలి.

VIII మాదిరిలో చూపినట్లు కలిపి రాయండి :

మాదిరి : మనదేశంలో పెద్ద నగరాలు ఉన్నాయి.
వాటిలో హైదరాబాదు ఒకటి.

జవాబు : మనదేశంలో ఉన్న పెద్ద నగరాలలో హైదరాబాదు ఒకటి.

1. నా దగ్గర పుస్తకాలు ఉన్నాయి.
వాటిలో ఇది ఒకటి.
2. పోతన గ్రంథాలు రాశాడు.
వాటిలో భాగవతం ఒకటి.

3. భారతదేశంలో భాషలు ఉన్నాయి.
వాటిలో తెలుగు ఒకటి.

4. సుబ్బారావుకు కథలు తెలుసు.
వాటిలో తెనాలి రామకృష్ణుడి కథ ఒకటి.

5. మన దేశంలో ఆనకట్టలు ఉన్నాయి.
వాటిలో నాగార్జున సాగరం ఒకటి.

IX బ్రాకెట్లలో ఇచ్చిన మాటలలో సరైన మాటను ఉపయోగించి ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. ప్రియమైన అన్నయ్యకు ———— తమ్ముడు నమస్కరించి రాయునది.
(మా, మీ, మన)

2. మేం నిన్న ఢిల్లీ ———— (వెళ్లాను, వెళ్లారు, వెళ్లాం)

3. నేను ———— మాట్లాడాను. (రమేషుకు, రమేషుతో, రమేషును)

4. ———— మా ఊరు ఎప్పుడు వస్తావు ? (మీరు, నువ్వు, నేను)

5. హైదరాబాదులో చూడవలసిన స్థలాలు ఎన్నో ————.
(ఉన్నారు, ఉన్నది, ఉన్నాయి)

6. రేపు మా బడిలో బాలలదినం ————.
(జరుగుతుంది, జరిగింది, జరుగుతున్నాయి)

X కింద ఇచ్చిన మాటలను ఉపయోగించి మీ స్నేహితుడికి ఒక లేఖ రాయండి :

—ఇక్కడ నేను క్షేమం—మొన్న శనివారం పాఠశాల దినోత్సవం—ప్రధానోపాధ్యాయుడు ఉపన్యాసం ఇచ్చారు—ఆటల పోటీలు—నాటకాలు—గెలిచినవారికి బహుమానాలు ఇచ్చారు—నాకు ఉత్తమ విద్యార్థి బహుమతి—

XI మీ మాతృభాషలోకి అనువాదం చెయ్యండి :

విజయవాడ ఆంధ్రప్రదేశ్‌లో ఒక ముఖ్యమైన నగరం. ఇది కృష్ణానది ఒడ్డున ఉన్నది. హైదరాబాదు తర్వాత ఈ రాష్ట్రంలో పెద్ద నగరం ఇదే. ఇక్కడ కృష్ణా నది మీద ఒక పెద్ద బారేజి, రెండు రైలు వంతెనలు ఉన్నాయి. బారేజికి రెండు పక్కలా రెండు కాలవలు ఉన్నాయి. కృష్ణానది నీరు ఆ కాలవలలోకి వెళ్తుంది. వ్యవసాయానికి ఈ నీరు ఉపయోగపడుతుంది.

5. అమరావతి

ప్రదేశం : బస్సుస్టాండు

[ఉపాధ్యాయుడు, విద్యార్థులు బస్సుదిగారు]

ఉపాధ్యాయుడు : నమస్కారమండీ !

కృష్ణారావు : నమస్కారం. ఎవరండీ మీరు ?

ఉపా ॥ మేం హర్యానా నుంచి వచ్చామండీ. వీళ్లందరూ మా విద్యార్థులు.

విద్యార్థులు : నమస్కారమండీ.

కృష్ణా ॥ నమస్కారం. నా పేరు కృష్ణారావు మాది ఈ ఊరే.

ఉపా ॥ మ్యూజియం చూడాలి. దారి చెప్తారా?

కృష్ణా ॥ ఓ, అట్లాగే! నేనే మీకు చూపిస్తాను. నిరుడు కూడా హర్యానాలో తెలుగు చదువుతున్న విద్యార్థులు కొందరు వచ్చారు.

ఉపా ॥ అవునండీ ! మేము గూడా అమరావతిలో ఉన్న విశేషాలు చూడటానికే వచ్చాం. మళ్లీ సాయంత్రం బస్సులో వెళ్లాలి.

కృష్ణా ॥ అరే! ఇంత త్వరగా ఎట్లా పోనిస్తా! ఇవ్వాళ మీరందరూ మాకు అతిథులు. సావకాశంగా అన్నీ చూసి, రాత్రికి మా ఇంట్లో ఉండి రేపు పోదురుగాని. అమరావతిలో ఉన్న విశేషాలన్నీ నేనే చూపిస్తాను.

ఉపా ॥ చాలా సంతోషమండీ ! కాని, రాత్రికి ఉండటం కుదరదు. మీ ఇంటికి తప్పనిసరిగా వస్తాం. మమ్మల్ని ఆఖరి బస్సులోనైనా వెళ్లనివ్వండి.



అమరావతీ స్థూపం

కృష్ణా ॥ సరే! అట్లాగే వెళ్లురుగాని. ముందు మా ఇంటికి వెళ్దాం. అక్కడ మీకు బస ఏర్పాటు చేయిస్తాను. తర్వాత బౌద్ధస్థూపం, మ్యూజియం

చూద్దాం. ఆ తర్వాత ధరణికోట, కృష్ణానది, అమరేశ్వరస్వామి గుడి చూడవచ్చు.

ఉషా ॥ అట్లాగే! మదన్‌లాల్, రవీంద్రనాథ్! అందరూ బైల్దేరండి.

★ ★ ★

[బౌద్ధ స్థూపం దగ్గర]

కృష్ణా ॥ చూడండి. ఇదే అమరావతి స్థూపం. క్రీస్తుపూర్వం 2వ శతాబ్దంలో శాతవాహనులకాలంలో ఇది నిర్మించబడింది. దీని వ్యాసం 138 అడుగులు. ఎత్తు 100 అడుగులు.

రవీంద్రనాథ్ : స్థూపం అంటే ఏమిటండి ?

కృష్ణా : మనదేశంలో వర్థిల్లిన మతాలలో బౌద్ధమతం ఒకటి. ఇది వృద్ధిపొందిన ప్రదేశాలలో బౌద్ధారామాలూ, బౌద్ధ స్థూపాలూ నిర్మించేవారు.

మదన్‌లాల్ : బౌద్ధారామం అంటే ?

ఉషా ॥ వారిని చెప్పనివ్వు. మధ్యలో మాట్లాడకు.

కృష్ణా ॥ పరవాలేదు. అడగనివ్వండి. బౌద్ధారామం అంటే బౌద్ధ సన్యాసుల నివాసం అన్నమాట. బౌద్ధ స్థూపం బౌద్ధుల దేవాలయం. హిందువులకు దేవాలయం, ముస్లింలకు మసీదు, క్రైస్తవులకు చర్చి ఎటువంటివో బౌద్ధులకు బౌద్ధ స్థూపం అటువంటిది.

రాధేశ్యామ్ : ఏమండీ, అయితే పూర్వం ఇక్కడ బౌద్ధమతం ఉండేదా ?

కృష్ణా ॥ అవును. శాతవాహనులు హిందువులు. అయినప్పటికీ ఇతర మతప్రచారాలను స్వేచ్ఛగా సాగనిచ్చారు.

ఉషా ॥ ఇక్కడ తవ్వకాలు పూర్తి అయినాయా ?

కృష్ణా ॥ లేదండీ, ఇంకా తవ్విస్తూనే ఉన్నారు. ఇక్కడి శిల్పాలన్నీ పాలరాతిమీద చెక్కబడ్డాయి. లండన్ మ్యూజియంలోనూ, కలకత్తా మ్యూజియంలోనూ, మద్రాసు మ్యూజియంలోనూ అమరావతీ శిల్పాలు ఎన్నో ఉన్నాయి. మిగిలిన శిల్పాలను అమరావతి మ్యూజియంలో చూడవచ్చు. పదండి స్థూపాన్ని అలంకరించిన ఆ శిల్ప సంపదను చూద్దాం. తర్వాత ధరణికోటకు వెళ్దాం. నాగార్జునుడి కాలంలో ధాన్యకటక విశ్వవిద్యాలయం అనే గొప్ప విద్యాపీఠం ఉన్న ప్రదేశం అది. ఆనాటి ధాన్యకటకమే ఈనాటి ధరణికోట.

★ ★ ★

[అమరేశ్వరస్వామి గుడి దగ్గర]

రాధేశ్యామ్ : అదుగో కృష్ణానది.

కృష్ణా ॥ అవును. ఇక్కడినించి చూస్తే కృష్ణానది బాగా కనిపిస్తుంది. ఇదే అమరేశ్వర స్వామి దేవాలయం. ఈ గుడి కృష్ణానది ఒడ్డునే ఉన్నది. ఇది చాలా ప్రాచీనమైన గుడి.

ఉషా ॥ ఏమండీ కృష్ణారావుగారూ ! యాత్రికులకు ఇక్కడ సౌకర్యాలు ఏమైనా ఉన్నాయా ?

కృష్ణా ॥ ఆ ! ప్రభుత్వం ఇక్కడ ఒక గెస్టు హౌస్ కట్టించింది.

ఉషా ॥ అట్లాగా !

కృష్ణా ॥ అదుగో, గుడి తలుపులు తెరుస్తున్నారు. పదండి వెళ్లి చూద్దాం.

(అందరూ వెళ్తారు)

కొత్త మాటలు :

సావకాశంగా

తప్పనిసరిగా

బస

వ్యాసం

వర్థిల్లటం

ప్రచారం

స్వేచ్ఛ

సాగటం

పాలరాయి

చెక్కటం

I జవాబులు రాయండి :

1. విద్యార్థులు అమరావతికి ఎందుకు వచ్చారు ?
2. బౌద్ధారామం అంటే ఏమిటి ?
3. అమరావతీ శిల్పాలు ఏయే మ్యూజియములలో ఉన్నాయి?
4. పూర్వం అమరావతిలో ఉన్న విద్యాపీఠం పేరేమిటి ?
5. అమరావతిలో యాత్రికులకు ఏయే సౌకర్యాలు ఉన్నాయి ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. మీరందరూ ఇవ్వాళ నాకు ——————
2. —————— కాలంలో ఈ స్థూపం నిర్మించబడింది.
3. ఆనాటి ధాన్యకటకమే ఈనాటి ——————
4. అమరేశ్వరస్వామి గుడి కృష్ణానది —————— ఉన్నది.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

సావకాశంగా

తప్పనిసరిగా

ప్రాచీనమైన

IV కింది వాక్యాల నిర్మాణాన్ని అభ్యాసం చెయ్యండి :

1. నేను పండు తిన్నాను.
నేను పండు తినిపించాను.
నేను కమలచేత పండు తినిపించాను.

2. కమల పాలు తాగుతున్నది.
కమల పాలు తాగిస్తున్నది.
కమల విమలచేత పాలు తాగిస్తున్నది.

3. రవి పుస్తకం కొన్నాడు.
రవి పుస్తకం కొనిపించాడు.
రవి నాచేత పుస్తకం కొనిపించాడు.

4. సురేష్ నాకు కథ చెప్తున్నాడు.
సురేష్ నాకు కథ చెప్పిస్తున్నాడు.
సురేష్ నాకు నీచేత కథ చెప్పిస్తున్నాడు.

5. నువ్వు కత్తితో పండు కోశావు.
నువ్వు కత్తితో పండు కోయించావు.
నువ్వు నాచేత కత్తితో **పండు** కోయించావు.

V కింది వాక్యాలను అభ్యాసం చెయ్యండి :

నేను కమలను **లోపలికి** రానిచ్చాను.

మేం కమలను **లో**పలికి రానిచ్చాం.

నువ్వు కమలను లోపలికి రానిచ్చావు.

మీరు కమలను **లోపలికి** రానిచ్చారు.

వాడు కమలను **లో**పలికి రానిచ్చాడు.

అతను కమలను **లోపలికి** రానిచ్చాడు.

ఆయన కమలను **లోపలికి** రానిచ్చారు.

సరళ కమలను **లో**పలికి రానిచ్చింది.

పై వాక్యాలు భూతకాలంలో ఉన్నాయి. వాటిని వర్తమానకాలంలోకి, భవిష్యత్కాలంలోకి మార్చండి. మాదిరి వాక్యాలను గమనించండి :

మాదిరి : వర్తమానకాలం : నేను కమలను **లో**పలికి రానిస్తున్నాను.
భవిష్యత్కాలం : నేను కమలను **లో**పలికి రానిస్తాను.

VI కింది ప్రశ్నలకు మాదిరిలో ఇచ్చినట్లు జవాబులు పూర్తిచేయండి :

మాదిరి : రవీ! నువ్వు ఆ పుస్తకం చదివావా ?
నేను చదవలేదు. కమలచేత ————

జవాబు : నేను చదవలేదు. కమల చేత చదివించాను.

1. సురేష్ ! రవి ఉత్తరం రాశాడా ?
రవి రాయలేదు. నాచేత ————

2. విమలా! కమల నీకు కథ చెప్పిందా ?
కమల చెప్పలేదు. సరళచేత————

3. సరోజా ! పూలు కోశావా ?
నేను కొయ్యలేదు. సరళచేత————

4. మదన్‌లాల్ ! కుర్చీ జరిపావా ?
నేను జరపలేదు. రామసింగ్‌చేత————

5. శ్యామ్ ! పుస్తకం కొన్నావా ?
కొన్నాను. ఉమచేత గూడా ————

VII బ్రాకెట్లలో ఇచ్చిన క్రియాపదాలను ఉపయోగించి మాదిరి వాక్యంలో చూపినట్లు ఖాళీలను పూర్తిచెయ్యండి :

మాదిరి : అమరావతిలో ఉన్న విశేషాలు ———— (చూడు) వచ్చాము.
అమరావతిలో ఉన్న విశేషాలు చూడటానికి వచ్చాము.

1. నీకు కలం ———— (ఇవ్వు) వచ్చాను.

2. కమల కథ ———— (విను) వచ్చింది.

3. రవి పాఠం ———— (చదువు) వెళ్లాడు.

4. టిక్కెట్టు కొనకుండా ప్రయాణం ———— (చెయ్యి) వీలులేదు.

VIII కింది వాక్యాలను మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : 1. రవిని పాఠం చదవ నివ్వు.

జవాబు: రవిని పాఠం చదవ నివ్వకు.

మాదిరి : 2. రవిని పాఠం చదవ నివ్వండి.

జవాబు : రవిని పాఠం చదవ నివ్వకండి.

1. పిల్లిని పాలు తాగనివ్వు.
2. గోపీని పరీక్ష రాయనివ్వండి.
3. సాయంత్రం రమేషును ఇంటికి వెళ్లనివ్వండి.
4. కమలను నీతో సినిమాకు రానివ్వు.
5. పిల్లలను ఐస్‌క్రీం తిననివ్వండి.
6. రామారావును క్లాసులో పాటలు పాడనివ్వు.

IX తెలుగులోకి అనువాదం చెయ్యండి :

श्यामसिंह : रामसिंह ! छुट्टियों में तुम कहाँ गये थे ।

रामसिंह : मैं मद्रास गया था ।

श्याम : वहाँ कौन हैं ?

राम : वहाँ मेरी बडी बहिन है ।

श्याम : मद्रास में तुमने क्या क्या देखा है ।

राम : मद्रास एक बहुत बडा नगर है । वहाँ मैंने अजायब घर, संग्रहालय, लाइट हाउस, हाइ कोर्ट देखे हैं । नगर के पास ही बंगाल की खाडी है । समुद्र का तट बहुत सुंदर है ।

श्याम : अच्छ, तुमन बंदर गह देखा ?

राम : क्यों नहीं । वहाँ का बंदरगाह बहुत बडा है । एक जहाज भी मैंने देखा है ।

श्याम : मेरे बडे भाई भी मद्रास में हैं । अगली छुट्टियों में मैं मद्रास जाऊँगा और सब स्थान देखूंगा ।

6. దెబ్బకు దెబ్బ

ఒక రోజు ఒక కూలివాడు బజారులో నడిచి వెళ్తున్నాడు. అతనికి చాలా ఆకలిగా వుంది. అప్పుడు అతనొక మిటాయి కొట్టు చూశాడు. అతనికి నోరూరింది. అసలే ఆకలిగా ఉన్నాడు. అందువల్ల ఆ మిటాయిల వాసన అతన్ని అడుగు వెయ్య



మిటాయిల కొట్టు

నివ్వలేదు. ఆ కొట్టు దగ్గరే ఆశగా మిఠాయిలను చూస్తూ నిలబడ్డాడు. అప్పుడా కొట్టు వాడు కూలివాడిని "ఏయ్! మిఠాయిలను చూసినందుకు డబ్బు చెల్లించాలి. వెళ్లు వెళ్లు!" అని గదమాయించాడు.

ఒక బాటసారి ఈ విషయం గమనించాడు. అతనికి కూలివాడి మీద జాలి కలిగింది. కొట్టువాడికి తగిన బుద్ధి చెప్పాలి అనుకున్నాడు. ఆ బాటసారి దగ్గర నాణాల సంచీ ఉన్నది. ఆ సంచీని బైటికి తీసి చేత్తో కదిలిస్తూ నాణాలను చప్పుడు చేశాడు. ఆ బాటసారి తన కొట్టులో మిఠాయి కొనబోతున్నాడనుకున్నాడు కొట్టువాడు. ఆ డబ్బుల సంచీ చూసి పెద్ద బేరం వచ్చింది అని ఉబ్బి తబ్బిబ్బైనాడు. ఆశగా చూశాడు ఆ సంచీ వైపు.

ఇదే సమయం అనుకొని బాటసారి, "ఏమయ్యా! నా డబ్బుల సంచీని చూస్తున్నందుకు, డబ్బుల చప్పుడు వింటున్నందుకు నాకు నువ్వు సేరు మిఠాయి ఇవ్వాలి. తెలిసిందా!" అన్నాడు.

కొట్టువాడు ఆశ్చర్యపోయాడు. "డబ్బులిస్తే మిఠాయి వస్తుంది. మిఠాయి ఊరికెనే వస్తుందనుకున్నావా?" అన్నాడు.

"కూలివాడు నీ మిఠాయిని చూసినందుకు డబ్బు ఇవ్వాలి అన్నావు. మరి నా డబ్బుల శబ్దం విన్నందుకు నాకు మిఠాయి నువ్వు ఇవ్వనక్కరలేదా?" అని దబాయించాడు బాటసారి.

కొట్టు వాడు తను చేసిన పొరపాటుకు సిగ్గుపడ్డాడు. తనను క్షమించమని బాటసారిని ప్రార్థించాడు.

చివరకు బాటసారి కూలివాడికి కొంత డబ్బు ఇచ్చి కడుపునిండా మిఠాయి తినమని చెప్పి తన దారిన తాను వెళ్లిపోయాడు.

<u>కొత్త మాటలు :</u>

నోరూరటం	చప్పుడు
అడుగు	బేరం
చెల్లించటం	ఊరికెనే
గదమాయించటం	ఉబ్బితబ్బిబ్బుకావటం
బాటసారి	దబాయించటం
జాలి	సిగ్గు

I జవాబులు రాయండి :

1. కూలివాడు బజారులో ఏం చూశాడు ?
2. కొట్టువాడు కూలివాడితో ఏమన్నాడు ?
3. బాటసారి ఏమని దబాయించాడు?
4. చివరకు బాటసారి ఏం చేశాడు?

II ఖాళీలను పూర్తి చేయండి :

1. కూలివాడికి చాలా ———— గా ఉంది.
2. బాటసారికి కూలివాడి మీద ———— కలిగింది.
3. కొట్టు వాడు ఆ డబ్బుల ———— చూసి పెద్ద ———— వచ్చింది అని ఉబ్బి తబ్బిబ్బైనాడు.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

నోరూరటం చెల్లించటం

గదమాయించటం ఉబ్బితబ్బిబ్బుకావటం

దబాయించటం

IV మాదిరిలో చూపినట్లు కలిపి రాయండి :

మాదిరి : తిను + అని = తినమని
తిను + అన్నాడు = తినమన్నాడు
పో + అని = పొమ్మని
పో + అన్నాడు = పొమ్మన్నాడు

పంపించు + అని = ———

పంపించు + అన్నాడు = ———

తే + అని = ———

అడు + అన్నాడు = ———

నిద్రపో + అని = ———

లే + అని = ———

చెయ్యి + అన్నాడు = ———

చూడు + అని = ———

V అభ్యాసం చెయ్యండి :

ఆ బాటసారి తనదారిన తాను వెళ్లిపోయాడు.

రైలు దిగిన ప్రయాణీకులు ఎవరిదారిన వారు వెళ్లిపోయారు.

నాతో నీకు పనిలేదు. నీ దారిన నువ్వు పో.

మమ్మల్ని వదిలెయ్యండి. మా దారిన మేం పోతాం.

వాడి దారిన వాడు వెళ్తాడు. మీ దారిన మీరు పోండి.

'ఎవరి దారిన వారు వెళ్లటం' అనే జాతీయాన్ని ఉపయోగించి మూడు వాక్యాలు రాయండి :

VI కింది సంభాషణలో "అని" ఉపయోగాన్ని గమనించి అభ్యాసం చెయ్యండి:

1. రాము : రవీ! మాష్టరుగారు నిన్ను పిలుస్తున్నారు.
   రవి : సోమూ! మాష్టరుగారు నన్ను పిలుస్తున్నారు. అని రాము చెప్పాడు. వెళ్లి వస్తాను.

2. విజయ : శ్యామలా! మన ఊరికి కొత్త సర్కసు వచ్చింది.
   కమల : శ్యామలా! నీతో విజయ ఏమని చెప్పింది?
   శ్యామల : మన ఊరికి కొత్త సర్కసు వచ్చింది అని చెప్పింది.

3. గోపి : అశోక్! నీ కలం ఎంత?
   అశోక్ : ఆరు రూపాయలు.
   గోపి : రాముతో ఐదు రూపాయలే అని చెప్పావా?
   అశోక్ : లేదే!

గోపి : వాడు నాతో అశోక్ కొన్న కలం ఐదు రూపాయలే అని చెప్పాడే!
అశోక్ : వాడికి తెలియదు.

4. సరళ : విమలా! విజయ నీతో మాట్లాడటం లేదా?
విమల : నాతో మాట్లాడటంలేదు అని నీకెవరు చెప్పారు?
సరళ : కమల చెప్పింది.
విమల : అట్లా అబద్ధాలు చెప్పవద్దు అని కమలతో చెప్పు!

5. మోహన్: గోపీ! నువ్వు తొందరగా ఇంటికి వెళ్లు.
గోపి : వినోద్! మోహన్ నన్ను తొందరగా ఇంటికి వెళ్లమని చెప్పాడు.
వినోద్ : ఎందుకురా మోహన్?
మోహన్ : వాళ్ల నాన్నగారు వాణ్ణి తొందరగా ఇంటికి పంపించమని చెప్పారు.
వినోద్ : సరే వెళ్లరా గోపీ! నేను ఇంకొక గంటలో వస్తాను అని మా ఇంట్లో చెప్పు.

VII కింది ప్రశ్నలకు మాదిరిలో చూపినట్లు జవాబులు రాయండి :

మాదిరి : రవీ! బడికి టైం అయింది. ఇంకా వెళ్లలేదా ?
జవాబు : ఇదుగో, వెళ్లబోతున్నాను.

1. సుందర్ రైలు వస్తున్నది. టిక్కెట్లు కొన్నావా?
2. ఎనిమిది గంటలైంది. నాటకం మొదలు పెట్టారా?
3. రవీ! అన్నం తిన్నావా?
4. కమలా! వార్తాపత్రిక వచ్చింది. చదివావా?

VIII మాదిరి వాక్యంలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : ఆ మిటాయిల వాసన అతన్ని అడుగువెయ్యనివ్వలేదు.

జవాబు : 1. ఆ మిటాయిల వాసన అతన్ని అడుగువెయ్యనివ్వటంలేదు.
2. ఆ మిటాయిల వాసన అతన్ని అడుగువెయ్యనివ్వదు.

1. నేను సుబ్బారావును పుస్తకం చదవనివ్వలేదు.
2. మాష్టరుగారు రమేషును క్లాసుకు రానివ్వలేదు.
3. నువ్వు రమను నాతో మాట్లాడనివ్వలేదు.
4. పోలీసు కారును పోనివ్వలేదు.
5. డాక్టరుగారు నన్ను అన్నం తిననివ్వలేదు.

IX మాదిరిలో చూపినట్లు కలిపి రాయండి .

మాదిరి : 1. మిటాయిలను చూశాడు.
నిలబడ్డాడు.

జవాబు : మిటాయిలను <u>చూస్తూ</u> నిలబడ్డాడు.

మాదిరి : 2. ఆమె చదువుతున్నది.
రాస్తున్నది.

జవాబు : ఆమె <u>చదువుతూ</u> రాస్తున్నది.

మాదిరి : 3. రాముడు నవ్వుతాడు.
మాట్లాడతాడు.

జవాబు : రాముడు <u>నవ్వుతూ</u> మాట్లాడతాడు.

1. అతను అన్నం తింటున్నాడు.
మాట్లాడుతున్నాడు.

2. నేను బడికి వెళ్లాను.
నీతో మాట్లాడాను.

3. సరళ నడుస్తున్నది.
తింటున్నది.

4. నువ్వు బొమ్మలు చూస్తున్నావు.
వస్తున్నావు.

5. ఆయన ప్రశ్నలు అడుగుతారు.
చదువుతారు.

6. మేం ఆటలు ఆడాం.
పాటలు పాడాం.

7. వాళ్లు రైలు ఎక్కారు.
నన్ను చూశారు.


8. రైలుపోతుంది.
కూత వేస్తుంది.

9. మనం నడుస్తాం.
మాట్లాడతాం.

X తెలుగులోకి అనువాదం చెయ్యండి :

एक गाँव में एक किसान था। उसके पास एक गाय थी। गाय बहुत सुन्दर थी। एक दिन किसान खेत के पास उसे चरा रहा था। उस ओर एक अमीर आया। अमीर ने गाय को देखा। और किसान से कहा कि "मैं एक हज़ार रुपये दूँगा। मुजे गाय दे दो।" किसान उसे बेचना नहीं चाहता था। अन्त में अमीर ने जबरदस्ती गाय को पकडना चाहा। एक रस्सी उस पर डाली। पर गाय बहुत चतुर थी। उसने सींग मार कर अमीर को गिरा दिया और वहाँ से निकलकर सीधे किसान के घर पहुँच गयी।

7. కందుకూరి వీరేశలింగం



కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఆంధ్రదేశంలో జన్మించిన సంఘ సంస్కర్తలలో ఒకరు. స్త్రీజనోద్ధరణకోసం ఆయన ఎంతో పాటుపడ్డారు. కన్యాశుల్కాలు, బాల్య **వివాహాలు** మొదలైన సాంఘిక దురాచారాలను ఖండించారు. బాల వితంతువులకు స్వయంగా వివాహాలు జరిపించారు. ఆ రోజులలో స్త్రీవిద్య నిషేధించబడింది. స్త్రీలు

కూడా చదువుకోవచ్చునని ఆయన వాదించారు. వితంతు వివాహాలు శాస్త్ర సమ్మతాలేనని ఆయన శాస్త్రాలనుంచి ఉదాహరణ లిచ్చి ఋజువు చేశారు. ప్రజలలో దయ్యాలమీదా, భూతాలమీదా ఉన్న మూఢ నమ్మకాలను నిర్మూలించటానికి ఎంతో కృషిచేశారు.

వీరేశలింగం పంతులుగారు 'వివేకవర్ధని' 'హాస్య సంజీవని' అనే పత్రికలను స్థాపించారు. ఈ పత్రికలద్వారా తన సిద్ధాంతాలను ప్రజలకు బోధించారు. ఇంకా ఆయన ఎన్నో గ్రంథాలు రచించారు. ఈవిధంగా ఆయన సంఘసంస్కరణకు సాహిత్యాన్ని ఉపయోగించుకున్నారు. అందుకు తగినట్లుగా సాహిత్యంలో కూడా ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారు.

వీరేశలింగం పంతులుగారు 1848 ఏప్రిల్ 16వ తారీకున రాజమండ్రిలో జన్మించారు. ఆయన చిన్నతనంలో ఒక సంఘటన జరిగింది. ఈ సంఘటన వల్ల మంచి పనులు చెయ్యటంలో ఆయనకు ఉన్న పట్టుదల ఎటువంటిదో తెలుస్తుంది.

తెలుగులో 'వసుచరిత్రము' అనే గ్రంథం ఉత్తమ గ్రంథాలలో ఒకటి. పంతులు గారికి చిన్నతనంలో ఈ పుస్తకం చదవాలి అనే కోరిక కలిగింది. ఆ పుస్తకం కొని ఇవ్వమని తల్లిని అడిగాడు. అది పాఠ్యపుస్తకం కాదు. కాబట్టి ఆమె కొనటానికి ఒప్పుకోలేదు. కాని ఆయన తన పట్టుదలను వదలలేదు. ఎట్లాగైనా ఆ పుస్తకాన్ని చదవాలని నిర్ణయించుకున్నాడు. ఆ పుస్తకం వెల నాలుగున్నర రూపాయలు. స్కూలు జీతం నెలకు అర్ధ రూపాయి. ప్రతి నెలా స్కూలు జీతం కట్టమని తల్లి అర్ధరూపాయి ఇస్తుంది. ఈ అర్ధరూపాయి జీతం కట్టకుండా పుస్తకాల కొట్టు యజమానికి ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. మొత్తం బాకీ తీరేదాకా ఆ పుస్తకాన్ని కొట్టులోనే కూర్చొని చదవటానికి కొట్టు యజమాని ఒప్పుకున్నాడు. వీరేశలింగం స్కూలు జీతం కట్టలేదు కాబట్టి స్కూలు వెళ్ళటం మానుకున్నాడు. స్కూలుకు వెళ్లటం లేదనే విషయం తల్లికి తెలిసింది. ఆమె వీరేశలింగాన్ని అడిగింది. వీరేశలింగం భయపడకుండా నిజం చెప్పాడు. స్కూలు జీతానికి ఇచ్చిన డబ్బు చిరుతిండి కోసం ఖర్చు చెయ్యకుండా పుస్తకం కోసం ఖర్చు చేసి

నందుకు ఆమె సంతోషించింది. కుర్రవాడికి పుస్తకం మీద ఉన్న అభిలాషకు మెచ్చుకున్నది. ఆ పుస్తకం కొనటానికి డబ్బు ఇచ్చింది. స్కూలు జీతం కూడా కట్టింది.

ఇటువంటి పట్టుదల కలిగినవాడు కాబట్టే వీరేశలింగం గొప్ప సంఘసంస్కర్త కాగలిగాడు.

కొత్త మాటలు :

స్త్రీజనోద్ధరణ	సంస్కరణ
ఖడించటం	సంఘటన
బాలవితంతువు	ఒప్పుకొనటం
ఋజువు	నిర్ణయించుకొనటం
దయ్యం	జీతం
నిర్మూలించటం	కట్టటం
తగినట్లుగా	మానుకొనటం

I జవాబులు రాయండి :

1. వీరేశలింగం పంతులుగారు ఖండించిన సాంఘిక దురాచారాలు ఏవి?
2. వీరేశలింగం గారు ఏయే పత్రికలు స్థాపించారు ?
3. 'వసుచరిత్రము' కొనటానికి తల్లి ఎందుకు ఒప్పుకోలేదు ?
4. ఆ పుస్తకం చదవటానికి వీరేశలింగం ఏం చేశాడు ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. బాలవితంతువులకు ——— వివాహాలు జరిపించారు.
2. ఆయన సంఘసంస్కరణకు ——— ఉపయోగించుకున్నారు.
3. ఆయన చిన్నతనంలో ఒక ——— జరిగింది.
4. ఇటువంటి ——— గలిగినవాడు కాబట్టే వీరేశలింగం గొప్ప ——— కాగలిగాడు.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

నిషేధించటం ఋజువుచెయ్యటం

ఒప్పుకోటం పట్టుదల

IV అభ్యాసం చెయ్యండి :

చదువు — చదువుకొను

చదువు కొన్నాను/చదువు కున్నాను

చదువు కొన్నాం/చదువుకున్నాం

చదువు కొన్నది/చదువు కున్నది

చదువుకుంటాడు

చదువుకుంటాను

చదువుకో !

చదువుకోండి

చదువుకోకు

చదువుకొనటం / చదువుకోటం

చదువుకోవచ్చు

చదువుకోలేదు

చదువుకోని

కింది క్రియాపదాలకు పైన ఇచ్చిన రూపాలు రాయండి :

ఆడు; పాడు; వండు; ఉపయోగించు.

V కింద గీతగీసిన పదాల ఉపయోగాన్ని గమనించి అభ్యాసం చెయ్యండి :

1. నా చేతికి రంగు అంటింది.
   రవి తన రుమాలుతో తుడిచాడు.
   రవి చేతికి రంగు అంటింది.
   రవి తన రుమాలుతో తుడుచుకున్నాడు.

2. రామారావు సుబ్బారావును తిట్టాడు, కొట్టాడు.
   సుబ్బారావు రామారావును తిట్టాడు, కొట్టాడు.
   రామారావూ సుబ్బారావూ తిట్టుకున్నారు, కొట్టుకున్నారు.

3. సరళ పెద్దగా చదువుతున్నది.
   విమల చిన్నగా చదువుతున్నది.
   సరోజ మనస్సులో చదువుకుంటున్నది.

4. క్రికెట్ మైదానంలో క్రికెట్ మాచి జరుగుతున్నది.
వినోద్ గూడా ఆడుతున్నాడు.
బడి ఆటస్థలంలో పిల్లలు ఆడుకుంటున్నారు.

5. రవి నాతో మాట్లాడాడు.
పిచ్చివాడు తనలో తాను ఏమిటో మాట్లాడుకుంటున్నాడు.

VI మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : సరళ అన్నం వండింది.
జవాబు : సరళ తనకోసం అన్నం వండుకున్నది.

1. రవి పుస్తకం తీశాడు.
2. కమల చపాతీలు చేసింది.
3. శాంతి గౌను కుట్టింది.
4. గోపి కలం కొన్నాడు.
5. మోహన్ ఇల్లు కట్టాడు.

VII కందుకూరి వీరేశలింగం పంతులుగారి చిన్నతనంలో జరిగిన సంఘటన గురించి పది వాక్యాలు రాయండి :

VIII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

राजाराम मोहनराय बंगाल में पैदा हुए थे। वे एक महान समाज-सुधारक थे। वे बडे कर्मठ और दयावान भी थे। वे दूसरों पर अत्याचार सहन नहीं कर सकते थे। स्त्रियों के उद्धार के लिए उन्होंने बहुत कुछ किया है। बाल-विवाह का उन्होंने घोर विरोध किया है। भारतीय स्त्री-समाज उन्हें भूल नहीं सकता।

8. అట్లు తద్దె

కమల : విమలా! ఇవ్వాళ మీ ఇంట్లో ఉయ్యాల వేశారా ?

విమల : ఇంకా వెయ్యలేదు. మా నాన్నగారు ఇప్పుడే వేయిస్తాను అన్నారు.

కమల : మా ఇంట్లో నిన్ననే ఉయ్యాల వేయించారు. ఇవ్వాళనే గదా **అట్ల** తద్దె పండగ.

విమల : అవును. నువ్వు తెల్లవారు జామున లేచావా ?

కమల : ఆ! మా అమ్మ నన్ను 3 గంటలకే లేపింది.

విజయ : (విమలతో) అక్కయ్యా అదుగో నాన్నగారు ఉయ్యాల వేయించారు. రా ఉయ్యాల ఊగుదాం.

విమల : పద! రా కమలా! ఉయ్యాల ఊగుదాం.

కమల : విజయ చిన్నపిల్ల గదా! ముందు విజయను ఊగమను. నేను ఊపుతాను.

విజయ : నేనే ముందు ఊగుతాను.

(విజయ ఉయ్యాల ఎక్కింది. కమల ఉయ్యాల ఊపుతున్నది.)



విమల : మీ ఇంట్లో ఇవ్వాళ తెల్లవారుజామున లేచి ఏం చేశారు కమలా ?

కమల : ఇంకా ఏం చేస్తారు! అట్ల తద్దె ఆడపిల్లల పండగ గదా! తెల్లవారు జాముననే లేచి తలంటిపోసుకొని కొత్తబట్టలు కట్టుకున్నాం.. పెరుగువేసుకొని అన్నం తిన్నాం. ఉయ్యాల ఊగాం.

విజయ : ఇవ్వాళ మా అమ్మ అట్లు చేస్తానన్నది.

కమల : అవును ఇది అట్ల తద్దె పండగ గదా ! అట్లు చేసి అందరికీ పంచిపెడతారు.

విజయ : ఇంక చాలు అక్కయ్యా ! నేను దిగుతాను. నన్ను దింపు. అయ్యో ఉయ్యాల ఆగటం లేదు.

కమల : నేను ఆపుతాను. (ఉయ్యాల ఆపింది) ఇంక దిగు. (విజయను ఉయ్యాల మీదనించి దింపింది.)

విమల : నువ్వు ఊగు కమలా! (కమల ఉయ్యాల ఎక్కింది.) ఊపనా ?

కమల : నువ్వు ఊపక్కర్లేదులే. నేను ఊగగలను.

పార్వతి : (లోపలినించి వచ్చింది.) ఏమమ్మా కమలా ! మీ అక్కయ్య వచ్చిందా పండగకు?

కమల : వచ్చిందండీ !

పార్వతి : సాయంత్రం మా ఇంటికి రమ్మను.

కమల : అట్లాగేనండి.

పార్వతి : విజయా ! కమలా ! అట్లు తిందురుగాని రండి. కమలా, నువ్వుగూడా రామ్మా !

[అందరూ లోపలికి వెళ్లారు]

కొత్తమాటలు :

ఉయ్యాల	ఊపటం
ఊగటం	దింపటం

I జవాబులు రాయండి :

1. కమలను తెల్లవారుజామున ఎవరు లేపారు ?
2. కమలవాళ్ల ఇంట్లో తెల్లవారుజామున ఏంచేశారు ?
3. అట్లతద్దె పండగనాడు అట్లుచేసి ఏంచేస్తారు ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. అట్లతద్దె ———— ల పండగ.
2. ఇవ్వాళ మా అమ్మ ———— చేస్తానన్నది.
3. కమల విమలను ఉయ్యాలమీదినించి ————

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

ఉయ్యాల తెల్లవారుజాము పండగ

IV కింద గీతగీసిన పదాల ఉపయోగాన్ని అభ్యాసం చెయ్యండి :

1. గుడ్డ <u>చినుగుతున్నది.</u>
   రవి గుడ్డను <u>చింపుతున్నాడు.</u>

2. బల్ల జరుగుతున్నది.
నేను బల్లను నీదగ్గరికి జరుపుతున్నాను.

3. బండి చక్రాలు తిరిగాయి.
నువ్వు బండిచక్రాలను తిప్పావు.

4. గ్లాసు నీళ్లలో మునిగింది.
రాముడు గ్లాసును నీళ్లలో ముంచాడు.

5. పొయ్యిమీద రొట్టె కాలింది.
విమల పొయ్యిమీద రొట్టెను కాల్చింది.

6. బస్సు నడుస్తున్నది.
డ్రైవరు బస్సును నడుపుతున్నాడు.

7. మా తమ్ముడు బస్సు ఎక్కాడు.
నేను మా తమ్ముణ్ని బస్సు ఎక్కించాను.

8. దారం తెగింది.
నువ్వు దారాన్ని తెంచావా ?

9. కర్ర విరిగింది.
కర్రను ఎవరు విరిచారు ?

10. మా చెల్లెలు ఏడ్చింది.
మా చెల్లెల్ని ఎవరు ఏడ్పించారు ?

V మాదిరిలో చూపినట్టు ఖాళీలను పూర్తి చెయ్యండి :

మాదిరి : ఉయ్యాల ఊగుతున్నది.
నేను ఉయ్యాలను ———
నేను ఉయ్యాలను ఊపుతున్నాను.

1. బస్సు ఆగుతున్నది.
డ్రైవరు బస్సును ———

2. సరళ రైలు దిగుతున్నది.
కమల సరళను రైలులోనించి———

3. రవి నిద్రలేచాడు.
సోము రవిని నిద్ర ———

4. గుడిలో ఉత్సవాలు జరుగుతున్నాయి.
మనం గుడిలో ఉత్సవాలను———

VI బ్రాకెట్లలో ఇచ్చిన మాటలలో సరైనదానిని ఉపయోగించి ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. రోడ్డుమీద బండి ——— (ఆగింది; ఆపింది)
2. సరళ పుస్తకాన్ని ——— (చినిగింది; చింపింది)
3. స్విచ్ వేస్తే ఫాను———(తిరుగుతుంది; తిప్పుతుంది)
4. నేను ఉదయం ఆరుగంటలకు నిద్ర———పాఠాలు చదువుకుంటాను. (లేచి; లేపి)
5. రాంసింగ్ కారును ———
(నడుస్తున్నాడు; నడుపుతున్నాడు.

VII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

होली भारत की एक प्रसिद्ध त्योंहार है । उस दिन को सभी लोग जाति-पाँति और उच्च-नीच की भेद-भाव भुलाकर एक दूसरे से मिलते हैं । एक दूसरे पर रंग भी डालते हैं । मथुरा की होली देखन लायक है । सुबह से दोपहर तक रंग खेलते हैं और बाद में अच्छी मिठाइयाँ खाते हैं । होली सब लोगों को मिलानेवाला त्योंहार है । उत्तर भारत के लोग इसे बडे धूम-धाम से मनाते हैं ।

9. తెనాలి రామకృష్ణుడు - దొంగలు

ఒకసారి విజయనగరంలో దొంగలభయం ఎక్కువ అయింది. ఒకరోజు రాత్రి దొంగలు తెనాలి రామకృష్ణుడి తోటలో ప్రవేశించి దాక్కున్నారు. అర్ధరాత్రి ఇంట్లో ప్రవేశించి దొంగతనం చెయ్యవచ్చు అని వాళ్లు నిశ్చయించుకున్నారు.

రామకృష్ణుడు భోజనం చేసి చేతులు కడుక్కోటానికి దొడ్లోకి వచ్చాడు. దొంగలను చూశాడు. సంగతి తెలుసుకున్నాడు. ఇంట్లోకి వెళ్లి భార్యతో, "ఊళ్లో దొంగలు తిరుగుతున్నారట. విలువైన వస్తువులు, బంగారం, ధనం ఇంట్లో ఉంచుకోటం క్షేమం కాదు. కాబట్టి మన డబ్బు, బంగారం, విలువైన వస్తువులు అన్నీ ఒక పెద్ద పెట్టెలో పెట్టి తోటలో ఉన్న బావిలో పడేద్దాం. తర్వాత మనం వాటిని తెచ్చుకోవచ్చు" అని పెద్దగా తోటలో ఉన్న దొంగలకు వినిపించేటట్లుగా అన్నాడు. ఇది విని దొంగలు ఎంతో సంతోషించారు. ఇంటికి కన్నం వెయ్యకుండా, బావిలో దిగి ఆ పెట్టెను తీసుకొని వెళ్లిపోవచ్చు అనుకున్నారు.

రామకృష్ణుడు తన భార్య సహాయంతో ఒక బరువైన పెట్టెను తెచ్చి బావిలో పడేసి లోపలికి వెళ్లిపోయాడు.


అందరూ నిద్రపోయారు అని నిశ్చయించుకొని దొంగలలో ఒకడు మెల్లిగా బావిలోకి దిగాడు. బావిలో నీళ్లు ఎక్కువగా ఉన్నాయి. బావిలోకి దిగినవాడు పైకివచ్చి, "బావిలో నీళ్ళు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని నీళ్ళను తోడేద్దాం. అప్పుడు మన పని సులభం అవుతుంది" అన్నాడు. దొంగలు బావిలోనించి నీళ్ళు తోడటం మొదలు పెట్టారు.

ఇంట్లోకి వెళ్ళిన రామకృష్ణుడు నిద్రపోలేదు. అసలు అతను ఆ పెట్టెలో బంగారం. నగలు ఏవీ పెట్టలేదు. దొంగలను మోసగించటానికి రాళ్ళతో నింపిన ఒక పాత పెట్టెను

బావిలో పడేశాడు. అతను ఒక పార తీసుకొని తోటలోకి వచ్చాడు. దొంగలు తోడుతున్న నీళ్ళు వృథాకాకుండా తన తోటలో ఉన్న మొక్కలకు పెట్టుకోటం మొదలుపెట్టాడు.

దొంగలు ఎంత తోడినా బావిలో నీళ్ళు అయిపోవటంలేదు. తెల్లవారబోతున్నది. తెల్లవారితే తమకు ప్రమాదం. దొంగలు నీళ్ళుతోడటం ఆపారు. "రేపు వచ్చి తక్కిన నీళ్ళు తోడి ఆ పెట్టెను తీసుకొని పోదాం." అనుకున్నారు.

ఇంతలో రామకృష్ణుడు "అయ్యలారా! ఇంతసేపు మీరు నీళ్ళు తోడిపోసి నా తోటకు ఎంతో సహాయం చేశారు. ఇంకా కొంచమే మొక్కలు ఉన్నాయి. మరి కొంచెంసేపు నీళ్ళు తోడితే ఆ మొక్కలకు కూడా నీళ్ళు అందుతాయి." అన్నాడు. ఈ మాటలు వినటం తోటే దొంగలు భయంతో పారిపోవటానికి గోడ దగ్గరికి వెళ్లారు! అప్పటికే రామకృష్ణుడు పొరుగింటి యజమాని ద్వారా రాజభటులకు వార్త పంపించాడు. దొంగలు గోడ దూకగానే రాజభటులు దొంగలను పట్టుకున్నారు.



యుక్తితో దొంగలను బంధించినందుకు అందరూ రామకృష్ణుడిని మెచ్చుకున్నారు.

కొత్త మాటలు :

దాక్కొనటం	తెల్లవారటం
కన్నం	తక్కిన
నిశ్చయించుకొనటం	ఇంతలో
దొడ్డి	పొరుగిల్లు
తోడటం	

I జవాబులు రాయండి :

1. దొంగలు ఎక్కడ దాక్కున్నారు ?
2. తెనాలి రామకృష్ణుడు ఇంట్లోకి వెళ్ళి భార్యతో ఏమన్నాడు ?
3. అందరూ నిద్రపోయారు అని నిశ్చయించుకొని, దొంగలు ఏంచేశారు?
4. పార తీసుకొని తోటకిలో వచ్చి రామకృష్ణుడు ఏంచేశాడు?
5. రామకృష్ణుడు దొంగలతో ఏమన్నాడు?

II ఖాళీలను పూర్తి చేయండి :

1. అర్ధరాత్రి ఇంట్లో ప్రవేశించి ———— చెయ్యవచ్చు అని వాళ్ళు నిశ్చయించుకొన్నారు.
2. రామకృష్ణుడు తన భార్య సహాయంతో ఒక ———— పెట్టెను తెచ్చి బావిలో పడేశాడు.

3. అప్పటికే రామకృష్ణుడు ———— యజమాని ద్వారా రాజభటులకు వార్త పంపించాడు.

4. దొంగలు గోడ ———— రాజభటులు దొంగలను పట్టుకున్నారు.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

దొంగతనం నిర్ణయించుకోటం

తెల్లవారటం పొరుగిల్లు

IV కింద గీతలుగీసిన మాటల నిర్మాణం, ఉపయోగం అభ్యాసం చెయ్యండి :

1. తర్వాత మనం వాటిని తెచ్చుకోవచ్చు అని దొంగలకు <u>వినిపించేటట్లుగా</u> అన్నాడు.
2. మాష్టరుగారు పిల్లలకు <u>తెలిసేటట్లుగా</u> పాఠాలు చెప్తున్నారు.
3. బొమ్మలు అందరికీ <u>కనిపించేటట్లుగా</u> బల్లమీద పెట్టాను.
4. విమల అందరు <u>వినేటట్లుగా</u> పాటపాడుతున్నది.
5. రవి అందరూ <u>చూసేటట్లుగా</u> నిల్చున్నాడు.

V సంభాషణలలోని వాక్యనిర్మాణాన్ని అభ్యాసం చెయ్యండి. కింద గీతలుగీసిన పదాలను గమనించండి :

1. రవి : రాముా ! కొత్తపాఠం చదివావా ?
   రాము : నిన్ననే <u>చదివేశానురా</u> !

2. రఘు : మామిడి పండు రాముడు తిన్నాడా ?
   సరళ : లేదు. నేనే <u>తినేశాను</u>.

3. శ్యామల : విమలా! ఈ పుస్తకం ఐదురోజులలో చదవగలవా!
విమల : మూడురోజులలోనే చదివెయ్యగలను.

4. కమల : సరళ ఎక్కడికి వెళ్లింది విజయా! ఇంకా రాలేదు!
విజయ : ఇందాకే వచ్చేసింది గదా!

5. మోహన్: సురేష్! తొందరగా రారా! బడికి టైం అవుతున్నది.
సురేష్: ఇదుగో, వచ్చేస్తున్నాను. నిమిషంలో వచ్చేస్తున్నాను.

VI కింది సంభాషణలలో "అట" ఉపయోగాన్ని గమనించి అభ్యాసం చెయ్యండి :

1. సుబ్బారావు : రవీ! రామారావు వచ్చాడు. నేను చూశాను.
రవి : సోమూ! రామారావు వచ్చాడట. సుబ్బారావు చెప్పాడు.

2. లక్ష్మి : సీతా! మా నాన్నగారు అమెరికా వెళ్లారు.
సీత : కమలా! లక్ష్మి వాళ్ళ నాన్నగారు అమెరికా వెళ్లారట.

3. అజయ్: విజయ్! రేపు బడికి సెలవు. క్లాసులు వుండవు.
విజయ్: అమల్! రేపు బడికి సెలవట. క్లాసులు వుండవట.

4. మాష్టరు: రామూ! మీరు కొత్తపాఠం చదవాలి. ఈ మాట గోపీకి, రఘుకు చెప్పు.
రాము : గోపీ! రఘూ! ఇట్లారండి. మనం కొత్తపాఠం చదవాలట.

5. గోపి : రఘూ! మన క్లాసుకు రేపు కొత్త మాష్టరుగారు వస్తారు.
రఘు : మనోహర్! మన క్లాసుకు రేపు కొత్త మాష్టరుగారు వస్తారట.

6. విజయ : హేమా! నా దగ్గర కలం లేదు. నీ కలం ఇవ్వు.
హేమ : సరళా! విజయ దగ్గర కలం లేదట. నా కలం అడిగింది.

VII మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : 1. రాముడు పుస్తకం చదివాడు.
రాముడు పుస్తకం చదివేస్తున్నాడు.

మాదిరి : 2. సరళ ఉత్తరం రాసున్నది.
సరళ ఉత్తరం రాసేస్తున్నది.

మాదిరి : 3. కమల పండు తింటుంది :
కమల పండు తినేస్తుంది.

1. కమల చపాతీలు చేసింది.
2. విమల అన్నం వండుతుంది.
3. రాముడు పాలు తాగాడు.
4. నువ్వు కొత్త సినిమా చూశావా?
5. నువ్వు చెప్పిన రహస్యం రవికి చెప్పాను.
6. రవి వస్తున్నాడు.
7. సురేష్ ఉత్తరం రాస్తున్నాడు.
8. మోహన్ టీ తాగుతున్నాడు.

VIII మాదిరిలో చూపినట్టు కలిపి రాయండి .

మాదిరి : దొంగలు గోడ దూకారు.

వెంటనే రాజభటులు దొంగలను పట్టుకున్నారు.

జవాబు: దొంగలు గోడ దూకగానే రాజభటులు దొంగలను పట్టుకున్నారు.

1. నేను బడికి వెళ్ళాను.
వెంటనే గంట కొట్టారు.

2. బడి గంట కొట్టారు.
వెంటనే పిల్లలు క్లాసులలోకి వెళ్లారు.

3. కమల ఇక్కడికి వచ్చింది.
వెంటనే విజయ ఇంటికి వెళ్లింది.

4. నేను ఇంటికి వెళ్లాను.
వెంటనే మా అమ్మ అన్నం పెట్టింది.

IX 'తెనాలి రామకృష్ణుడు–దొంగలు' కథను మీ సొంత మాటలలో 20 వాక్యాలలో రాయండి:

X తెలుగులోకి అనువాదం చెయ్యండి:

सुरेश : रमेश । तुमने खाना खाया ?

रमेश : हाँ, मैंने सुबह दस बजे ही खा लिया ।

सु. : मेरे साथ स्टेशन तक चलोगे ?

र. : क्यों ? क्या काम है ?

सु. : आज मेरे चाचा जी आ रहे हैं । बारह बजेवाली गाड़ी से आयेंगे । अब पौने बारह है ।

र. : तो हमें जल्दी जाना चाहिए । चलो ।

सु. : रिक्शे से जायेंगे ।

र. : तुम्हारी मर्जी ।

10. లేఖ

రోహతక్,
15-11-1973.

మహారాజశ్రీ ఆంధ్ర పుస్తక ప్రచురణాలయం వారికి,

ఆర్యా !

నమస్కారాలు. నేను హర్యానా రాష్ట్రపు విద్యార్థిని. ఇప్పుడు తొమ్మిదో తరగతి చదువుతున్నాను. మా రాష్ట్రం తెలుగును మూడోభాషగా గుర్తించిందని మీకు తెలిసే ఉంటుంది. మా స్కూల్లో 20 మంది విద్యార్థులం తెలుగు నేర్చుకుంటున్నాము. మేము డిసెంబరులో తెలుగు భాషావాతావరణ శిబిరంలో పాల్గొనటానికి విజయవాడ వస్తున్నాము. తెలుగుదేశానికి వెళ్ళేముందు తెలుగు ప్రజలను గురించి, వాళ్ళ సంస్కృతి చరిత్రలను గురించి చదవటం మంచిది అని మా ఉపాధ్యాయులు చెప్పారు. కాబట్టి ఈ విషయాలకు సంబంధించిన పుస్తకం మాకు కావాలి. సరళమైన శైలిలో పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు మీరు ప్రచురించారని తెలిసింది. కాబట్టి తెలుగు ప్రజల సంస్కృతిని గురించి తెలిపే పుస్తకం ఒకటి 20 ప్రతులు వి. పి. పి. ద్వారా పంపించండి.

మాకు ఉపయోగపడే పుస్తకాలు ఇంకా ఏమైనా ఉన్నాయా ? ఉంటే వాటి ఖరీదులతో సహా తెలియపరచండి. మేం అక్కడికి వచ్చేటప్పుడు వాటికి కావలసినంత డబ్బు తెచ్చుకుంటాము. విజయవాడ వచ్చిన తర్వాత మిమ్మల్ని స్వయంగా కలుసుకుంటాము.

ఇట్లు
విధేయుడు
రామ్‌మోహన్
తొమ్మిదో తరగతి
ప్రభుత్వోన్నత పాఠశాల,
రోహతక్, హర్యానా.

చిరునామా :

మహారాజశ్రీ ఆంధ్ర పుస్తక ప్రచురణాలయం,
విజయవాడ–520001.
ఆంధ్రప్రదేశ్.

కొత్త మాటలు :

భాషావాతావరణ శిబిరం

పాల్గొనటం

సరళమైన

శైలి

ప్రతులు

I ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. మా రాష్ట్రం తెలుగును మూడవ భాషగా ———— అని మీకు తెలిసే ఉంటుంది.

2. సరళమైన ———— పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు మీరు ప్రచురించారని తెలిసింది.

3. మాకు ———— పుస్తకాలు ఇంకా ఏమైనా ఉన్నాయా ?

4. విజయవాడ వచ్చినప్పుడు మిమ్మల్ని ———— కలుసుకుంటాము.

II సొంత వాక్యాలలో ఉపయోగించండి :

నేర్చుకొనటం సంబంధించిన

పాల్గొనటం స్వయంగా

III కింది పదాలలో సంధిని అభ్యాసం చెయ్యండి :

హర్యానా రాష్ట్రం + విద్యార్థి = హర్యానా రాష్ట్రపువిద్యార్థి

బంగారం + గొలుసు = బంగారపుగొలుసు

కనకం + సింహాసనం = కనకపుసింహాసనం

గుర్రం + బండి = గుర్రపుబండి

పాతకాలం + మనిషి = పాతకాలపుమనిషి

IV కింద గీత గీసిన పదాల ఉపయోగాన్ని అభ్యాసం చెయ్యండి :

1. మేం ఢిల్లీ వెళ్ళి వచ్చాం.
మాకు వెయ్యి రూపాయలు ఖర్చు అయింది.
అందులో మూడు వందలు చార్జీలకు ఖర్చు అయింది.
మేము ఢిల్లీ వెళ్లి రావటానికి చార్జీలతో సహా వెయ్యి రూపాయలు ఖర్చు అయింది.
మేం ఢిల్లీ వెళ్లిరావటానికి చార్జీలు మినహా ఏడువందల రూపాయలు ఖర్చు అయింది.

2. బడి గంట కొట్టారు.
పిల్లలందరూ వచ్చారు.
రవి కూడా వచ్చాడు.
రవి తోసహా అందరూ వచ్చారు.
కాని కమల రాలేదు.
కమల మినహా అందరూ వచ్చారు.

'తో సహా', 'మినహా' — ఉపయోగిస్తూ ఐదు వాక్యాలు రాయండి.

V కింది వాక్యాలను మాదిరిలో చూపినట్లు కలిపి రాయండి :

మాదిరి: మా రాష్ట్రం తెలుగును మూడవ భాషగా గుర్తించింది.
ఈ విషయం మీకు తెలిసే ఉంటుంది.

జవాబు: మా రాష్ట్రం తెలుగును మూడవ భాషగా గుర్తించింది అని మీకు తెలిసేఉంటుంది.

1. మన బడికి కొత్త మాష్టరు గారు వచ్చారు.
ఈ విషయం నీకు తెలుసా?

2. నేను తెలుగు పుస్తకం కొన్నాను.
ఈ విషయం రాముడికి చెప్పకు.

3. మన ప్రధానమంత్రి బంగ్లాదేశ్ వెళ్ళారు.
ఈ విషయం రేడియోలో చెప్పారు.

4. ఇవ్వాళ రవి పుట్టిన రోజు.
ఈ సంగతి ఎవరికీ తెలియదు.

5. సరళమైన శైలిలో పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు మీరు ప్రచురించారు.
ఈ విషయం మాకు తెలిసింది.

IV మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : బడికి <u>వెళ్ళేముందు</u> పాఠం చదివాను.

జవాబు : 1. బడికి <u>వెళ్లేటప్పుడు</u> పాఠం చదివాను.

జవాబు : 2. బడికి <u>వెళ్ళిన తర్వాత</u> పాఠం చదివాను.

1. అన్నం తినేముందు మంచి నీళ్ళు తాగాను.
2. పాఠం చదివేముందు నువ్వు నా వైపు చూశావు.

3. రైలు ఎక్కేముందు కమల విమలతో మాట్లాడింది.

4. పోలీసులు వచ్చేముందు దొంగ పారిపోయాడు.

VII బ్రాకెట్లలో ఇచ్చిన క్రియాపదాలను మాదిరిలో చూపినట్లు మార్చి ఖాళీలను పూర్తి చెయ్యండి :

మాదిరి : మీకు ఈ విషయం ———— (తెలుసు)

జవాబు : 1. మీకు ఈ విషయం <u>తెలిసి ఉంటుంది.</u>

జవాబు : 2. మీకు ఈ విషయం <u>తెలిసే ఉంటుంది.</u>

1. రవి బడికి ———— (వెళ్లు)
2. సరళ పాఠం ———— (చదవు)
3. మా నాన్నగారు ఢిల్లీనించి ———— (రా)
4. నాకోసం ఆయన హాకీ బాటు ————(కొను)
5. సరళ విమలకు ఉత్తరం ———— (రాయి)
6. మా అన్నయ్య నాకు కొత్త పుస్తకం ———— (పంపించు)
7. రవిని సోము ———— (తిట్టు)
8. సోమును రవి ———— (కొట్టు)

VIII కేంద్ర భారతీయ భాషాపీఠం డైరెక్టరుగారికి తెలుగు వెలుగు నాల్గవ వాచకం పంపించమని కోరుతూ ఒక లేఖ రాయండి.


IX తెలుగులోకి అనువాదం చెయ్యండి :

विशाखपट्टणम् में तेलुगु भाषा शिबिर अच्छी तरह चल रहा है। इस शिबिर में एक सौ चालीस विद्यार्थी भाग ले रहे हैं। पंद्रह अध्यापक भी आये हैं। ये लोग हरियाणा, मध्यप्रदेश, ओडिस्सा, कर्नाटक और पांडिच्चेरी प्रांतों से आये हैं। हमने समुद्र का किनारा, जहाज़ निर्माण स्थान, बंदर गाह आदि देखे हैं। एक जहाज़ भी देखा है। एक छोटे जहाज़ पर बैठकर समुद्र में कुछ दूर तक भी गये। यात्रा बहुत अच्छी थी।

11. నాగార్జునసాగరం

మీరు ఆంధ్రప్రదేశ్ వచ్చినప్పుడు తప్పనిసరిగా చూడవలసినది నాగార్జునసాగరం ఆనకట్ట.

నాగార్జునసాగరం ఆనకట్ట కృష్ణానది మీద కట్టబడింది. ఇది భారతదేశంలో ఉన్న ఆనకట్ట లన్నింటి కంటె పెద్దది. నాగార్జునకొండ సమీపంలో పర్వతాల సందున కృష్ణానది వెడల్పు చాలా తక్కువగా ఉంటుంది. అక్కడ కృష్ణానది ఒక పెద్ద కాలవ లాగా ఉంటుంది. రెండువైపులా గట్లు ఎత్తుగా రాళ్లతో నిండి ఉంటాయి. అటువంటిచోట నదీ ప్రవాహానికి అడ్డంగా ఆనకట్ట కట్ట బడింది. దానివలన ప్రవాహానికి ఎగువన ఆనకట్ట వెనక పెద్ద తటాకం ఏర్పడింది. ఈ తటాకం వైశాల్యం సుమారు 175 చదరపు కిలోమీటర్లు. ఇది ఒక సాగరంలాగా కనిపిస్తుంది. ఈ సాగరానికే నాగార్జునసాగరం అని పేరు. ఈ ఆనకట్ట పునాదుల వెడల్పు సుమారు నూరు మీటర్లు. ఎత్తు సుమారు 125 మీటర్లు.



నాగార్జునసాగరం ఆనకట్ట

నాగార్జునసాగర తటాకానికి కుడివైపునా, ఎడమవైపునా రెండు తూములు నిర్మించ బడ్డాయి. ఆ తూములలోనించి నీరు రెండు పెద్ద కాలవలలోకి ప్రవహిస్తుంది. కుడి వైపున ఉన్న కాలువ పేరు జవహర్ కాలవ. ఎడమవైపున ఉన్న కాలువ పేరు లాల్ బహదూర్ కాలవ. ఈ కాలవలు వాటి పిల్లకాలవలు కలిసి సుమారు 30 లక్షల ఎకరాల భూమికి నీటిని సరఫరా చేస్తాయి. ఈ కాలవల కంటె పొడవైన కాలవలు మన దేశంలో ఎక్కడా లేవు

ఈ ఆనకట్ట దగ్గర చూడవలసిన వాటిలో ముఖ్యమైనది ఎడమ కాలవ. ఎడమ వైపు భూమి నది నీటిమట్టం కంటె చాలా ఎత్తు. కాలవలోకి నీరు ప్రవహించటం కష్టం. అందువలన కొంతదూరం భూమిలో సొరంగాన్ని తవ్వారు. ఆ సొరంగం ద్వారా నీరు కొంత దూరం భూమిలో ప్రవహిస్తుంది. ఎత్తు ప్రదేశం అయిపోయిన తర్వాత ఆ నీరు మైదానంలో ఉన్న కాలవలలోకి ప్రవేశిస్తుంది.

నాగార్జునసాగర తటాకానికి మధ్య పెద్ద మ్యూజియం ఉన్నది. నాగార్జున కొండ దగ్గర తవ్వకాలలో దొరికిన శిల్పాలన్నీ ఆ మ్యూజియంలో భద్రపరచారు. మ్యూజియం చూడటానికి పడవమీద గాని, మోటారులాంచీ మీదగాని వెళ్లాలి.

నాగార్జునసాగరం ఆనకట్ట వల్ల జలవిద్యుచ్ఛక్తి గూడా ఉత్పత్తి అవుతుంది. ఈ ఆనకట్ట వ్యవసాయరంగానికే కాకుండా పారిశ్రామిక రంగానికి గూడా సహాయపడు తున్నది. ఇటువంటి ఆనకట్టలు మనదేశంలో ఇంకా ఎన్నో ఉన్నాయి.

కొత్త మాటలు :

సందు	చదరం
ఎగువ	పునాది
తటాకం	తూము
ఏర్పడటం	మట్టం
వైశాల్యం	సొరంగం

భద్రపరచటం

I జవాబులు రాయండి :

1. 'అక్కడ కృష్ణానది ఒక పెద్ద కాలువలాగా ఉంటుంది.' ఎక్కడ ?
2. 'దానివలన ప్రవాహానికి ఎగువన, ఆనకట్టవెనక పెద్ద తటాకం ఏర్పడింది.' దేనివలన ?
3. 'ఈ ఆనకట్ట దగ్గర చూడవలసిన వాటిలో ముఖ్యమైనది ఎడమవైపు కాలవ' ఎందుకు ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. మీరు ఆంధ్రప్రదేశ్ వచ్చినప్పుడు ——— చూడవలసినది ———
2. నాగార్జునసాగర్ ——— మీద కట్టబడింది.
3. కొంతదూరం భూమిలో ——— తవ్వారు.
4. నాగార్జునసాగరం ఆనకట్టవల్ల ——— గూడా ఉత్పత్తి అవుతుంది.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

తప్పనిసరిగా కుడివైపు
సుమారు ఎడమవైపు
వైశాల్యం

IV కింది వాక్యాలలో 'కంటె' ఉపయోగాన్ని గమనించి అభ్యాసం చెయ్యండి :

1. సరళకు తెలుగులో 60 మార్కులు వచ్చాయి.
విమలకు తెలుగులో 55 మార్కులు వచ్చాయి.
విమలకు తెలుగులో సరళ కంటె ఐదు మార్కులు తక్కువ వచ్చాయి.
సరళకు తెలుగులో విమల కంటె ఐదు మార్కులు ఎక్కువ వచ్చాయి.

2. జానకి ఎత్తు ఐదు అడుగులు.
శ్యామల ఎత్తు ఐదున్నర అడుగులు.
ఎవరి కంటె ఎవరు ఎక్కువ ఎత్తు ?
జానకి కంటె శ్యామల ఎక్కువ ఎత్తు.
ఎవరి కంటె ఎవరు తక్కువ ఎత్తు?
శ్యామల కంటె జానకి తక్కువ ఎత్తు.

3. రఘు దగ్గర పది పుస్తకాలు ఉన్నాయి.
సోము దగ్గర ఇరవై పుస్తకాలు ఉన్నాయి.
లాల్ దగ్గర ముప్పై పుస్తకాలు ఉన్నాయి.
అందరి కంటె ఎక్కువ పుస్తకాలు ఎవరిదగ్గర ఉన్నాయి?
అందరి కంటె ఎక్కువ పుస్తకాలు లాల్ దగ్గర ఉన్నాయి.
అందరి కంటె తక్కువ పుస్తకాలు ఎవరి దగ్గర ఉన్నాయి.
అందరి కంటె తక్కువ పుస్తకాలు రఘు దగ్గర ఉన్నాయి.

4. మోహన్ ఇంట్లో ఐదు గదులు ఉన్నాయి.
కమల ఇంట్లో ఎనిమిది గదులు ఉన్నాయి.
మోహన్ ఇంటి కంటె కమల ఇల్లు పెద్దది.
కమల ఇంటి కంటె మోహన్ ఇల్లు చిన్నది.

V కింద ఇచ్చిన నాలుగు వాక్యాలు చదివి వాటిమీద 'కంటె' ఉపయోగించి పది వాక్యాలు రాయండి :

రవికి 70 మార్కులు.

సోముకు 75 మార్కులు.

సరళకు 50 మార్కులు.

విమలకు 60 మార్కులు.

VI కింది వాక్యాలను 'కాకుండా' ఉపయోగించి మాదిరిలో చూపినట్లు కలిపి రాయండి:

(A) మాదిరి: (అ) నాగార్జునసాగర్ అనకట్ట వ్యవసాయరంగానికి సహాయపడుతున్నది.

(ఆ) అంతేకాదు.

(ఇ) పారిశ్రామిక రంగానికి గూడా సహాయపడుతున్నది.

జవాబు: నాగార్జునసాగర్ అనకట్ట వ్యవసాయరంగానికే కాకుండా పారిశ్రామికరంగానికి గూడా ఉపయోగపడుతున్నది.

1. (అ) రఘు హిందీ పుస్తకాలు చదువుతాడు.

(ఆ) అంతేకాదు.

(ఇ) తెలుగు పుస్తకాలు గూడా చదువుతాడు.

2. (అ) కమల సంగీతం నేర్చుకుంటున్నది.

(ఆ) అంతేకాదు.

(ఇ) భరతనాట్యం గూడా నేర్చుకుంటున్నది.

3. (అ) గౌరీనాథ్ వ్యవసాయం చేస్తున్నాడు.

(ఆ) అంతేకాదు.

(ఇ) వ్యాపారం గూడా చేస్తున్నాడు.

(B) మాదిరి : 2. (అ) శ్యామల తెలుగు నేర్చుకున్నది.

(ఆ) అంతేకాదు.

(ఇ) తెలుగులో కథలు గూడా రాస్తుంది.

జవాబు : శ్యామల తెలుగు నేర్చుకోటమే కాకుండా తెలుగులో కథలు గూడా రాస్తుంది.

1. అ) బడిలో పాఠాలు చెప్తారు.

ఆ) అంతేకాదు.

(ఇ) ఆటలు గూడా ఆడిస్తారు.

2. (అ) కమల తొమ్మిదో తరగతి చదువుతున్నది.

(ఆ) అంతేకాదు.

(ఇ) సంగీతం గూడా నేర్చుకుంటున్నది.

3. (అ) రఘు హిందీ పుస్తకాలు చదువుతాడు.

(ఆ) అంతేకాదు.

(ఇ) వాటిని తెలుగులోకి అనువాదంగూడా చేస్తాడు.

VII కింది వాక్యాలను మాదిరిలో చూపినట్లు వేరుచేసి రాయండి :

మాదిరి : ఈ మ్యూజియం చూడటానికి పడవమీద గాని మోటారులాంచీ మీద గాని వెళ్లాలి.

జవాబు : ఈ మ్యూజియం చూడటానికి పడవమీద వెళ్లాలి.
లేదా మోటారులాంచీ మీద వెళ్లాలి.

1. ఈ పనిని రవిగాని, రఘుగాని చెయ్యగలరు.
2. నువ్వు ఈ పుస్తకంగాని, ఆ పుస్తకంగాని చదవవచ్చు.
3. ఇవ్వాళ మనం కమల ఇంటికిగాని, సరళ ఇంటికిగాని వెళ్లాలి.
4. నిన్ను ఎవరైనా తిట్టే మీ నాన్నగారికిగాని, మీ మాష్టరుగారికిగాని చెప్పాలి.
5. రైలు స్టేషనుకు వెళ్లాలి అంటే రిక్షాలోగాని, కారులోగాని వెళ్లవచ్చు.

VIII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

आँध्र प्रदेश नदियों का प्रदेश है। यहाँ चार बड़ी नदियाँ है---गोदावरी, कृष्णा, पेन्ना और तुंग-भद्रा। उनेक छोटी छोटी नदियाँ भी हैं। अगणित तालाब भी है। इन मे बहुत पानी मिलता है। इसलिए आँध्र प्रदेश में धान ज्यादा पैदा होता है। आजकल इन नदियों पर बाँधों का निर्माण कर पानी का उपयोग किया जा रहा है। नहरों द्वारा यह पानी खेतां में जाता है। खेतों की सिचाई की व्यवस्था होने से धान की फसल अब अच्छी ही रही है। आँध्र-प्रदेश अन्य प्रांतों को धान भेज रहा है। इसीलिए आँध्र धान्य का भण्डार कहा जाता है।

12. ఐకమత్యమే మహాబలం


ఒకప్పుడు కొన్ని పావురాలు గుంపుగా చేరి ఆకాశంలో ఎగిరిపోతున్నాయి. కొంత దూరం వెళ్లిన తర్వాత అవి ఒక అరణ్యంలోకి ప్రవేశించాయి. ఆ రోజు వాటికి ఎక్కడా ఆహారం లభించలేదు. ఆహారం కోసం వెతుకుతూ అవి అరణ్యంలో చాలా దూరం వెళ్లాయి. ఆ అడవిలో ఒకచోట వాటికి నూకలు కనిపించాయి. ఆ నూకలు చూసి పావురాలు కిందికి దిగి వాటిని తిందాం అనుకున్నాయి. ఆ పావురాలలో ఒక ముసలి పావురానికి అనుమానం కలిగి తక్కిన పావురాలతో "ఇది మనుషులు నివసించని అడవి. ఇక్కడ నూకలు కనిపించటంలో ఏదో మోసం ఉండవచ్చు. కాబట్టి మనం ఇక్కడ దిగటం ప్రమాదం" అన్నది. కాని తక్కిన పావురాలు ఈ మాటలు పట్టించుకోలేదు. అవి అన్నీ ఎంతో ఆకలితో ఉండటం వల్ల వెంటనే కిందికి దిగాయి.

ముసలి పావురం ఊహించినట్లు ఆ పావురాలకు ఒక ప్రమాదం ఎదురైంది. ఒక వేటకాడు అక్కడ ఒక వల పన్ని ఉంచాడు. ఆకర్షణ కోసం నూకలు చల్లాడు. పావురాలు నేలమీదికి దిగగానే అవి అన్నీ ఆ వలలో చిక్కుకున్నాయి. ఇలా జరిగినందుకు అవి ఎంతో దుఃఖించాయి.

ముసలిపావురం ఈ అపాయంనుంచి తప్పించుకోటానికి ఒక ఉపాయం ఆలోచించింది. తక్కిన పావురాలతో "మనం అందరం కలిసి పైకి ఎగిరిపోదాం. మన అందరి బలంవల్ల ఈ వలను గూడా లేపుకొని పోగలం" అన్నది. ఆలస్యం అయితే వేటకాడు వస్తాడు, తమ ప్రాణాలు నిలవవు అని వాటికి భయంవేసింది. వెంటనే ఆ పావురాలన్నీ వలతోసహా పైకి ఎగిరాయి.

ముసలి పావురం ఆ పావురాలను తన స్నేహితుడైన హిరణ్యకుడు అనే ఎలుక దగ్గరకు తీసుకొని పోయింది. ఆ ఎలుక తన స్నేహితుడు వలలో చిక్కుకోటం చూసి

ఎంతో విచారించింది. తన పదునైన పళ్లతో పావురాల బంధాలు కొరికేసింది. ఆ పావురాలన్నీ హిరణ్యకుడికి కృతజ్ఞత చెప్పి సంతోషంతో తమ గూళ్లకు వెళ్లిపోయాయి.



ఆ పావురాలు ఐకమత్యంతో కలిసి ఎగిరి పోయినందువల్లనే వలను లేపుకొని పోగలిగాయి. అందువల్లనే అవి ప్రమాదంనుంచి తప్పించుకోగలిగాయి.

కొత్త మాటలు :

గుంపు	ఆకర్షణ
వెతకటం	చిక్కుకొనటం
మోసం	అపాయం
అనిపించటం	పదునైన
పన్నటం	కోరటం

జవాబులు రాయండి :

1. అడవిలో పావురాలకు ఏం కనిపించాయి?
2. ముసలి పావురానికి అనుమానం కలిగి తక్కిన పావురాలతో ఏమన్నది ?
3. ఆ పావురాలకు ఎదురైన ప్రమాదం ఏమిటి ?
4. ఆ అపాయంనుంచి తప్పించుకోటానికి ముసలి పావురం ఏమి ఉపాయం ఆలోచించింది ?
5. ఎలుక ఆ పావురాలను ఎట్లా కాపాడింది ?

II ఖాళీలను పూర్తి చేయండి :

1. ఒకప్పుడు కొన్ని పావురాలు ——— ఆకాశంలో ఎగిరిపోతున్నాయి.
2. ముసలి పావురం ఊహించినట్లు ఆ పావురాలకు ఒక ———ఎదురైంది.
3. మన అందరి బలంవల్ల ఈ ——— లేపుకొని పోగలం.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

మాటపట్టించుకోటం వెంటనే తక్కిన

IV మాదిరిలో చూపినట్లు వేరుచేసి రాయండి :

మాదిరి : అవి అన్నీ ఎంతో ఆకలితో ఉండటంవల్ల వెంటనే కిందికి దిగాయి.
జవాబు : అవి అన్నీ ఎంతో ఆకలితో ఉన్నాయి.
అందువల్ల వెంటనే కిందికి దిగాయి.

1. నిన్న సాయంత్రం కిందపడటంవల్ల రవికి దెబ్బ తగిలింది.

2. సరళ బాగా చదవటంవల్ల మంచి మార్కులు వచ్చాయి.
3. నేను హైదరాబాదు వెళ్లటంవల్ల సాలార్జంగు మ్యూజియం చూడగలిగాను.
4. రవి మాష్టరుగారితో మాట్లాడటంవల్ల చాలా విషయాలు తెలుసుకున్నాడు.

V మాదిరిలో చూపినట్లు వేరుచేసి రాయండి :

మాదిరి : పావురాలు నేలమీదికి దిగగానే **అవి** అన్నీ ఆ వలలో చిక్కుకున్నాయి.

జవాబు : పావురాలు నేలమీదికి దిగాయి.
వెంటనే అవి అన్నీ ఆ వల**లో** చిక్కుకున్నాయి.

1. మాష్టరుగారు క్లాసులోకి రాగానే **పిల్లలు** లేచి నిలుచున్నారు.
2. గంట కొట్టగానే రైలు కూతవేసి కదిలింది.
3. నేను రవిని పుస్తకం ఇవ్వమని అడగగానే ఇచ్చాడు.
4. మా స్నేహితుడి దగ్గర్నుంచి నాకు ఉత్తరం రాగానే నేను సమాధానం రాశాను.

VI మీకు తెలిసిన ఒక నీతికథను ఇరవై వాక్యాలలో రాయండి.

VII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

आँध्र प्रदेश में गोलकोंडा एक प्रसिध्द किला है। तानीषा उसके नवाब थे। उनके दरबार में गोपन्ना एक तहसीलदार थे। वे राम के महान भक्त थे। उन्होंने सरकार का पैसा लगाकर भद्राचलम् में राममंदिर बनवाया तथा सीता और रामचंद्रजी के लिए अनेक आभूषण बनवाये। यह खबर तानीषा को मिलते ही उन्होंने गोपन्ना को कैद में डाल दिया और उन्हें जेल में बहुत कष्ट दिये। लेकिन गोपन्ना जेल में भगवान रामचन्द्र जी की प्रार्थना करते रहे। कहा जाता है कि एक दिन भगवान रामचन्द्र जी लक्ष्मण सहित आकर तानीषा को गोपन्ना का पूरा पैसा सूद सहित लौटा दिया। लेकिन यह बात उनको बाद में पता चली। क्योंकि वे वेष बदल कर आये थे। बाद में तानीषाने गोपन्ना को रिहा किया। वही गोपन्ना आँध्र प्रांत में " रामदास " नाम से प्रसिध्द हैं।

13. భారతరత్న డాక్టర్ రాధాకృష్ణన్



భారతదేశపు మహామేధావులలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒకరు. ఆయన మన దేశానికి రెండో రాష్ట్రపతి అనే విషయం మీ కందరికీ తెలిసినదే. తత్త్వ శాస్త్రంలో ఆయనకున్న విజ్ఞానం అపారమైనది. ఇరవైఒక్క సంవత్సరాలకే ఆయన మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ప్రొఫెసరు పదవిని అలంకరించారు.

డాక్టరు రాధాకృష్ణన్ ఎంతో సమర్థుడైన ఉపాధ్యాయుడు. విద్యార్థులు ఆయనను ఎంత గౌరవంతో చూశారో ఈ కింది సంఘటనలవల్ల తెలుసుకోవచ్చు.

ఒకప్పుడు ఆయన మైసూరు విశ్వవిద్యాలయంలో తత్త్వ శాస్త్రంలో ప్రొఫెసరుగా పనిచేశారు. అప్పుడు కలకత్తా విశ్వవిద్యాలయం ఆయనను ప్రొఫెసరుగా ఉండమని ఆహ్వానించింది. ఆయన కలకత్తాకు ప్రయాణం అయినారు. ఇంటి నించి స్టేషనుకు వెళ్ళటానికి గుర్రపుబండి వచ్చింది. ఆయన బండి ఎక్కారు. ఇంతలో ఆయన విద్యార్థులు వచ్చి ఆ బండికి ఉన్న గుర్రాన్ని విప్పేశారు. తామే స్వయంగా ఆ బండిని రైలుస్టేషను దాకా లాక్కొని వెళ్లారు. చూశారా! ఆ విద్యార్థులకు తమ ఉపాధ్యాయుడిమీద ఎంత గౌరవం ఉన్నదో!

అదేవిధంగా ఆయన మన రాష్ట్రపతిగా భారతీయుల అందరి మనస్సులనూ చూరగొన్నారు. భారతీయులందరికీ ఆయన ఎంతో ఆత్మీయమైన వ్యక్తి.

ఒక్క భారతదేశంలోనేగాదు, ప్రపంచం అంతటా ఆయన గొప్ప వ్యక్తిగా పేరు పొందారు. ఆయనను వివిధ దేశాల విశ్వవిద్యాలయాలు భారతీయ తత్త్వశాస్త్రం గురించి ఉపన్యాసాలివ్వటానికి ఆహ్వానించాయి. తన గంభీరమైన ఉపన్యాసాలతో ఆయన అన్ని దేశాలవారిని ముగ్ధులను చేశారు. భారతీయ తత్త్వశాస్త్రంలో ఉన్న ఔన్నత్యాన్ని వివిధ దేశాలవారికి బోధించారు.

డాక్టరు రాధాకృష్ణన్ చక్కని ఉచ్చారణ, గంభీరమైన కంఠధ్వనిగల గొప్ప వక్త. ఎంత కష్టమైన విషయాన్నైనా సులభంగా అర్థం అయ్యేటట్లు చెప్పే మాటల నేర్పు ఆయనలోని ప్రత్యేకత.

డాక్టరు రాధాకృష్ణన్ గొప్ప రాజనీతిజ్ఞుడు గూడా! ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఆయన ఎన్నో దేశాలు పర్యటించారు. అంతర్జాతీయ రంగంలో భారతదేశానికి గొప్ప ప్రతిష్ఠను సంపాయించి పెట్టారు. భారత ప్రభుత్వం డాక్టరు రాధాకృష్ణన్‌కు "భారత రత్న" బిరుదును ఇచ్చి గౌరవించింది. భారత రత్న డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడు ఆంధ్రుడు. ఆయన భారతీయులందరికీ గర్వకారకుడు.

<u>కొత్తమాటలు :</u>

మేథావి	ప్రత్యేకత
అపారం	రాజనీతిజ్ఞుడు
తత్వశాస్త్రం	అంతర్జాతీయరంగం
చూరగొనటం	ప్రతిష్ఠ
ఔన్నత్యం	బిరుదు

I జవాబులు రాయండి :

1. కలకత్తా విశ్వవిద్యాలయం రాధాకృష్ణన్‌ను దేనికి అహ్వానించింది ?
2. అయన విద్యార్థులు ఏంచేశారు ?
3. వివిధదేశాల విద్యాలయాలు అయనను ఎందుకు అహ్వానించాయి ?
4. డాక్టర్ రాధాకృష్ణన్‌లోని ప్రత్యేకత ఏమిటి ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి ?

1. తత్వశాస్త్రంలో అయనకున్న విజ్ఞానం ———.
2. ఇంటినించి రైలుస్టేషనుకు వెళ్ళటానికి ——— వచ్చింది.
3. భారతీయులందరికీ అయన ——— వ్యక్తి.
4. గంభీరమైన ———తో అయన అన్ని దేశాలవారిని ———చేశారు.
5. భారత ప్రభుత్వం డాక్టర్ రాధాకృష్ణన్‌కు ——— బిరుదు ఇచ్చి గౌరవించింది.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి:

పదవిని అలంకరించటం. పేరుపొందటం.

మనస్సు చూరగొనటం. ప్రత్యేకత

IV మాదిరిలో చూపినట్లు కింది వాక్యాలను కలిపి రాయండి:

మాదిరి: విద్యార్థులు ఆయనను ఎంత గౌరవంతో చూసేవారు? ఆ విషయం ఈ కింది సంఘటనవల్ల తెలుసుకోవచ్చు.

జవాబు: విద్యార్థులు ఆయనను ఎంత గౌరవంతో చూసేవారో ఈ కింది సంఘటనవల్ల తెలుసుకోవచ్చు.

1. నేను ఎన్ని పుస్తకాలు చదివాను?
   ఆ విషయం రామారావుకు తెలుసు.

2. రవి ఎప్పుడు ఈ పుస్తకం చదివేశాడు?
   ఆ విషయం ఎవ్వరికీ తెలియదు.

3. సరళ ఎంత మంచిది?
   ఆ విషయం ఎవరిని అడిగినా చెప్తారు.

4. దేశంలో ఏం జరుగుతున్నది?
   ఆ విషయం రోజూ వార్తాపత్రికలు చదివితే తెలుస్తుంది.

5. రైలు ఎన్ని గంటలకు వస్తుంది?
   ఆ విషయం రైలు స్టేషనులో అడిగి తెలుసుకోండి.

V మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : ఆయన మనదేశానికి రెండో రాష్ట్రపతి అనే విషయం మీకందరికీ తెలుసు.

జవాబు : ఆయన మనదేశానికి రెండో రాష్ట్రపతి అనేది మీకందరికీ తెలుసు.

1. రవి మంచి విద్యార్థి అనేవిషయం అందరికీ తెలుసు.
2. సరళకు తెలుగు బాగా తెలుసు అనేవిషయం ఎవరికీ తెలియదు.
3. రాము నాకోసం మా ఇంటికి వచ్చాడు అనే విషయం నిజం.
4. రామచంద్రరావు మంచివాడుకాదు అనేవిషయం నేను ఒప్పుకోను.

VI మాదిరిలో చూపినట్లు వేరుచేసి రాయండి :

A మాదిరి : ఒక్క భారతదేశంలోనేగాదు, ప్రపంచం అంతటా ఆయన గొప్ప వ్యక్తిగా పేరుపొందారు.

జవాబు : భారతదేశంలో ఆయన గొప్పవ్యక్తిగా పేరుపొందారు. అంతేకాదు. ప్రపంచం అంతటా గొప్పవ్యక్తిగా పేరుపొందారు.

1. ఒక్క తెలుగు పుస్తకాలేకాదు, రవి ఇంగ్లీషు పుస్తకాలు, హిందీ పుస్తకాలుకూడా చదువుతాడు.
2. ఒక్క టెన్నిసేకాదు. ప్రసాద్ క్రికెట్ కూడా బాగా ఆడతాడు.
3. ఒక్క భారతదేశంలోనేగాదు, ప్రపంచం అంతటా జనాభా పెరుగుతున్నది.

B మాదిరి : పుస్తకాలు చదవటమేకాదు, ఆటలు కూడా ఆడాలి.

జవాబు: పుస్తకాలు చదవాలి.

అంతేకాదు. ఆటలుకూడా ఆడాలి.

1. వేళకు బడికి వెళ్లటమేకాదు, పాఠాలు గూడా బాగా చదవాలి.

2. రామ్‌లాల్ తాను తినటమేకాదు, అందరికీ పెట్టాడు.

3. నదులు తాగటానికి నీళ్లు ఇవ్వటమేకాదు, వ్యవసాయానికి కూడా ఉపయోగిస్తాయి.

VII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

"अहिंसा परम धर्म है। सर्व भूतों से प्रेम करना चाहिए। हमेशा सच बोलना चाहिए। धर्म के मार्ग पर चलना चाहिए।" ये भगवान बुध्द के वाक्य हैं। भगवान बुध्द का नाम सबलोग जानते हैं। वे अपने सर्वस्व का त्याग कर तपस्या के लिए जंगल में गये थे। रास्ते में वे अनेकों महापुरुषों से मिले। उन लोगों से उन्हें ज्ञान प्राप्त हुआ। लेकिन बोधि वृक्ष के नीचे ही उन्हें दिव्य ज्ञान मिला। बाद में उन्होंने अपने धर्म का प्रचार किया। यही आगे चलकर बौध्द धर्म नाम से प्रसिध्द हुआ।

14. మిత్రద్రోహం

పూర్వం విజయపాలుడు అనే రాజకుమారుడు ఉండేవాడు. ఒకరోజు అతను వేటకు అడవికి వెళ్లాడు. కొంతసేపు వేటాడిన తర్వాత అతనికి ఒక అడవి పంది కనిపించింది. దాన్ని వెంబడించాడు విజయపాలుడు. కొంతదూరం వెళ్లిన తర్వాత అది ఏ పొదచాటుకోపోయి మళ్లీ కనిపించలేదు.

ఇంతలో ఒక పులి భయంకరంగా గాండ్రిస్తూ విజయపాలుడిమీదకు వచ్చింది. ఎటూ తప్పించుకోటానికి వీలులేక విజయపాలుడు ఒక చెట్టెక్కాడు. చెట్టుమీద అతనికి ఇంకొక అపద ఎదురైంది. ఒక ఎలుగుబంటు ఆ చెట్టుమీద ఉన్నది. రాజకుమారుడి పని 'అటు చూస్తే నుయ్యి ఇటు చూస్తే గొయ్యి' అన్నట్లు అయింది.

అప్పుడు ఎలుగుబంటు, "రాజకుమారా! నీకు నేను అపకారం చెయ్యను. ఆ పులి వెళ్లిపోయేదాకా నిర్భయంగా ఇక్కడే ఉండు" అని రాజకుమారుణ్ణి చేరదీసింది.

ఎప్పటికైనా రాజకుమారుడు కిందికి దిగివస్తాడు అని పులి ఎదురుచూడటం మొదలుపెట్టింది.

చాలా అలిసిపోయి ఉన్న రాజకుమారుడికి నిద్రరావటం గమనించి, ఎలుగుబంటు "రాజకుమారా! వచ్చి నా తొడమీద తలపెట్టుకొని నిద్రపో. నేను నిన్ను జాగ్రత్తగా పట్టుకొని కింద పడకుండా కాపాడుతుంటాను." అన్నది. విజయపాలుడు అట్లాగే చేశాడు.

అప్పుడు చెట్టుకింద ఉన్న పులి ఎలుగుబంటుతో, "మిత్రమా! మనం ఇద్దరం అడవి జంతువులం. మనకు శత్రువులైన మనుషులను నమ్మవచ్చునా? అతణ్ణి కిందికి నెట్టు. మనం ఇద్దరం అతణ్ణి చంపి హాయిగా తినేద్దాం." అన్నది.

కాని ఎలుగుబంటు అందుకు ఒప్పుకోలేదు.

ఇంతలో రాజకుమారుడు నిద్రలేచాడు. అప్పుడు ఎలుగుబంటు, రాజకుమారా! కొంచెంసేపు నేను గూడా నిద్రపోతాను. జాగ్రత్తగా చూస్తూ ఉండు!" అని తను కూడా నిద్రపోయింది.

అప్పుడు పులి విజయపాలుడితో ఇట్లా అన్నది. "రాజకుమారా! నేను ఇక్కడి నించి వెళ్లిన తర్వాత ఈ ఎలుగుబంటు నిన్ను చంపి తింటుంది. అందుకోసమే ఇప్పుడు మంచిగా నటిస్తున్నది. ఆ క్రూరమృగాన్ని కిందికి నెట్టావంటే దాన్ని తిని నా దారిన నేను పోతాను.



దుర్మార్గుడైన విజయపాలుడు పులిమాటలు నమ్మి తనకు మేలు చేసిన ఆ ఎలుగుబంటును కిందికి నెట్టాడు. కాని ఆ ఎలుగుబంటు చెట్టుకొమ్మలను పట్టుకొని, తనను తాను కాపాడుకొని "దుర్మార్గుడా! నిన్ను నమ్మి నిద్రపోతున్న నన్ను కిందికి నెట్టావా? నీకు అపకారం చెయ్యను అని మాట ఇచ్చాను కాబట్టి నిన్ను చంపను. పేరు గూడా మరచి పోయి ఈ అడవిలో పిచ్చివాడిలా తిరుగుతూ ఉండు!" అని శాపం పెట్టింది.

ఆ శాపంవల్ల రాజకుమారుడు పిచ్చివాడై అడవిలో తిరుగుతూ ఉండిపోయాడు.

కొత్త మాటలు :

అడవిపంది	ఎలుగుబంటు
వెంబడించటం	చేరదీయటం
పొద	ఎదురుచూడటం
చాటు	అలసిపోవటం
గాండ్రించటం	తొడ
తప్పించుకొనటం	మరచిపోవటం
ఆపద	పిచ్చివాడు

I జవాబులు రాయండి :

1. పులి వచ్చినప్పుడు విజయపాలుడు ఏంచేశాడు ?
2. "చెట్టుమీద అతనికి ఇంకొక అపద ఎదురైంది" ఏమి అపద ?
3. పులి ఎలుగుబంటుతో ఏమన్నది?

4. రాజకుమారుడు నిద్రలేచింతర్వాత ఎలుగుబంటు ఏంచేసింది ?

5. ఎలుగుబంటు ఏమని శాపం పెట్టింది ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. రాజకుమారుడి ——— అటుచూస్తే ——— ఇటుచూస్తే అన్నట్లు అయింది.

2. ఆ ఎలుగుబంటు చెట్టు ——— పట్టుకొని తనసుతాను ———.

3. ఆ శాపం వల్ల రాజకుమారుడు ——— అడవిలో తిరుగుతూ ఉండి పోయాడు.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

ఇంతలో

చేరదీయటం

కాపాడటం

మాట ఇవ్వటం

IV అభ్యాసం చెయ్యండి :

రఘు పది సంవత్సరాల్రకితం ఢిల్లీలో ఉండేవాడు.

కమల పది సంవత్సరాల క్రితం ఢిల్లీలో ఉండేది.

నువ్వు పది సంవత్సరాల క్రితం ఢిల్లీలో ఉండేవాడివి.

మీరు పది సంవత్సరాల క్రితం ఢిల్లీలో ఉండేవాళ్లు.

నేను పది సంవత్సరాల క్రితం ఢిల్లీలో ఉండేవాడ్ని.

మేం పది సంవత్సరాల క్రితం ఢిల్లీలో ఉండేవాళ్లం.

మనం పది సంవత్సరాల క్రితం ఢిల్లీలో ఉండేవాళ్లం.

చదువు, నివసించు అనే క్రియలు ఉపయోగించి పై వాక్యాలు రాయండి.

V కింది వాక్యాల నిర్మాణాన్ని అభ్యాసం చెయ్యండి :

1. విజయపాలుడు నెట్టాడు.
దుర్మార్గుడైన విజయపాలుడు నెట్టాడు.
దుర్మార్గుడైన విజయపాలుడు ఎలుగుబంటును నెట్టాడు.
దుర్మార్గుడైన విజయపాలుడు ఆ ఎలుగుబంటును నెట్టాడు.
దుర్మార్గుడైన విజయపాలుడు ఆ ఎలుగుబంటును కిందికి నెట్టాడు.
దుర్మార్గుడైన విజయపాలుడు మేలుచేసిన ఆ ఎలుగుబంటును కిందికి నెట్టాడు.
దుర్మార్గుడైన విజయపాలుడు తనకు మేలుచేసిన ఆ ఎలుగుబంటును కిందికి నెట్టాడు.

2. అబ్బాయి ఇచ్చాడు.
వచ్చిన అబ్బాయి ఇచ్చాడు.
నాతో వచ్చిన అబ్బాయి ఇచ్చాడు.
నాతో వచ్చిన అబ్బాయి పుస్తకం ఇచ్చాడు.
నాతో వచ్చిన అబ్బాయి తానుకొన్న పుస్తకం ఇచ్చాడు.
నాతో వచ్చిన అబ్బాయి తానుకొన్న తెలుగు పుస్తకం ఇచ్చాడు.

VI మాదిరి వాక్యాలలో 'అటుచూస్తే నుయ్యి ఇటుచూస్తే గొయ్యి' అనే సామెత వాడబడింది. దాని ఉపయోగాన్ని అభ్యాసంచేసి కింది వాక్యాలలో ఈ సామెతను ఉపయోగించండి :

మాదిరి : విజయపాలుడ్ని పులి వెంబడించింది.
విజయపాలుడు చెట్టెక్కాడు.
చెట్టుమీద ఎలుగుబంటు ఉంది.
చెట్టుకింద పులి ఉంది.
విజయపాలుడి పని అటుచూస్తే నుయ్యి ఇటుచూస్తే గొయ్యి అన్నట్లు అయింది.

1. హరనాథ్ ఇంటిలెక్కలు చెయ్యలేదు.
బడికి వెళ్తే మాష్టరుగారు తిట్టారు.
బడికి వెళ్లకపోతే నాన్నగారు కోప్పడతారు.
హరనాథ్ పని ——————

2. పోలీసులను చూసి దొంగ పారిపోయి వీళ్ల ఇంట్లో దూరాడు.
వీళ్ల కుక్క భౌభౌ మన్నది.
లోపలికి వస్తే కుక్క కరుస్తుంది.
బైటికి వెళ్తే పోలీసులు పట్టుకుంటారు.
ఆ దొంగపని ——————

'అటుచూస్తే నుయ్యి ఇటుచూస్తే గొయ్యి' అనే సామెత ఉపయోగించి రెండు వాక్యాలు రాయండి :

VII 'మిత్రద్రోహం' కథను 20 వాక్యాలలో రాయండి :
10]

VIII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

गाँधीजी अपने मन और शरीर को हमेशा साफ रखते थे। अगर कहीं गंदगी देखते हैं तो उसे वे दूर करने का प्रयत्न करते। सन् १९०१ में गाँधीजी दक्षिण आफ्रिका से लौटे। उसी वर्ष कलकत्ता में कांग्रेस का अधिवेषन हुआ जिसमें वे पहलीबार गये। जहाँ पर अधिवेषन चल रहा था वहाँ सब ओर कूड़ा-करकट था। किसी ने उस पर ध्यान नहीं दिया था। तब गाँधीजी स्वयं अपने हाथों से उस सब को साफ करने लगे। यह देखकर सब लोग आश्चर्य चकित हो गये। गाँधीजी हर काम करके दिखाते थे। गाँधीजी का यह आदर्श सब को मान्य है।

15. తెలుగువారు

తెలుగువారిని ఆంధ్రులు అని కూడా అంటారు. ఆంధ్రజాతి చాలా ప్రాచీన మైనది. క్రీస్తుపూర్వం వెయ్యి సంవత్సరాలనాటి ఐతరేయ బ్రాహ్మణంలోనే ఆంధ్రుల గురించి పేర్కొనబడింది.

మెగస్తనీస్ అనే గ్రీకు రాయబారి ఆంధ్రుల గురించి రాశాడు. అతను మౌర్యుల కాలం నాటివాడు. భారతదేశంలో మౌర్యుల తర్వాత చెప్పుకోదగినవారు ఆంధ్రులే అని అయన పేర్కొన్నాడు. ఆ రోజులలో ఆంధ్రదేశంలో 30 నగరాలు ఉండేవట! అందులో ధాన్యకటకం ఒకటి.

తెలుగు భాష మధురమైన భాష అని పాశ్చాత్యులచేత గూడా పేరు పొందినది. ఈ భాషలో ఉన్న మాధుర్య గుణానికి మెచ్చుకొని వారు తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని కీర్తించారు. ఏ భాషనుంచైనా పదాలను యథాతథంగా గ్రహించి వాడుకోటం తెలుగు భాషకు ఉన్న ముఖ్యమైన గుణం. కన్నడిగుడైన కృష్ణదేవరాయలు 'దేశభాషలందు తెలుగు లెస్స' అని కీర్తించి తెలుగులోనే కావ్యాలు రచించాడు.

తెలుగు ద్రావిడ భాషా కుటుంబానికి చెందినది. సంస్కృతంనుంచి ఇది ఎన్నో పదాలను గ్రహించింది. ఈవిధంగా అర్య ద్రావిడ సంస్కృతులకు తెలుగు ఒక సమన్వయాన్ని సాధించింది. ఆంధ్రదేశం అర్య ద్రావిడ ప్రాంతాలకు మధ్యన ఉన్నది. అందువల్లనే ఆ రెండు సంస్కృతులు ఆంధ్రులలో చక్కగా సంగమించాయి.

క్రీస్తుకు పూర్వమే ఆంధ్రులు రోము మొదలైన విదేశనగరాలతో వర్తకం చేస్తూ ఉండేవారు. ప్రాచీనకాలంలో తూర్పుతీరాన ఎన్నో ఓడరేవు నగరాలు ఉండేవి. మోటుపల్లి అనే నగరం వీటిలో ముఖ్యమైనది. దేశదేశాలనుంచి నౌకలు వచ్చి వర్తక వ్యాపారాలు సాగిస్తూ ఉండేవి.

లలిత కళలలో కూడా ఆంధ్రులు సిద్ధహస్తులే. అమరావతి, నాగార్జునకొండ శిల్పాలు, వరంగల్లులో ఉన్న వెయ్యి స్తంభాల మండపం, లేపాక్షిలో ఉన్న నంది ఇందుకు

చిహ్నాలు. కూచిపూడి నాట్యం తెలుగువారి నాట్యకళకు నిదర్శనం. త్యాగరాజు కీర్తనలు కర్ణాటక సంగీతానికే ప్రాణం.



త్యాగరాజు

స్వాతంత్ర్య సమరంలో గూడా ఆంధ్రులపాత్ర ప్రశస్తమైనది. ఈనాడు ఆంధ్రులు అన్నిరంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ భారతదేశ పురోభివృద్ధికి పాటుపడుతున్నారు. కృష్ణా, గోదావరీ నదులవల్ల ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా ప్రసిద్ధికెక్కింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించి ఇతర రాష్ట్రాలకు గూడా ఎగుమతి చేస్తున్నది. పారిశ్రామిక రంగంలో కూడా ఆంధ్రులు ముందంజ వేస్తున్నారు. విశాఖపట్టణంలో ఉన్న నౌకానిర్మాణ కేంద్రంలో సంవత్సరానికి సుమారు తొమ్మిది ఓడలు నిర్మించబడుతున్నాయి.

విద్యారంగంలో కూడా తెలుగువారు ఉత్సాహంతో ముందుకు పోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు మూడు విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఇంకా నాలుగు విశ్వవిద్యాలయాలు స్థాపించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఒక సాంకేతిక విశ్వవిద్యాలయం ఉన్నాయి. ఎనిమిది వైద్యకళాశాలలు, ఏడు ఇంజనీరింగు కళాశాలలు ఉన్నాయి.

కొత్తమాటలు :

పేర్కొనటం	సమన్వయం
రాయబారి	వర్తకం
యథాతథంగా	సిద్ధహస్తులు
గ్రహించటం	చిహ్నం

ప్రశస్తం

I జవాబులు రాయండి :

1. ఆంధ్రుల గురించి పేర్కొన్న గ్రంథం ఏమిటి ?
2. మెగస్తనీస్ ఆంధ్రుల గురించి ఏమని రాశాడు ?

3. లలిత కళలలో ఆంధ్రులు సిద్ధహస్తులు అనటానికి నిదర్శనాలేమిటి ?

4. తెలుగుభాషకు ఉన్న ముఖ్యమైన గుణం ఏది ?

5. కృష్ణదేవరాయలు ఏంచేశాడు ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి ?

1. తెలుగువారిని ——— అని గూడా అంటారు.

2. మెగస్తనీస్ అనే గ్రీకు ——— ఆంధ్రుల గురించి రాశాడు.

3. ప్రాచీనకాలంలో తూర్పుతీరాన ఎన్నో ——— నగరాలు ఉండేవి.

4. తెలుగు ——— భాషా కుటుంబానికి చెందినది.

5. ——— నుంచి తెలుగు ఎన్నో పదాలను గ్రహించింది.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

పేరుపొందటం యథాతథంగా స్వయంసమృద్ధి

IV బ్రాకెట్లలో ఇచ్చిన క్రియాపదాలను మాదిరిలో ఉపయోగించినట్లు ఉపయోగించి ఖాళీలను పూర్తిచెయ్యండి :

మాదిరి : భారతదేశంలో మౌర్యుల తర్వాత ——— (చెప్పుకో) వారు ఆంధ్రులే అని ఆయన పేర్కొన్నాడు.

జవాబు : భారతదేశంలో మౌర్యుల తర్వాత <u>చెప్పుకోదగిన</u> వారు ఆంధ్రులే అని ఆయన పేర్కొన్నాడు.

1. హైదరాబాదులో ——— (చూడు) ప్రదేశాలు చాలా ఉన్నాయి.

2. ఆ కొట్లో ——— (కొను) వస్తువులే లేవు.

3. ఆ హోటల్లో ——— (తిను) పదార్థాలే లేవు.
4. శంకర్ దగ్గర చాలా పుస్తకాలు ఉన్నాయి. అవి అన్నీ ——— (చదువు) పుస్తకాలే.
5. మన ఊరికి వచ్చిన కొత్త సినిమాలో ——— (విను) పాటలే లేవు.

V మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : క్రీస్తుకు పూర్వమే ఆంధ్రులు రోమను మొదలైన దేశాలతో వర్తకం చేసేవారు.

జవాబు : క్రీస్తుకు పూర్వమే ఆంధ్రులు రోమను మొదలైన దేశాలతో వర్తకం చేస్తూ ఉండేవారు.

1. విజయనగర సామ్రాజ్యాన్ని పూర్వం కృష్ణదేవరాయలు పాలించేవాడు.
2. క్రిందటి సంవత్సరం మా ఇంటికి ఒక ముసలమ్మ వచ్చేది.
3. పది సంవత్సరాల క్రితం నేను వ్యాపారం చేసేవాణ్ని.
4. క్రిందటి సంవత్సరం మేం ఆలస్యంగా బడికి వెళ్లేవాళ్లం.
5. మనం బడికి వెళ్లేరోజులలో అల్లరి చేసేవాళ్లం.
6. నువ్వు క్రిందటి సంవత్సరం క్రికెట్ ఆడేవాడివి.
7. మీరు క్రిందటి సంవత్సరం హాకీ ఆడేవాళ్లు.

VI మాదిరిలో చూపినట్లు కింది వాక్యాలను కలిపి రాయండి :

మాదిరి : (అ) తెలుగు ఏ భాషనుంచైనా పదాలను యథాతథంగా గ్రహించి వాడుకుంటుంది.

(ఆ) అది తెలుగుభాషకు ఉన్న ముఖ్యమైన గుణం.

జవాబు : ఏ భాషనుంచైనా పదాలను యథాతథంగా గ్రహించి వాడుకోటం తెలుగుభాషకు ఉన్న ముఖ్యమైన గుణం.

1. (అ) నారాయణ రోజూ నన్ను కలం అడుగుతాడు.
   (ఆ) అది నాకు నచ్చదు.
2. (అ) శంకర్‌లాల్ రోజూ బడికి ఆలస్యంగా వస్తాడు.
   (ఆ) అది మాష్టరుగారికి కోపం తెప్పిస్తుంది.
3. (అ) సరళ రోజూ ఉదయం ఆరుగంటలకు లేస్తుంది.
   (ఆ) అది సరళ అలవాటు.
4. (అ) శేఖర్ నిన్ననే ఊరినించి వచ్చాడు.
   (ఆ) అది నాకిప్పుడే తెలిసింది.
5. (అ) విమలా కమలా పోట్లాడుకున్నారు.
   (ఆ) అది అందరికీ తెలియదు.

VII మీ రాష్ట్రపు ప్రజల గురించి పదివాక్యాలు రాయండి :

VIII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

तेलुगु जनता की प्रिय कथा महाभारत की कथा है। संस्कृत में महर्षि व्यास ने महाभारत लिखा। इसका स्वतंत्र अनुवाद तेलुगु में हुआ है। तेलुगु महा भारत का अनुवाद तीन महान कवियों ने किया है। उनके नाम हैं— नन्नया, तिक्कना, ऍर्रना। तेलुगु में उपलब्ध होनेवाला प्रथम ग्रंथ नन्नया की महाभारत ही है। नन्नया ने दो आरंभिक पर्व और तीसरे पर्व की आधा लिखा है। उनके बाद तिक्कना ने पंद्रह पर्व लिखे हैं। बाद में ऍर्रना ने तीसरे पर्व का बचा भग पूरा किया। यह ग्रंथ इस तरह तीन कवियों द्वारा भिन्न समयों में लिखा गया है।

16. మూగజీవాలు

చదువుకున్న వారు మీరు
అజ్ఞానులమయ్య మేము
మీకు తిండి మా మాంసము
మాకు దండి నేలగడ్డి !

పాలిచ్చిన రోజులలో
పాలింతురు మమ్ము మీరు
ప్రాయమింత మీరినంత
మాబ్రతుకులు మీమెతుకులు !

ఏనుగులను గానుగలకు
పట్టి కట్టినారు మీరు
గడ్డపార లెగుర గాలికి
ఎండుటాకుల గతి ఏమిటి ?

మా చుట్టూ మూగినారు
ఏదో మాటాడినారు
మానవులగు మీ మాటలు
మాకేమో తెలియదాయె !

ఎవరికి చెప్పెదము మాదు
గోడు వినగ నెవరు గలరు ?
జంతువులా అసహాయులు !
మానవులా ? అమ్మబాబో ! !

కొత్త మాటలు :

మూగజీవాలు మీరటం
మాంసం గానుగ
దండి ఎండుటాకు
ప్రాయం గోడు
మూగటం

I సొంత వాక్యాలలో ఉపయోగించండి :

బ్రతుకు మూగటం అమ్మబాబో !

II కింది పదాలకు సమానంగా పాఠంలో ఉపయోగించిన పదాలు రాయండి :

మాంసం మీరినప్పుడు
పాలిస్తారు మూగారు
చెప్తాము

III ఈ పద్యానికి అన్వయం రాయండి :

ఏనుగులను గానుగలకు
పట్టి కట్టినారు మీరు
గడ్డపార లెగుర గాలికి
ఎండుటాకుల గతి ఏమిటి ?

IV కింద పదాలలో సంధిని అభ్యాసం చెయ్యండి :

ఎండు + ఆకు = ఎండుటాకు

పండు + ఆకు = పండుటాకు

సముద్రపు + ఒడ్డు = సముద్రపుటొడ్డు

పోతు + ఈగ = పోతుటీగ

V జంతువులు తమ కష్టాలను ఏమని చెప్పుకుంటున్నాయి ? పది వాక్యాలలో రాయండి :

17. రాణీ రుద్రమదేవి

ఆంధ్రదేశాన్ని పాలించిన రాజవంశాలలో కాకతీయులు ముఖ్యులు. వీరు క్రీస్తుశకం 1000 నుంచి 1323 దాకా పాలించారు. శాతవాహనుల తర్వాత చిన్న చిన్న సామ్రాజ్యాలుగా విడిపోయిన ఆంధ్రదేశం వీరికాలంలో ఒక మహా సామ్రాజ్యంగా పునర్నిర్మించబడింది. తెలుగుదేశం సంగీత సాహిత్యాలలోనూ, శిల్పకళలోనూ వీరికాలంలో ఎంతో గొప్పదనం సాధించింది. వీరి రాజధాని అయిన వరంగల్లులో ఉన్న వెయ్యి స్తంభాల మండపం వీరి శిల్పకళా పోషణకు నిదర్శనం.

ఈ రాజవంశంలో మరొక్క విశేషం ఉన్నది. ఏ రంగంలోనైనా స్త్రీలు పురుషుల కంటె తక్కువవారు కారు అని నిరూపించిన రుద్రమదేవి ఈ వంశంలోనిదే. చిన్నతనం లోనే ఈమె యుద్ధ విద్యలన్నీ నేర్చుకుని వాటిలో ప్రావీణ్యం సంపాయించింది. ఈమె పురుషవేషంలో సభకు వచ్చేదట. సేనాధిపతిగా పెద్ద పెద్ద యుద్ధాలు చేసింది. అటు రణరంగంలోనూ ఇటు రాజనీతిలోనూ పురుషులను మించిపోయింది. స్త్రీ పరిపాలన ఒప్పుకొనని సామంతులను అణిచివేసి సామ్రాజ్యానికి సుస్థిరత్వాన్ని చేకూర్చింది. ప్రజలను కన్నబిడ్డలమాదిరిగా చూసుకున్నది.

రుద్రమదేవి తండ్రి గణపతిదేవ చక్రవర్తి. ఈయనకు కొడుకులు లేరు. అందువల్ల ఈయన తర్వాత రుద్రమదేవి రాణీ అయింది. ఇది కొంతమంది సామంతులకూ, రాజ బంధువులకూ నచ్చలేదు. ఆమెను సింహాసనంనుంచి తొలగించటానికి వాళ్లందరూ కుట్రలు పన్నుతుండేవాళ్లు.

ఒకసారి రుద్రమదేవి నగరానికి కొంచెందూరంలో ఉన్న గుడికి వెళ్లింది. ఆమెవెంట కొద్దిమందే సైనికులు ఉన్నారు. తిరిగి వచ్చేటప్పుడు చీకటిపడింది. ఆ సమయంలో కుట్రదారులు పెద్ద సైన్యంతో ఆమెను ఎదిరించారు. ధైర్యంతో రుద్రమదేవి వాళ్లను ఎదుర్కొన్నది. హోరాహోరీగా యుద్ధం జరిగింది. ఆమెకత్తికి శత్రువుల తలలు బలి

అయిపోయాయి. చివరకు కుట్రదారుల నాయకుడుగూడా మరణించాడు. దానితో శత్రువులందరూ భయపడి పారిపోయారు.



ఈవిధంగా తక్కువ సైన్యంతోనే విజయాన్ని సాధించింది రుద్రమదేవి. తర్వాత ఆమె ఎన్నో యుద్ధాలు చేసింది. అన్ని యుద్ధాలలోనూ విజయం సాధించింది.

స్త్రీలు అబలలుకారు అని నిరూపించిన రుద్రమదేవివంటి వీరనారీమణులు మన భారతదేశంలో ఇంకా ఎందరో ఉన్నారు.

కొత్త మాటలు :

విడిపోవటం	మించిపోవటం
పునర్నిర్మించటం	సామంతులు

అణచివేయటం తొలగించటం

కన్నబిడ్డలు ఎదిరించటం

ఎదుర్కొనటం

I జవాబులు రాయండి :

1. కాకతీయ రాజవంశంలో ఉన్న విశేషం ఏమిటి ?
2. రుద్రమ్మ గుడికి వెళ్లినప్పుడు ఏం జరిగింది ?
3. శత్రువులందరూ భయపడి పారిపోవటానికి కారణం ఏమిటి ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. అటు ———— లోనూ, ఇటు ———— లోనూ ఈమె పురుషులను మించిపోయింది.
2. రుద్రమదేవి ప్రజలను ———— మాదిరిగా చూసుకున్నది.
3. స్త్రీలు ———— కారు అని నిరూపించిన రుద్రమదేవి వంటి———— మన భారతదేశంలో ఇంకా ఎందరో ఉన్నారు.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

కుట్రపన్నటం

హోరాహోరీగా

ఎదిరించటం

IV కింది వాక్యాల నిర్మాణాన్ని అభ్యాసం చెయ్యండి :

అటు రణరంగంలోనూ, ఇటు రాజనీతిలోనూ రుద్రమదేవి పురుషులను మించిపోయింది.

అటు వ్యవసాయరంగానికీ, ఇటు పారిశ్రామికరంగానికీ నాగార్జునసాగర్ ఉపయోగపడుతున్నది.

అటు పెద్దవాళ్లకూ, ఇటు చిన్నవాళ్లకూ ఈమందు ఉపయోగిస్తుంది.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అటు ఉపాధ్యాయుడిగానూ, ఇటు రాజనీతివేత్తగానూ పేరుపొందారు.

V 'ఎందరో', 'ఎన్నో', 'ఎంతో' ———— వీటిలో సరైనదాన్ని ఉపయోగించి ఖాళీలను పూర్తిచెయ్యండి :

మాదిరి : 1. వీరనారీమణులు మనదేశంలో ఇంకా <u>ఎందరో</u> ఉన్నారు.

2. మంచి పుస్తకాలు మన గ్రంథాలయంలో <u>ఎన్నో</u> ఉన్నాయి.

3. పని చెయ్యటానికి సమయం <u>ఎంతో</u> ఉన్నది.

1. నేర్చుకోటానికి విషయాలు ———— ఉన్నాయి.
2. చూడటానికి సినిమాలు ———— ఉన్నాయి.
3. మా బడిలో విద్యార్థులు ———— ఉన్నారు.
4. రమేష్ దగ్గర డబ్బు ———— ఉన్నది.
5. తాజ్‌మహల్ చూడటానికి ప్రజలు ———— వస్తున్నారు.
6. నాదగ్గర ఉన్న పుస్తకం ———— పెద్దది.

7. నేను పుస్తకాలు ——— చదివాను.

8. సీత ——— మంచిది.

VI మాదిరిలో చూపినట్లు కింది వాక్యాలను కలిపి రాయండి :

మాదిరి : (అ) స్త్రీలు అబలలు కారు అని రుద్రమదేవి నిరూపించింది.

(ఆ) అటువంటి వీరనారీమణులు మనదేశంలో ఇంకా ఎందరో ఉన్నారు.

జవాబు : స్త్రీలు అబలలు కారు అని నిరూపించిన రుద్రమదేవివంటి వీర నారీమణులు మనదేశంలో ఇంకా ఎందరో ఉన్నారు.

1. (అ) కాళిదాసు ఎన్నో ఉత్తమగ్రంథాలు రచించాడు.
   (ఆ) అటువంటి కవులు ఇంకా ఎందరో ఉన్నారు.
2. (అ) గాంధీజీ అహింసతో ఆంగ్లేయులవారిని జయించారు.
   (ఆ) అటువంటి మహాత్ములు ఇంకెవ్వరూ లేరు.
3. (అ) కమలకు ఎన్నో విషయాలు తెలుసు.
   (ఆ) అటువంటి తెలివిగలవాళ్లు మన క్లాసులో లేరు.
4. (అ) రవీంద్రనాథ్‌టాగూరు నోబుల్ బహుమతి పొందారు.
   (ఆ) అటువంటి విజ్ఞానులు చాలా తక్కువమంది ఉంటారు.

VII తెలుగులోకి అనువాదం చెయ్యండి :

लाल किला दिल्ली में है। उस में दीवान-ए-खास के दीवार पर लिखा है कि "अगर जमीन पर स्वर्ग कहीं हैं तो यहीं है, यहीं है।" दुनियाँ की अनमोल चीजों से यह किला भरा था। मुगल बादशाह ने १६३८ में लाल पत्थरों से इसका निर्माण आरंभ किया। यह नौ वर्षों में बना है। दीवान-ए-खास के दीवारों और छतों पर सुंदर शीशे लगाये गये हैं। इस के खंबों पर नक्काशी है। यह एक सुंदर निर्माण है।

18. రోదసీ పరిశోధన

1962 డిసెంబరు 5 వ తేదీన రష్యన్లూ, అమెరికన్లూ వాతావరణ పరిశోధనకు పరస్పరం సహకరించాలని నిర్ణయించుకున్నారు. దీని ఫలితంగా ఎన్నో ఉపగ్రహాలను రెండుదేశాలూ ప్రయోగించాయి. భూమిమీద ఉన్న దూరదేశాలకు మధ్య రేడియో ప్రసారాలు సులభగాంనూ, స్పష్టంగానూ చేసుకోటానికి ఒక విచిత్రమైన సాధనం అమెరికన్లు ఉపగ్రహంగా ప్రయోగించారు. దానిని 'మొదటి ఇకో' అంటారు. అది ప్లాస్టిక్‌తో చేసిన పెద్ద బెలూన్. దానికి లోపలా బైటా అల్యూమినియం పూత ఉంటుంది. దాన్ని చిన్నదిగా మడిచి రాకెట్ల సాయంతో పైకి తీసుకుపోయి అక్కడ గాలితో నింపి ఒక పరిధిలో ప్రవేశపెడతారు. అది ఉపగ్రహంలాగ భూమిచుట్టూ తిరుగుతూ, ఒక దేశాన్నించి వెలువడే రేడియో తరంగాలను మరొక దేశంవైపు ప్రతిఫలింపచేస్తుంది. దీని సాయంతో ఒకదేశంలో మనిషి మరొక దేశంలో మనిషితో టెలిఫోన్‌ద్వారా మాట్లాడవచ్చు.

1962 జూలై 10వ తేదీన అమెరికన్లు 'టెల్-స్టార్' అనే ఉపగ్రహాన్ని ప్రయోగించారు. దీని ప్రయోజనం దేశదేశాల మధ్య టెలివిజన్ సాధ్యం చెయ్యటం. దీనిలో 36 వేల సోలార్‌సెల్సు ఉన్నాయి. ఇవి 19 బ్యాటరీలను విద్యుచ్ఛక్తితో నింపుతుంటాయి. ఇతర యంత్రపరికరాలతోపాటు దీనిలో టెలివిజన్, టెలిఫోన్ పరికరాలు కూడా ఉన్నాయి. ఇది భూమిచుట్టూ తిరుగుతూ టెలివిజన్ చిత్రాలను భూమికి పంపగలదు. ఒక దేశాన్నించి ప్రసారమయ్యే టెలివిజన్ తరంగాలను మరో దేశంమీదికి ప్రసారం చెయ్యగలదు. సామాన్యంగా టెలివిజన్ కొన్నివందల మైళ్లకు మించి ప్రసారం చెయ్యటం అసంభవం. టెల్-స్టార్ సాయంతో అమెరికాలో జరుగుతున్న దృశ్యాన్ని రష్యాలో టెలివిజన్‌ద్వారా చూడవచ్చు.

I జవాబులు రాయండి :

1. అమెరికన్లూ, రష్యన్లూ ఏమని నిర్ణయించుకున్నారు ?
2. 'మొదటి ఇకో' ఎవరు ప్రయోగించారు ?
3. 'టెల్-స్టార్' ప్రయోజనం ఏమిటి ?
4. ఉపగ్రహాలవల్ల మనకు కలిగిన **ఉపయోగాలు** ఏమిటి ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి ?

1. మొదటి ఇకో లోపలా బైటా అల్యూమినియం ——— ఉంటుంది.
2. రాకెట్ల సహాయంతో పైకి తీసుకుపోయి అక్కడ గాలితో ——— ఒక ——— లో ప్రవేశపెడతారు.
3. ఒక దేశాన్నించి వెలువడే——— మరొక దేశంవైపు ప్రతిఫలింపజేస్తుంది.
4. సామాన్యంగా టెలివిజన్ కొన్ని వందలమైళ్లకు మించి———చెయ్యటం అసంభవం.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

ఉపగ్రహం సాధ్యంచెయ్యటం కలలుకనటం

IV మాదిరిలో చూపినట్లు కింది వాక్యాలను వేరుచేసి రాయండి :

మాదిరి : దానికి లోపలా బైటా అల్యూమినియం పూత ఉంటుంది.

జవాబు : దానికి లోపల అల్యూమినియం పూత ఉంటుంది.
దానికి బైట అల్యూమినియం పూత ఉంటుంది.

1. రవీ, కమలా నిన్న సినిమాకు వెళ్లారు.
2. మాష్టరుగారూ, రమేషూ, విమలా, విజయా నిన్న వచ్చారు.
3. శ్యామల బజారుకువెళ్లి కలమూ, పుస్తకాలూ, కాయితాలూ కొన్నది.
4. రేడియో ప్రసారాలు సులభంగానూ, స్పష్టంగానూ చేసుకోవటానికి ఒక విచిత్రమైన సాధనం అమెరికన్లు ప్రయోగించారు.
5. మనకు ఇదివరకు తెలియనివీ, ఊహామాత్రంగానే తెలిసినవీ ఉపగ్రహాలు మనకు స్పష్టం చేశాయి.

V మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : దీని ప్రయోజనం దేశదేశాలమధ్య టెలివిజన్ సాధ్యం చెయ్యటం.
జవాబు : దేశదేశాలమధ్య టెలివిజన్ సాధ్యం చెయ్యటం దీని ప్రయోజనం.

1. నీపని బాగా చదవటం.
2. ఈ పుస్తకం ఉపయోగం మనకు విజ్ఞానాన్ని ఇవ్వటం.
3. నాగార్జునసాగర్ ప్రయోజనం వ్యవసాయరంగానికీ, పారిశ్రామిక రంగానికీ ఉపయోగపడటం.
4. మనకర్తవ్యం జాతిసమైక్యతను కాపాడుకోటం.
5. నీపని లోపలికి ఎవ్వరూ రాకుండా చూడటం.

VI మాదిరిలో చూపినట్లు కింది వాక్యాలను పూర్తిచెయ్యండి :

మాదిరి : (1) టెలివిజన్ సాధ్యం అయింది.

టెల్‌స్టార్ ______________

జవాబు: టెల్‌స్టార్ టెలివిజన్ సాధ్యంచేసింది.

మాదిరి: (2) రవి గొప్పవాడు అయినాడు.
వాళ్ల నాన్నగారు ——————

జవాబు: వాళ్ల నాన్నగారు రవిని గొప్పవాణ్ని చేశారు.

1. శంకర్ పిచ్చివాడు అయినాడు.
   ప్రజలు ——————
2. ఇదివరకు అసంభవం అనుకున్నవి ఎన్నో సంభవం అయినాయి.
   ఉపగ్రహాలు ——————
3. ఈ బల్ల చాలా పెద్దది అయింది.
   వడ్రంగి ——————
4. నాదగ్గర ఉన్న కలం పాడు అయింది.
   కమల ——————
5. ఉత్సవానికి ఏనుగు తయారు అయింది.
   మనం ——————

VII తెలుగులోకి అనువాదం చెయ్యండి:

सिनेमा आज के मनोरंजन का प्रमुख साधन है। सब से पहले थामस एडिसन नामक वैज्ञानिक ने इसका आविष्कार किया था। सिनेमा आज एक मुख्य अद्योग भी है। शिक्षा क्षेत्र में भी आजकल इसका बहुत उपयोग हो रहा है। दुर्बोध विषय भी सिनेमा के द्वारा आसानी से समझाये जा सकते हैं। ऐतिहासिक स्थल, वैज्ञानिक विषय आदि चित्रपर द्वारा दिखा कर उनका अच्छा ज्ञान विद्यार्थियों को दिया जा सकता है।

19. కృష్ణుడి చిలిపి పనులు



ఓ యమ్మ నీ కుమారుడు
మా యిండ్లను పాలు పెరుగు మననీడమ్మా !
పోయెద మెచ్చటికైనను
మాయన్నల సురభులాన మంజులవాణీ !

ఆడంజని వీరల పెరు
గోడక నీ సుతుడు త్రాగి ఒక ఇంచుక తా
కోడలి మూతికి పూసిన
కోడలు త్రుచ్చనుచు నత్త కొట్టె లతాంగీ !

వారిల్లు సొచ్చి కడవల
తోరంబగు నెయ్యి త్రాగి తుదినా కడవల్
వీరింట నీసుతుండిడ
వారికి వీరికిని దొడ్డవాడయ్యె సఖీ!

నమ్మి నిదురపోవ నాపట్టిజుట్టు మా
లేగ తోక తోడ లీల గట్టి
వీథులందు తోలె వెలది! నీ కొమరుండు
రాచబిడ్డడైన రవ్వ మేలె?

— ఆంధ్ర మహాభాగవతము (పోతన)

<u>కొత్త మాటలు</u> :

చిలిపి	ముచ్చు
మను	సొచ్చు
ఎచ్చట	కడవ
సురభులు	ఇడు
ఆన	దొడ్డ
చను	వాడు
సుతుడు	పట్టి
ఇంచుక	లేగ

రాచబిడ్డడు

I జవాబులు రాయండి :

1. అత్త కోడలిని ఎందుకు కొట్టింది ?
2. వారికి వీరికి పోట్లాట ఎందుకు జరిగింది ?

II కింది పదాలకు సమానంగా పాఠంలో ఉపయోగించిన పదాలు రాయండి :

ఇళ్లల్లో తాగి

ఎక్కడికైనా పూస్తే

నిద్రపోతే

III కింది పద్యానికి అన్వయం రాయండి :

ఆడంజని వీరల పెరు
గోడక నీ సుతుడు త్రాగి ఒక ఇంచుక తా
కోడలి మూతికి పూసిన
కోడలు మ్రుచ్చనుచు నత్త కొట్టె లతాంగి!

20. చీమలు

'బెల్టు' ఒక ప్రకృతి పరిశీలకుడు. ఒకనాటి తన అనుభవాన్ని ఆయన ఇలా పేర్కొన్నాడు.

"గండుచీమల శ్రామికదళం ఒకటి ఆయారయాత్రనుండి తిరిగి వస్తున్నది. ఆ చీమలన్నీ నెత్తిమీద బరువులతో ఏటవాలుగా ప్రాకిపోతున్నాయి. అందులో ఒక శ్రామిక చీమకు పట్టుతప్పి కాలుజారింది. కాలుజారి కిందికి దొర్లింది. ఆపైన దానిపై ఒక రాతి ముక్క పడింది. ఎంత గింజుకున్నా అది కదిలిందికాదు. ప్రక్కన ఉన్న శ్రామిక చీమ దానిని ఆదుకోచూసింది. అది దానికి కూడా శక్తికి మించిన పని అయింది. మరి కొన్ని చీమల సాయం తీసుకుంటేనేగాని మిత్రుని ప్రాణాలు దక్కవు. పరిసరాల్లో చీమల జాడ లేదు. ఆపైన ఆ శ్రామిక చీమ ఒక దిశగావెళ్ళి మరికొన్ని చీమలను తోడ్కొని వచ్చింది. అవి కలిసి కట్టుగా ఆ రాతిముక్కను దొర్లించాలనుకున్నాయి. అప్పటికీ అలవికాలేదు. ఆ ప్రయత్నాన్ని మానివేశాయి. తదేకధ్యానంతో రాతివైపు తిరిగి నిలిచాయి. వాటి మీసాలుమాత్రం నిరంతరం కదులుతున్నాయి. ఆ కదలికతో మెరుపులా ఏదో భావం తట్టినట్లు రాతిముక్కను చుట్టుముట్టాయి. బలమైన దవడలతో ఆ రాతిని పిండి పిండి చేశాయి. ఆరకంగా తమ నేస్తాన్ని రక్షించుకున్నాయి."

'వాస్మన్' ఒక కాథలిక్ మతప్రవక్త. చీమలపైన తాను గావించిన ఒక పరిశోధన సారాంశాన్ని ఇలా వివరించాడు :

"రెండు అంతస్తులు గల ఒక గూటిలో ఒక చీమల గుంపును ఉంచాను. పై అంతస్తులో ఆ చీమలు వాటి బిడ్డలు ఉన్నాయి. ఒకనాటి ఉదయాన వాటి బిడ్డలలో కొన్నిటిని క్రింది అంతస్తుకు మార్చాను. ఏమి జరుగుతుందోనని గంటలతరబడి చూశాను. ఎంతకూ క్రింది అంతస్తులోగల బిడ్డల విషయం పైనున్న చీమలు గ్రహించాయికాదు. ఆపైన నేనే స్వయంగా ఒక శ్రామిక చీమను క్రింది అంతస్తులోగల బిడ్డలమధ్య విడిచాను. సంగతి సందర్భాలను గ్రహించిన ఆ శ్రామిక చీమ పై అంతస్తుకు పరుగుతీసింది.

రెప్పపాటులో అసంఖ్యాకంగా శ్రామిక చీమలు క్రింది అంతస్తుకు బారులు తీరాయి. ఒక టొకటిగా బిడ్డలను నోటకరచుకొని పైకి చేరవేయటం ప్రారంభించాయి."

<u>కొత్త మాటలు :</u>

పరిశీలకుడు	దక్కటం
గండు చీమలు	తోడ్కొనిరావటం
శ్రామికదళం	కలిసికట్టు
నెత్తి	అలివి
ఏటవాలు	నిరంతరం
ప్రాకటం	తట్టటం
పట్టు	దవడ
జారటం	నేస్తం
దొర్లటం	మతప్రవక్త
గింజుకోటం	అంతస్తు
అదుకోటం	రెప్పపాటు

బారు

I జవాబులు రాయండి :

1. తమనేస్తాన్ని చీమలు ఎలా రక్షించుకున్నాయి ?
2. శ్రామిక చీమకు పట్టుతప్పి కాలుజారినప్పుడు ఏంజరిగింది ?
3. శ్రామిక చీమ పై అంతస్తుకు పరుగుతీసిన తర్వాత ఏం జరిగింది ?

20. చీమలు

'బెట్లు' ఒక ప్రకృతి పరిశీలకుడు. ఒకనాటి తన అనుభవాన్ని అయన ఇలా పేర్కొన్నాడు.

"గండుచీమల శ్రామికదళం ఒకటి ఆయారయాత్రనుండి తిరిగి వస్తున్నది. ఆ చీమలన్నీ నెత్తిమీద బరువులతో ఏటవాలుగా ప్రాకిపోతున్నాయి. అందులో ఒక శ్రామిక చీమకు పట్టుతప్పి కాలుజారింది. కాలుజారి కిందికి దొర్లింది. ఆపైన దానిపై ఒక రాతి ముక్క పడింది. ఎంత గింజుకున్నా అది కదిలిందికాదు. ప్రక్కన ఉన్న శ్రామిక చీమ దానిని ఆదుకోచూసింది. అది దానికి కూడా శక్తికి మించిన పని అయింది. మరి కొన్ని చీమల సాయం తీసుకుంటేనేగాని మిత్రుని ప్రాణాలు దక్కవు. పరిసరాల్లో చీమల జాడ లేదు. ఆపైన ఆ శ్రామిక చీమ ఒక దిశగావెళ్ళి మరికొన్ని చీమలను తోడ్కొని వచ్చింది. అవి కలిసి కట్టుగా ఆ రాతిముక్కను దొర్లించాలనుకున్నాయి. అప్పటికీ అలవికాలేదు. ఆ ప్రయత్నాన్ని మానివేశాయి. తదేకధ్యానంతో రాతివైపు తిరిగి నిలిచాయి. వాటి మీసాలుమాత్రం నిరంతరం కదులుతున్నాయి. ఆ కదలికతో మెరుపులా ఏదో భావం తట్టినట్లు రాతిముక్కను చుట్టుముట్టాయి. బలమైన దవడలతో ఆ రాతిని పిండి పిండి చేశాయి. ఆరకంగా తమ నేస్తాన్ని రక్షించుకున్నాయి."

'వాస్మన్' ఒక కాథలిక్ మతప్రవక్త. చీమలపైన తాను గావించిన ఒక పరిశోధన సారాంశాన్ని ఇలా వివరించాడు :

"రెండు అంతస్తులు గల ఒక గూటిలో ఒక చీమల గుంపును ఉంచాను. పై అంతస్తులో ఆ చీమలు వాటి బిడ్డలు ఉన్నాయి. ఒకనాటి ఉదయాన వాటి బిడ్డలలో కొన్నిటిని క్రింది అంతస్తుకు మార్చాను. ఏమి జరుగుతుందోనని గంటలతరబడి చూశాను. ఎంతకూ క్రింది అంతస్తులోగల బిడ్డల విషయం పైనున్న చీమలు గ్రహించాయికాదు. ఆపైన నేనే స్వయంగా ఒక శ్రామిక చీమను క్రింది అంతస్తులోగల బిడ్డలమధ్య విడిచాను. సంగతి సందర్భాలను గ్రహించిన ఆ శ్రామిక చీమ పై అంతస్తుకు పరుగుతీసింది.

II ఖాళీలను పూర్తి చెయ్యండి :

1. గండు చీమల శ్రామికదళం ఒకటి ——— నుండి తిరిగి వస్తున్నది.
2. వాస్మన్ ఒక కాథలిక్ ———
3. రెండతస్తులుగల ఒక ——— ఒక చీమల ——— ను ఉంచాను.
4. ఒక శ్రామిక చీమను క్రింది ——— గల ——— మధ్య పిడిచాను.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

పట్టుతప్పటం అలివికావటం

కలిసి కట్టుగా రెప్పపాటు

IV కింది వాక్యాన్ని మాదిరిలో చూపినట్లు సూచించిన మాటను ఉపయోగించి రాయండి :

ఏమి జరుగుతుందోనని <u>గంటల</u> తరబడి చూశాను.

మాదిరి : వారాలు.

జవాబు : ఏమి జరుగుతుందోనని <u>వారాల</u> తరబడి చూశాను.

1. రోజులు.
2. నెలలు.
3. సంవత్సరాలు.

V మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : గండు చీమల శ్రామికదళం ఒకటి వస్తున్నది.

జవాబు : ఒక గండు చీమల శ్రామికదళం వస్తున్నది.

1. నాదగ్గర కలం ఒకటి ఉన్నది.
2. అక్కడ మనిషి ఒకడు ఉన్నాడు.
3. మా క్లాసులో విద్యార్థిని ఒకతె ఉన్నది.
4. రవి అనే విద్యార్థి ఒకడు పుస్తకాలు కొన్నాడు.
5. ఈ బజారుతో ఇల్లు ఒకటి ఖాళీగా ఉన్నది.

VI మాదిరిలో చూపినట్లు కలిపి రాయండి :

మాదిరి : (అ) 'బెట్లు' ఒక ప్రకృతి పరిశీలకుడు.
(ఆ) ఒకనాటి తన అనుభవాన్ని ఆయన ఇలా పేర్కొన్నాడు.

జవాబు : బెట్లు అనే ఒక ప్రకృతి పరిశీలకుడు ఒకనాటి తన అనుభవాన్ని ఇలా పేర్కొన్నాడు.

1. (అ) సరళ తొమ్మిదోతరగతి విద్యార్థిని.
(ఆ) ఆమెకు ఉత్తమ విద్యార్థిని బహుమానం వచ్చింది.

2. (అ) పోతన ఒక తెలుగు కవి.
(ఆ) ఆయన భాగవతం రాశాడు.

3. (అ) రవి తెలుగు విద్యార్థి.
(ఆ) అతని దగ్గర ఎన్నో పుస్తకాలు ఉన్నాయి.

4. (అ) రామ్‌లాల్ మా తరగతి విద్యార్థి.
(ఆ) అతన్ని మా నాయకుడిగా ఎన్నుకున్నాము.

VII మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : ఎంతగింజుకున్నా అది కదిలిందికాదు.

జవాబు : ఎంతగింజుకున్నా అది కదలలేదు.

1. ఎన్నిసార్లు ఉత్తరం రాసినా మా స్నేహితుడు సమాధానం రాశాడు కాదు.
2. బిడ్డలవిషయం పైనున్న చీమలు గ్రహించాయి కాదు.
3. రవి మిమ్మల్ని రమ్మని పిలిచాడు. మీరు వెళ్లారు కాదు.
4. రవి నన్ను రమ్మని పిలిచాడుకాదు.

VIII బ్రాకెట్లలో ఇచ్చిన క్రియాపదాలను మాదిరిలో ఉపయోగించినట్లు ఉపయోగించి ఖాళీలను పూర్తిచెయ్యండి :

మాదిరి : బిడ్డలను నోట కరచుకొని పైకి ——— (చేరవేయి) ప్రారంభించాయి.

జవాబు : బిడ్డలను నోట కరచుకొని పైకి చేరవేయటం ప్రారంభించాయి.

1. గంట కొట్టగానే బడికి పిల్లలు ——— (రా) మొదలుపెట్టారు.
2. పరీక్షపేపరు ఇవ్వగానే ——— (రాయి) ప్రారంభించాను.
3. తెల్లవారింది. జనం రోడ్డుమీద——— (తిరుగు) మొదలుపెట్టారు.
4. బడి తెరవగానే పాఠాలు ——— (చెప్పు) ప్రారంభించారు.
5. పోలీసులను చూసి దొంగ ——— (పరిగెత్తు) ప్రారంభించాడు.

IX మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : మరికొన్ని చీమలసాయం తీసుకుంటేనేగాని మిత్రుని ప్రాణాలుదక్కవు.

జవాబు : మరికొన్ని చీమలసాయం తీసుకుంటేనే మిత్రునిప్రాణాలు దక్కుతాయి.

1. రవి నన్ను అడుగుతేనేగాని నేను వాడికి పుస్తకం ఇవ్వను.
2. క్లాసులో నిశ్శబ్దంగా వింటేనేగాని మాష్టరుగారు పాఠం చెప్పరు.
3. కషపడి చదివితేనేగాని మనకు మంచి మార్కులు రావు.
4. ప్లాటుఫారం టిక్కెట్టు కొంటేనేగాని ప్లాటుపారం మీదికి వెళ్లనివ్వరు.
5. పెట్రోలు పోసేనేగాని కారు నడవదు.

X తెలుగులోకి అనువాదం చెయ్యండి :

आपने कभी चिपाजी देखा है? वह लोगों को कितना आकर्षित करता है। वह जहाँ भी होता है वहाँ लोग इक्कट्ठे हो जाते हैं। जब लोग उसके पास इक्कट्ठे हो जाते हैं तब उसे बहुत आनंद होता है। वह लोगों के सामने उछल-कूद करता है। वह कई बातों में मनुष्य के समान होता है। वह कपडे पहन सकदा है। बेंच पर बैठकर खा सकता है और पी सकता है। लेकिन एक कमी है। वह मनुष्य की तरह भाषा बोल नहीं सकता। सृष्टि में यह एक अद्भुत प्राणी है।

21. సుమతీ!

కూరిమిగల దినములలో
నేరము లెన్నడును గలుగనేరవు; మరి యా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!

అధరము కదలియు కదులక
మధురము లగు భాషలుడుగి మౌనవ్రతుడౌ
అధికార రోగ పూరిత
బధిరాంధక శవము చూడ పాపము సుమతీ!

ఏరకుమీ కసుగాయలు
దూరకుమీ బంధుజనుల దోసము సుమ్మీ
పారకుమీ రణమందున
మీరకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ!

చీమలు పెట్టిన పుట్టలు
పాముల కిరవైనయట్లు పామరుడు తగన్
హేమంబు కూడ బెట్టిన
భూమీశుల పాలుజేరు భువిలో సుమతీ!

<u>కొత్త మాటలు :</u>

కూరిమి	పారు
నేరము	మీరు
ఎన్నడు	అధరము
విరసంబు	ఇరవు
తోచు	పామరుడు
నిక్కము	హేమంబు
కసుగాయలు	కూడబెట్టు
దూరు	పాలు

I జవాబులు రాయండి :

1. నేరాలు ఎప్పుడు కనిపిస్తాయి?
2. ఎటువంటి వాణ్ణి చూస్తే పాపం?
3. బంగారం రాజులపాలు ఎప్పుడు అవుతుంది ?

II సొంత వాక్యాలలో ఉపయోగించండి :

కూడబెట్టటం మౌనవ్రతం

III కింది పదాలకు సమానంగా పాఠంలో ఉపయోగించిన పదాలను రాయండి :


విరసం ఏరకు

కదిలీకదలకుండా ఇరవైనట్లుగా

IV 'ఏరకుమీ కసుగాయలు' అనే పద్యానికి తాత్పర్యాన్ని రాయండి :

22. గ్రహణం

గ్రహణం అనేమాట వింటేనే ఒకప్పుడు ప్రజలు ఉలిక్కిపడేవారు. తోకచుక్కల లాగానే గ్రహణాలు కూడా యుద్ధాలు, రోగాలు, రాజవంశీయుల మరణాలు వంటివి కలుగనున్నాయని సూచించేవని నమ్మేవారు. మన పూర్వులు రాహు కేతువులనే రాక్షసులు క్షీరసాగర మథనం జరిగినప్పుడు సూర్య చంద్రులు తమకు చేసిన అన్యాయానికి ప్రతిగా వారిని మింగడానికి నిశ్చయించుకొన్న కథను ఈ గ్రహణాలకు కారణంగా చెబుతారు. సూర్యుణ్ణి 'డ్రాగన్లు' తినడానికి పూనుకోవడంవల్ల సూర్యగ్రహణం కలుగుతుందని నమ్మిన




ప్రాచీన చైనీయులు ఆ అపాయం తొలగడానికి గట్టిగా కేకలు వేయడం, ఆకాశంవంకకు బాణాలు వేయడం చేసేవారు.

మరి గ్రహణాలు ఎలా ఏర్పడుతున్నాయి ?


గ్రహణాలు సంభవించడానికి భూమివల్లగాని, చంద్రునివల్లగాని ఏర్పడే పెద్ద ఛాయలే కారణాలు. భూమి, చంద్రుడు రెండూ కూడా అపారదర్శకాలు కనుకనే అవి సూర్యకాంతితో ప్రకాశవంతంగా చేయబడ్డప్పుడు వాటినీడలు సూర్యునికి దూరంగా అంతరిక్షంలో వ్యాపిస్తాయి.

భూమి, చంద్రుడు వీటివల్ల వ్యాపించే ఛాయలలో ఎన్నో భాగాలున్నాయి. పూర్తిగా నీడపడిన భాగాన్ని పూర్ణచ్ఛాయ అంటారు. చంద్రుడు, భూమి కూడా సూర్యుని కంటె చిన్నవి గనుక వాటి పూర్ణచ్ఛాయలు శంకువు ఆకారంలో ఉంటాయి. అంతరిక్షంలో వ్యాపించేకొద్దీ పూర్ణచ్ఛాయా శంకువు చుట్టుకొలత తగ్గి ఒక బిందువుదగ్గర కేంద్రీకృతమవుతుంది. ఈ పూర్ణచ్ఛాయా భాగంలో సూర్యుని వెలుగు పడదు. ఈ పూర్ణచ్ఛాయా




శంకువు చుట్టూ కొద్దిపాటి నీడపడేభాగం ఒకటి ఉంది. ఆ నీడను పరిచ్ఛాయ అంటారు. ఈ పరిచ్ఛాయా భాగంలో సూర్యుని వెలుగు పాక్షికంగా పడవచ్చు.

చంద్రుడు భూమిచుట్టూ దీర్ఘవృత్తంవంటి పథంలో తిరుగుతాడు. ఇలా ఒకమారు తిరగడానికి దాదాపు నెలపడుతుంది. అలా తిరుగుతున్నప్పుడు భూమి చంద్రుని నీడలో ప్రవేశించవచ్చు. అటువంటప్పుడు సూర్యగ్రహణం ఏర్పడుతుంది.



సూర్యగ్రహణం

అలాకాక భూమినీడలో చంద్రుడు ప్రవేశించినప్పుడు చంద్రగ్రహణం సంభవిస్తుంది.



చంద్రగ్రహణం

సూర్యగ్రహణం అమావాస్యనాడుమాత్రమే సంభవిస్తుంది. అప్పుడు చంద్రుడు భూమికీ సూర్యునికీ మధ్య ఉండటం సంభవిస్తుంది. చంద్రగ్రహణం సూర్యచంద్రుల మధ్య భూమి ఉన్నప్పుడు, పూర్ణిమనాడు సంభవిస్తుంది.

భూమి, సూర్యుడు, చంద్రుడు – ఈ మూడు ఒక ఋజురేఖమీద ఉండడం తటస్థించినప్పుడు 'గ్రహణాలు' సంభవిస్తాయని చెప్పవచ్చు.

<u>కొత్తమాటలు :</u>

ఉలిక్కిపడటం	చుట్టుకొలత
తోకచుక్క	కేంద్రీకృతం
ప్రతిగా	నీడ
మింగటం	పరిచ్ఛాయ
పూనుకొనటం	పాక్షికం
కేక	సంభవించటం
అపారదర్శకాలు	ఋజురేఖ
శంకువు	తటస్థించటం

I జవాబులు రాయండి :

1. సూర్యగ్రహణం సంభవించినప్పుడు ప్రాచీనచైనీయులు ఏం చేసేవారు ?
2. పూర్ణచ్ఛాయకూ పరిచ్ఛాయకూ ఉన్నభేదం ఏమిటి ?
3. చంద్రుడు భూమిచుట్టూ తిరగటానికి ఎంతకాలం పడుతుంది ?
4. గ్రహణాలు ఎప్పుడు సంభవిస్తాయి ?

II ఖాళీలను పూర్తి చెయ్యండి ?

1. ———— లాగానే గ్రహణాలు కూడా యుద్ధాలు, రోగాలు వంటివి కలగనున్నాయని నమ్మేవారు.
2. గ్రహణాలు సంభవించటానికి భూమివల్లగాని, చంద్రునివల్లగాని ఏర్పడే పెద్ద ———— లే కారణాలు.

3. పూర్తిగా నీడపడిన భాగాన్ని ——— అంటారు.

4. ఈ పరిచ్ఛాయాభాగంలో సూర్యుని వెలుగు ——— పడవచ్చు.

5. భూమి, చంద్రుడు, సూర్యుడు – ఈ మూడు ఒక ——— మీద ఉండటం తటస్థించినప్పుడు గ్రహణాలు సంభవిస్తాయని చెప్పవచ్చు.

III సొంత వాక్యాలలో ఉపయోగించండి :

దాదాపు   మాత్రమే   సంభవించటం

IV అభ్యాసం చెయ్యండి :

1. అంతరిక్షంలో వ్యాపించేకొద్దీ పూర్ణచ్ఛాయా శంకువు చుట్టుకొలత తగ్గి ఒక బిందువు దగ్గర కేంద్రీకృతమౌతుంది.

2. ఆలోచించేకొద్దీ మంచి మంచి ఆలోచనలు వస్తాయి.

3. పుస్తకాలు చదివేకొద్దీ మనజ్ఞానం అభివృద్ధి చెందుతుంది.

4. గుర్రం వేగంగా పరిగెత్తేకొద్దీ బండివాడు ఇంకా పరిగెత్తిస్తున్నాడు.

V మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : (1) భూమి అలా తిరుగుతున్నప్పుడు చంద్రుని నీడలో ప్రవేశించవచ్చు.

జవాబు : భూమి అలా తిరుగుతున్నది.
అప్పుడు చంద్రుని నీడలో ప్రవేశించవచ్చు.

మాదిరి : (2) భూమి అలా తిరిగినప్పుడు చంద్రుని నీడలో ప్రవేశించింది.

జవాబు : ఆ భూమి అలా తిరిగింది.
అప్పుడు చంద్రుని నీడలో ప్రవేశించింది.

మాదిరి: (3) భూమి అలా తిరిగేటప్పుడు చంద్రుని నీడలో ప్రవేశిస్తుంది.

జవాబు: భూమి అలా తిరుగుతుంది.
అప్పుడు చంద్రుని నీడలో ప్రవేశిస్తుంది.

1. నేను బజారుకు వెళ్తున్నప్పుడు రవి కనిపించాడు.
2. సీత మా ఇంటికి వచ్చినప్పుడు పది గంటలైంది.
3. శ్యామల అన్నం తినేటప్పుడు నేను వాళ్లింటికి వెళ్లాను.
4. శేఖర్ ఈ ఊళ్లో ఉన్నప్పుడు మా ఇంటికి వచ్చేవాడు.
5. మాష్టరుగారు పాఠం చెప్తున్నప్పుడు శ్రద్ధగా వినాలి.
6. క్లాసు జరిగేప్పుడు అల్లరి చెయ్యకూడదు.

VI తెలుగులోకి అనువాదం చెయ్యండి:

आसमान में अगणित तारे हैं। इन तारों में स्वयं प्रकाश देने की शक्ति है। ये अपने प्रकाश को चारों ओर फैला सकते हैं। सब तारे सूरज से बडे हैं। ये सूरज के समान जलनेवाले गोलाकार ग्रह हैं। ये हम से बहुत दूर पर हैं। इसलिए वे हमें चमकते हुए विन्दुओं के समान दिखाई देते हैं। इनमें से कुछ हमारी आँखों को दिखाई नहीं देते, उनको दूरबीन से ही देखा जा सकता है।

23. వేమన



ఆత్మశుద్ధిలేని ఆచారమదియేల ?
భాండశుద్ధిలేని పాకమేల ?
చిత్తశుద్ధిలేని శివపూజలేలరా ?
విశ్వదాభిరామ ! వినురవేమ !

వేరుపురుగు చేరి వృక్షంబు జెరచును
చీడపురుగు చేరి చెట్టు జెరచు
కుత్సితుండు చేరి గుణవంతు జెరచురా
విశ్వదాభిరామ ! వినురవేమ !

ఇనుము విరిగెనేని ఇనుమారు మున్మారు
కాల్చి యతుక వచ్చు క్రమముగాను
మనసు విరిగెనేని మరి చేర్చరాదయా
విశ్వదాభిరామ ! వినురవేమ !

చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ,
కంటిలోని నలుసు, కాలిముల్లు,
ఇంటిలోని పోరు ఇంతింత కాదయా
విశ్వదాభిరామ ! వినురవేమ !

కొత్త మాటలు :

భాండశుద్ధి	కుత్సితుడు
పాకం	ఇనుమారు
చిత్తశుద్ధి	మున్మారు
వేరుపురుగు	జోరీగ
చెరచు	పోరు

I జవాబులు రాయండి :

కుత్సితుడు గుణవంతుణ్ణి ఏవిధంగా చెడగొడతాడు ?

II కింది పదాలకు సమానంగా పాఠంలో ఉపయోగించిన పదాలు రాయండి :

వృక్షం చెప్పులో ఉన్నరాయి

చెరుస్తుందిరా! ఇంట్లో

III మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : ఆత్మశుద్ధి ఉన్న ఆచారం.
జవాబు : ఆత్మశుద్ధి లేని ఆచారం.

1. డబ్బులు ఉన్న సంచీ.
2. తెలుగుపుస్తకాలు ఉన్న గ్రంథాలయం.
3. టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు.
4. పుస్తకాలు ఉన్న విద్యార్థులు.
5. ఈ పుస్తకంలో ఉన్న పాఠాలు.

24. నాటకం

పాత్రలు :

ప్రసాద్ కుమార్ జైకిషన్ హీరాలాల్ మీనా ఉష	తొమ్మిదో తరగతి విద్యార్థులు

ప్రదేశం : బడి ఆవరణ

(ప్రసాద్, కుమార్, జైకిషన్, హీరాలాల్, మీనా, ఉష తొమ్మిదో తరగతి విద్యార్థులు. అందరూ తెలుగు నేర్చుకుంటున్నారు. వీళ్లల్లో[5] ఉష. జైకిషన్, కుమార్ తెలుగు భాషావాతావరణ శిబిరంలో పాల్గొనటానికి వెళ్లారు. బడికి ఇంకా సమయం కాలేదు. తెర తీసిన తర్వాత ప్రసాద్ హీరాలాల్ మాట్లాడు కుంటూ ప్రవేశిస్తారు.)

ప్రసాద్ : ఏరా, హీరా! మన జైకిషన్ వాళ్లు ఆంధ్రప్రదేశ్ నుంచి ఇవ్వాళే గదా రావాల్సింది!

హీరారాల్ : అవునురా! వచ్చారా ?

ప్రసాద్ : ఇంకా వచ్చినట్లు లేదు. నేను బడికి వచ్చేటప్పుడు జైకిషన్ వాళ్ల ఇంటికి గూడా వెళ్లి వచ్చాను. వాళ్ల నాన్నగారిని అడిగాను. జైకిషన్ వచ్చాడా అని. "ఇంకా రాలేదయ్యా!" అన్నారు.

హీరాలాల్ : మన బడి నించి ఇంకా మీనా, కుమార్ గూడా వెళ్లారు గదా !

ప్రసాద్ : అవును. వస్తే అందరూ ఒకేసారి వస్తారు. బహుశ ఇవ్వాళ వస్తారేమో !

హీరాలాల్ : కాంపు ఎట్లా జరిగిందో!

ప్రసాద్ : బాగానే జరిగిందట. పేపర్లో వేశారు గదా! సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారట.

మీనా : (ప్రవేశించి) ఏం ప్రసాద్! హీరాలాల్‌కు ఏవో న్యూస్‌పేపరు వార్తలు చెప్తున్నావు!

హీరాలాల్ : ఏం మీనా! ఉషావాళ్లు వచ్చారేమో తెలుసా ?

మీనా : ఉష రాత్రే వచ్చింది.

హీరాలాల్ : మరి తక్కిన వాళ్లు?

మీనా : అందరూ వచ్చారు.

హీరాలాల్ : మరి జైకిషన్ రాలేదట.

మీనా : ఎందుకు రాలేదు! అంతా కలిసే వచ్చారు గదా! మాష్టరు గారూ, ఉషా, జైకిషనూ, కుమారూ రాత్రి పది గంటలకు వచ్చారు. ఉదయమే ఉష మా ఇంటికి వచ్చింది.

హీరా : కాంపు బాగా జరిగిందటనా ?

మీనా : చాలా బాగా జరిగిందట. 250 మంది పిల్లలు వచ్చారట. 25 మంది మాష్టర్లు వచ్చారట. ఆటలూ, పాటలూ, నాటకాలూ, డాన్సు కార్యక్రమాలూ బ్రహ్మాండంగా ఉన్నాయట.

(ఇంతలో ఒక కొత్త వ్యక్తి ప్రవేశించాడు. సిక్కులాగా తలపాగా, చేతిలో ఒక సంచీ, చిన్న చేతికర్ర ఉన్నాయి.)

కొత్తవ్యక్తి : మంచి పిల్లలు! అబ్బాయిలూ! మీ కందరికీ జ్యోతిష్యం చెప్తాను. మీ పరీక్షలను గురించి చెప్తాను. మీ భవిష్యత్తు గురించి చెప్తాను.

హీరా : ఎవరండీ మీరు? తెలుగు మాట్లాడుతున్నారే!

కొత్తవ్యక్తి : మమ్మల్ని రామదేవసింగ్ అంటారు. హిమాలయ పర్వతాలలో గురువులను సేవించి జ్యోతిష్య విద్య నేర్చుకున్నాం. కావాలంటే చూడండి. మీ అందరి పేర్లు చెప్తాను! నీ పేరు హీరాలాల్! అతను ప్రసాద్, ఆ అమ్మాయి మీనా. మా తపశ్శక్తి వల్ల మేం అన్ని భాషలూ మాట్లాడగలం గూడా!

ప్రసాద్ : హీరా! అతన్ని వెళ్లనీ మనకెందుకు ?

రామదేవ సింగ్ : మేం వెళ్లం. మీకు జ్యోతిష్యం చెప్పాల్సిందే. దేవి ఆజ్ఞ. కావాలంటే ఇంకా పరీక్ష చేసుకోండి. మీ తల్లిదండ్రుల పేర్లు గూడా చెప్పగలను. ఏయ్ అమ్మాయ్! మీ నాన్నగారి పేరు శంకర్‌దయాల్ శర్మ. మీ అమ్మగారి పేరు లోచనా.

మీనా : అరె! సరిగ్గా చెప్పాడే!

ప్రసాద్ : అయితే మేం ఏంచదువుతున్నామో చెప్పు చూద్దాం.

రామదేవ॥ ఆ చెప్తాను. (కళ్లు మూసుకోని) మీరంతా తొమ్మిదో తరగతి చదువుతున్నారు. మీరు తెలుగు గూడా నేర్చుకుంటున్నారు. మీ తెలుగు మాష్టరు గారి పేరు బహదూర్ శర్మ.

హీరా॥ కరెక్టుగా చెప్తున్నాడురా!

ప్రసాద్ : ఈ విషయాలన్నీ ఎక్కడో తెలుసుకోని వచ్చి ఉంటాడు.

రామదేవ॥ అబ్బాయ్! నువ్వు పొరపాటు పడుతున్నావు. కావాలంటే ఇంకా చెప్తాను. మీరంతా జైకిషన్, కుమార్, ఉష అనే వాళ్లకోసం ఎదురు చూస్తున్నారు. వాళ్లు ముగ్గురూ తెలుగు భాషావాతావరణ శిబిరానికి వెళ్లారు.

ప్రసాద్ : అది ఎక్కడ జరిగిందో చెప్పగలవా ?

రామదేవ॥ ఓ! అది ఆంధ్రప్రదేశ్‌లో జరిగింది.

మీనా : ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఊళ్లో జరిగింది ?

రామదేవ॥ గుంటూరు అనే పట్టణంలో జరిగింది.

హీరా॥ అందులో ఎంతమంది పిల్లలు పాల్గొన్నారు?

రామదేవ॥ 250 మంది పాల్గొన్నారు. మీరంతా వచ్చే సంవత్సరం కాంపులో పాల్గొనబోతున్నారు. ఉపన్యాసాలు, నాటకాలు, సినిమాలు, ఆటలు, పాటలు ఎంతో ఆనందంగా పదిరోజులు గడుపుతారు. ఆంధ్రప్రదేశ్ చూసి వస్తారు.

ప్రసాద్ : ఇదంతా వార్తాపత్రికలలో చదివి ఉంటాడురా !

రామదేవ॥ అబ్బాయ్! నీ పేరు ప్రసాద్ గదూ! క్లాసులో నువ్వు తెలివికల కుర్ర వాడివి. అన్ని పరీక్షలలోనూ ఫస్టుమార్కు నీదే. మొన్న జరిగిన తెలుగు పరీక్షలో నీకు 78 మార్కులు వచ్చాయి.

మీనా : హీరాలాల్! చాలా ఆశ్చర్యంగా ఉంది కదూ! అన్ని విషయాలు సరిగ్గా చెప్తున్నాడు.

రామదేవ॥ ఇంకా చెప్తాను. అదుగో చూడండి. ఒక అమ్మాయి ఈ వైపే వస్తున్నది. (చూపించాడు. అందరూ అటువైపు చూశారు) ఆ అమ్మాయి పేరు ఉష. గుంటూరు కాంపులో మీ రాష్ట్రపు జానపద నృత్యాన్ని ప్రదర్శించింది. ఆ అమ్మాయికి వాళ్లు ఒక మెడల్ ఇచ్చారు.

మీనా : అరె! ఉష నాతో ఈ విషయం చెప్పలేదే!

రామదేవ॥ కావాలంటే అడగండి. వస్తున్నది గదా! (ఉష ప్రవేశించింది)

హీరా॥ రా ఉషా! ఎప్పుడొచ్చావు గుంటూరు నుంచి? కాంపు బాగా జరిగిందా?

ఉష : చాలా బాగా జరిగింది. రాత్రి వచ్చాను.

ప్రసాద్ : జైకిషన్ గూడా వచ్చాడా ఉషా!

రామదేవ॥ అందరూ కలిసే వచ్చారు.

ఉష : ఇతనెవరు ? తెలుగు మాట్లాడుతున్నాడు.

రామదేవ॥ ఒక్క తెలుగేమిటి ? అన్ని భాషలు మాట్లాడగలం! ఏం ఉషా! గుంటూరులో మెడల్ సంపాయించి మీ స్నేహితురాలికి చెప్పలేదెందుకు?

మీనా : అవునే ఉషా! నీకు మెడల్ ఇచ్చారా?

ఉష : ఇచ్చారు మీనా! ఈ విషయం ఇతనికి ఎట్లా తెలిసింది?

రామదేవ॥ నాకు అన్నీ తెలుసమ్మాయి! ఇంకా గుంటూరు కాంపులో ఏమేమి జరిగాయో చెప్పగలను. నేనొక గొప్ప జ్యోతిష్యుణ్ణి. మీ అందరికీ భవిష్యత్తు చెప్పటానికి వచ్చాను.

ప్రసాద్ : అయితే గుంటూరు కాంపును జరిపింది ఎవరో చెప్పు చూద్దాం.

రామదేవ॥ ఓ, చెప్తాను. (కళ్లు మూసుకొని) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజస్.– అంటే కేంద్ర భారతీయ భాషా పీఠం. ఇది మైసూరులో ఉంది. ఈ సంస్థవారు ఈ కాంపును జరిపారు. ఇంకా ఈ సంస్థగురించి చెప్పమంటారా?


ఉష : చెప్పు.

రామదేవ॥ ఈ సంస్థ భారతీయ భాషల అభివృద్ధికోసం ఏర్పడింది. ఈ సంస్థ అధ్వర్యాన నాలుగు ప్రాంతీయ భాషా కేంద్రాలు ఉన్నాయి. మైసూరులో దక్షిణ ప్రాంత భాషా కేంద్రం ఉంది. అక్కడ తెలుగు నేర్పుతారు. అక్కడే మీ మాష్టరుగారు తెలుగు నేర్చుకొని వచ్చారు.

హీరా॥ అక్కడ ఇంకా ఏయే భాషలు నేర్పుతారు?

రామదేవ॥ తమిళం, కన్నడం, మలయాళం నేర్పుతారు.

(ఇంతలో కుమార్ వచ్చాడు)



ప్రసాద్ : ఏరా, కుమార్! ఎప్పుడొచ్చావు? జైకిషన్ ఏడి?

కుమార్ : రాత్రి వచ్చాంరా! జైకిషన్ ఇంకా బడికి రాలేదా? వాడు రాత్రి మా ఇంట్లోనే పడుకున్నాడు.

ప్రసాద్ : ఎందుకని? వాళ్ల ఇంటికి వెళ్లలేదా?

కుమార్ : వెళ్లలేదు. ఏదో గమ్మత్తు చేస్తాను అని ఉదయమే వెళ్లిపోయాడు. పెంద లాడే స్కూలుకు వస్తానన్నాడే!

రామదేవ॥ అవునబ్బాయ్! జైకిషన్ పెందలాడే స్కూలుకు వచ్చాడు. మీరంతా అతన్ని చూశారు గూడా!

ప్రసాద్ : మేం చూశామా?

హీరా॥ ఎప్పుడు చూశాం?

మీనా : చూడలేదే!

రామదేవ॥ చూశారు. ఇప్పుడే చూశారు. ఇక్కడే చూశారు.

కుమార్ : ఒరేయ్! వీడేరా జైకిషన్! వేషం వేస్కోని వచ్చాడు. (జైకిషన్ తలపాగా పీకేస్తాడు.) (అందరూ నవ్వుతారు.)

ప్రసాద్ : అరె! నువ్వా! భలే నాటకం ఆడావే! నేను అనుకుంటూనే ఉన్నాను, ఇందులో ఏదో మోసం ఉంది అని.

జైకిషన్ : మోసంకాదురా! వేషం! మిమ్మల్నందర్నీ నమ్మించేశాను!

(ఇంతలో బడి గంట మోగింది.)

ఉష : మీ నాటకం చాలు. ఇంక క్లాసుకు పదండి. గంట కొటారు.

[తెర పడింది]

కొత్తమాటలు :

ఆవరణ	కుర్రవాడు
బహుశ	జానపదనృత్యం
తలపాగా	ఆధ్వర్యం
సేవించటం	గమ్మత్తు
పొరపాటు	పీకటం

I సొంత వాక్యాలలో ఉపయోగించండి:

ఎదురుచూడటం

బ్రహ్మాండంగా

పొరపాటుపడటం

గమ్మత్తు

II కింద గీతగీసిన పదాల నిర్మాణాన్ని, ఉపయోగాన్ని అభ్యాసం చెయ్యండి:

1. మాష్టరు: హరీ! గోపి క్లాసుకు వచ్చాడా?
   హరి: రాలేదండి.
   మాష్టరు: రాలేదని నీకు బాగా తెలుసా?
   హరి: వచ్చినట్లు లేదండి. అదుగో, ఇప్పుడే వాడి మాటలు వినిపిస్తున్నాయి. ఇప్పుడే వస్తున్నట్లున్నాడు.
   మాష్టరు: పిలు!
   హరి: గోపీ! మాష్టరుగారు పిలుస్తున్నారు.
   మాష్టరు: ఏం గోపీ! నువ్వు ఎక్స్‌కర్షనుకు వస్తున్నావా?
   గోపి: ఈ వారంలో మా అక్కయ్య పెళ్లి. అందుకని మా నాన్నగారు పంపించేటట్లులేరండి.

2. హరి: గోపీ! చూడరా. శంకర్ మొహం కళకళలాడుతున్నది. వాడు పరీక్ష బాగా రాసినట్లున్నాడు.
   గోపి: పరీక్షలో అన్నీ వాడికి తెలిసిన ప్రశ్నలే వచ్చినట్లున్నాయి.
   హరి: అయితే ఈ సంవత్సరం వాడికి మంచి మార్కులు వస్తాయి.
   గోపి: అవును వచ్చేటట్లున్నాయి. ఏరా శంకర్ పరీక్ష బాగా రాశావా?

శంకర్ : రాశానురా.

హరి : రవి ఇంకా వస్తున్నట్లులేదే!

శంకర్ : నేను సరిగ్గా చూడలేదురా! ఇంకా రాస్తున్నట్లున్నాడు. వాళ్ల పరీక్షకు ఇంకొక అరగంట టైముంది.

హరి : అయితే వాడిప్పుడు వచ్చేటట్లులేదు. పదండి. మనంపోదాం.

III కింద గీతగీసిన పదాల నిర్మాణాన్ని, ఉపయోగాన్ని అభ్యాసం చెయ్యండి :

1. శేఖర్ : ప్రసాద్! ఇవ్వాళ మనం హరి వాళ్ళ ఇంటికి వెళ్లాలిరా!

ప్రసాద్ : రేపు పోదాం రా!

శేఖర్ : కాదురా! "ఇవ్వాళ రావాల్సిందే" అని రవి చెప్పాడు. వెళ్ళకపోతే వాడికి కోపం వచ్చేటట్లుంది.

ప్రసాద్ : సరే వెళ్దాం పద!

2. రవి : శేఖర్! ఈ సంవత్సరం మన పాఠశాల వార్షికోత్సవాలకు నాటకం వెయ్యాలిరా!

శేఖర్ : అవునురా! క్రిందటి సంవత్సరం గూడా నాటకాలు వెయ్యలేదు.

ప్రసాద్: ఈ సంవత్సరం వెయ్యాల్సిందే.

రవి : అయితే తెలుగు నాటకం వేద్దాం

శేఖర్ : పదండి, మాష్టరుగారిని అడుగుదాం!

IV మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : మీకు జ్యోతిష్యం చెప్పాలి.

జవాబు : మీకు జ్యోతిష్యం చెప్పాల్సిందే.

1. మీరు ఇవ్వాళ మా ఇంటికి రావాలి.
2. మనం తెలుగు నాటకం వెయ్యాలి.
3. నాకు ఉదయం పాలు కావాలి.
4. నేను ఉదయం పాలు తాగాలి.

V మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి :

మాదిరి : వాళ్ళ నాన్నగారిని అడిగాను, జైకిషన్ వచ్చాడా అని.

జవాబు : జైకిషన్ వచ్చాడా అని వాళ్ల నాన్నగారిని అడిగాను.

1. వాళ్ళ నాన్నగారు చెప్పారు, ఇంకా జైకిషన్ రాలేదు అని.
2. నేను అనుకుంటూనే ఉన్నాను, ఇందులో ఏదో మోసం ఉంది అని.
3. పొద్దునే వెళ్లిపోయాడు, ఏదో గమ్మత్తు చేస్తాను అని.
4. మాష్టరు గారు అన్నారు, మీరంతా తెలుగు నేర్చుకోండి అని.
5. హరి సురేషుతో చెప్పాడు గోపి ఢిల్లీ నుంచి రేపు వస్తున్నాడు అని.

VI తెలుగులోకి అనువాదం చెయ్యండి :

आंध्र प्रदेश के मुख्य त्योहारों में संक्रांति एक है। यह त्योहार हर साल जनवरी के महीने में आता है। संक्रांति १३ जनवरी को सुरू होता है, और तीन चार दिन तक मानाया जाता है। पहले दिन को 'भोगी' कहते है। इस दिन सुबह चार बजे उठते हैं और हर घर के सामने आग जलाते हैं। बाद में नहाकर नये कपड़े पहनते हैं। दूसरे दिन मकर संक्रांति है। यही असली संक्रांति है। तीसरे दिन 'पसुवुल पंडग' कहा जाता है। इसका मतलब है जानवरों का त्योहार। इन तीन दिनों में छोटे-बड़े सब अपने अपने काम छोड़कर धूमधाम से यह त्योहार मनाते हैं।

తప్పొప్పుల పట్టిక

పుట (पृष्ट)	పంక్తి (पंक्ति)	తప్పు (गलती)	ఒప్పు (सुधार)
1	6	నాన్నా గారు	నాన్న గారు
2	13	పెద్దనయ్యా	పెద్దన్న య్యా
2	16	గీతా బడికి వెళ్తున్నావా ?	గీతా! బడికి వెళ్తున్నావా?
7	1	మాదిరిలో చూపినట్లు రాయండి.	మాదిరిలో చూపినట్లు మార్చి రాయండి.
11	4	రాయండి ?	రాయండి.
11	5	ఉన్నాయి.	ఉన్నాయి ?
13	9	అభిప్రాయము	అభిప్రాయం
14	12	ఎన్పో	ఎన్నో
15	5, 6	మాదిరి : మనం రోజూ ఆహారం తింటాం. అది మన శరీరానికి బలం ఇస్తుంది.	మాదిరి : మనం రోజూ ఆహారం తింటాం. అది మన శరీరానికి బలం ఇస్తుంది. జవాబు : మనం రోజూ తినే ఆహారం మన శరీరానికి బలం ఇస్తుంది.
16	10	జవాబు : నేను సమయానికి రాలేదు.	జవాబు : నేను సమయానికి రాలేదు. అందుకు మాష్టరుగారు తిట్టారు.
19	2	పండుగ	పండగ
2[illegible]	18	ఏదో	పదో
23	14	రోజులు	రోజుల
29	13	నువ్భు	నువ్వు
31	13	పోనింస్తా	పోనిస్తాం

పుట (पृष्ट)	పంక్తి (पंक्ति)	తప్పు (गलती)	ఒప్పు (सुधार)
33	9	వర్ధిల్లిన	వర్ధిల్లిన
33	17	బౌద్ధమతం	బౌద్ధమతం
35	6	వర్ధిల్లటం	వర్ధిల్లటం
37	19	రానిస్తాను	రానిస్తాను
40	2	गये थे।	गये थे?
40	6	देखा है	देखा है?
40	9	तुमन बंदर गह	तुमने बंदरगाह
42	8	తబ్బిబైనాడు	తబ్బిబ్బైనాడు
46	6	అబద్ధాలు	అబద్ధాలు
46	16	సుందర్	సుందర్!
49	3	देखा।	देखा
49	4	मुज	मुझे
51	4	వివేకవర్ధని	వివేకవర్ధని
51	20	స్కూలు	స్కూలుకు
55	18	स्तियों	स्त्रियों
60	1	చూపినట్టు	చూపినట్లు
61	2	भारत की	भारत का
61	2	उच्च-नीच की	उच्च-नीच का
61	3	देखन	देखने
62	8	పెట్ట	పెట్టి
63	7	కొంచమే	కొంచెమే
63	9	వెళ్లారు!	వెళ్లారు.
64	11	తోటకిలో	తోటలోకి
65	11	అందరు	అందరూ
66	12	వుండవు	ఉండవు
66	13	వుండవట	ఉండవట

పుట (पृष्ट)	పంక్తి (पंक्ति)	తప్పు (गलती)	ఒప్పు (सुधार)
67	3	చదివేస్తున్నాడు	చదివేశాడు
67	4	రాసున్నది	రాస్తున్నది
68	14	मैंने	मैंने
73	9	(చదవు)	(చదువు)
75	20	కాలువ	కాలవ
77	2	కాలువ	కాలవ
78	14	ముప్పై	ముప్పై
78	17	ఉన్నాయి	ఉన్నాయి ?
81	15	ही रही है	हो रही है
85	17	मिल्ते	मिलते
86	4	ప్రెసిడిన్సీ	ప్రెసిడెన్సీ
88	2	మేథావి	మేధావి
89	11	ఎవ్వుడు	ఎప్పుడు
91	5	వ్యవసాయానికీ	వ్యవసాయానికి
93	7	నేను పోతాను.	నేను పోతాను."
97	11	తిట్టారు	తిట్తారు
98	3	प्रयल	प्रयत्न
104	12	అంరరికి	అందరికీ
104	17, 18	की	का
113	4	సులభ్యగాంనూ	సులభ్ంగానూ
117	19	चित्रपर	चित्रपट
119	4	దొడ్డవాడయ్యో	దొడ్డవాదయ్యో
121	3	అయారయాత్ర	అహారయాత్ర
121	10	అలవికాలేదు	అలివికాలేదు
123	4	రెండతస్తులు	రెండంతస్తులు

పుట (पृष्ट)	పంక్తి (पंक्ति)	తప్పు (गलती)	ఒప్పు (सुधार)
126	4	కషపడి	కష్టపడి
126	6	పోసేనేగాని	పోస్తేనేగాని
126	19	सकदा	सकता
127	6	భాషలుడుగి	భాషలుడిగి
133	13	మార్చిరాయండి	వేరుచేసి రాయండి.
133	18	ఆ భూమి	భూమి
134	8	చెప్తున్నప్పుడు	చెప్తున్నప్పుడు
134	9	జరిగేప్పుడు	జరిగేటప్పుడు
136	19	జవాబులు	జవాబు
139	4	పాపర్లో	పేపర్లో
140	6	పాపరు	పేపరు
140	9	వెళ్లనీ మనకెందుకు?	వెళ్లనీ, మనకెందుకు?
140	16	ఆ చెప్తాను	ఆ! చెప్తాను
142	18	అధ్వ	అధ్వ
144	13	గంట కొటారు	గంట కొట్టారు
144	14	[తెరపడింది]	(అందరూ వెళ్ళిపోయారు) [తెర పడింది]
145	21	శంకర్ పరీక్ష	శంకర్! పరీక్ష
146	3	రాస్తున్నట్లున్నాడు	రాస్తున్నట్లున్నాడు
147	12	చెప్పాడు	చెప్పాడు,